27-08Pg1exHMNWJQE.qxd:27-08Pg1exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1

ఆదివారం గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 207 పేజీలు: 16 వెల: 6.50

'ఓట్లచోరీ'పై ఇసి ప్రజాభిప్రాయం

ప్రధాని మోడీ, పుతిన్‌కు చైనా అధ్యక్షుని ఆహ్వానం

5లో



## శుభాకాంక్షలు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు** పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 29వ తేదీ శుక్రవారం

# సకాలంలో రైతు రుణాలు

## కౌలు రైతుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించాలి

## అవసరం తీరిన తర్వాత అప్పు ఇస్తే ఉపయోగం లేదు..

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం చంద్రబాబు



మంగళవారం ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే దిశలో బ్యాంకర్లు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వ్యవసాయరుణాల మంజూరు విషయంలో జాప్యంచేయడం మంచిది కాదన్నారు. కౌలు రైతుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఇ, ఎస్‌హెచ్‌జి రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై 232వ సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో 231 ఎస్ఎల్‌బిసిలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సిఎం ఆరాతీశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చించారు. ఎస్ఎల్‌బిసి సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలనితెలిపారు. ఎస్ఎల్‌బిసి సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలన్నారు. రివాజు సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఖరీఫ్ తరుణంలో ఇప్పటి వరకు బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాల్సి ఉంది. ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉంది. పెట్టుబడిఅవసరాలకు రైతుకు అవసరమయ్యే బ్యాంకులను ఆశ్రయిస్తారన్నారు. అటువంటి >>2

## వచ్చే యేడాదికల్లా మరో 4 పోర్టులు

### రోడ్డు,రైలు మార్గాలతో అనుసంధానం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ గేట్‌వే పోర్టుల పనులను వేగంగా పూర్తి చేసి 2026 నాటికి వాటిని వినియోగంలోకి తేవాలని అధికారులకు ప్రభుత్వం లక్ష్య నిర్దేశనం చేసింది. ఇందుకు సంబంధించి సిఎంఒసమగ్ర సమాచారం విడుదల చేసింది.. పోర్టులను అనుసంధానిస్తూ రోడ్డు, రైలు మార్గాల కనెక్టివిటీ ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. పొరుగు రాష్ట్రాలకు కూడా పోర్టు సేవలు విస్తరించేలా ప్రతిపాదనలు రెడీ చేసింది. దీనికోసం తెలంగాణ, ఒడిశాల్లో డ్రైపోర్టులు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి పోర్టులను అనుసంధానించే ప్రతిపాదనలను రూపొందించింది. సముద్ర తీరం వెంట ప్రతి 50 కిలోమీటర్లలకు పోర్టు, ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా మొత్తంగా 20 పోర్టులను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

**రామాయపట్నం పోర్టు**

రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు 69 పూర్తయ్యాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పోర్టును వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే, భారీ సైజు నౌకల రాకపోకలకు వీలుగా ప్రస్తుతం ప్రతిపాదించిన డ్రెడ్జింగ్‌ను 16 నుంచి 18.5 మీటర్లకు పెంచాలంటూ నిర్మాణ సంస్థ ప్రతిపాదన చేసింది. ఈ >>2

## మరో రెండు రోజులు వర్షసూచన

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే 2 రోజుల్లో పశ్చిమవాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రేపు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం >>2



వరల్డ్‌బుక్ రికార్డు నిర్వాహకులు అందించిన ధృవీకరణ పత్రం,మట్టి వినాయక ప్రతిమలతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,జిల్లా కలెక్టరు లక్ష్మీశ

# పర్యావరణ 'చవితి' జరుపుకొందాం

### మట్టి గణపతి ప్రతిమలనే పూజించండి

### మండపాలకు ఉచిత కరెంటు, అనుమతులు

### విజయవాడలో 7,730 గణేశ ప్రతిమలతో ప్రపంచ రికార్డు

### రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హెడ్ క్వార్టర్ జిల్లా ఎన్టీఆర్ డిస్ట్రిక్ మరో ప్రపంచ రికార్డును సాధించింది. పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచరికార్డును సొంతం చేసుకుంది. ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులను సాధించిన ఘనత ఎన్టీఆర్ జిల్లాది.ఈ క్రమంలో శ్రీవినాయక చవితి ఉత్సవాల్లో ఏకో లార్డ్ గణేష్ ప్రతిమలకు ప్రాధాన్యతను కల్పించే దిశలో వరల్డ్ రికార్డును దక్కించుకుంది.అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు కాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్‌లండన్) భారత దక్షిణాదిజాయింట్‌సెక్రటరీ డా. యు. ఇలి >>2

## ఆత్మనిర్భరత దిశగా ఐఎన్ఎస్

# ఉదయగిరి,హిమగిరి

### రెండు దేశీయ యుద్ధ నౌకలను జాతికి అంకితం చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

### ఈ నౌకలతో భద్రతా వ్యవస్థ బలోపేతం

### మన నావికాదళ సామర్థ్యం మరింత పెరిగింది: రాజ్‌నాథ్





మంగళవారం విశాఖపట్నంలో ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరిని జాతికి అంకితం చేస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ ఇంకా మిగిలిలేఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సోమవారం ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి జాతికి అంకితం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుధాలు, టెక్నాలజీతో కూడిన ఈ నౌకలు, సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తిస్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను పరిరక్షి ంచే ఇంకా తయారు చేయబడ్డాయని చెప్పారు. నావికాదళ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయి అన్నారు. "ఆత్మనిర్భరత ఇకపై కేవలం నినాదం కాదు అని, అది భూమి వాస్తవికతగా మారుతోంది అని భవిష్యత్ దృక్పథంలో సాయుధ దళాలను బలోపేతం చేస్తామన్నారు. స్వదేశీ ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ కంబాటెంట్‌లను ఒకేసారి ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి అని చెప్పారు. ఈ యుద్ధనౌకలు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సముద్ర ప్రయోజనాలను కాపాడటమే కాకుండా, మానవతా సహాయం విపత్తు సహాయ కార్యకలాపాలలో కూడా సహాయపడతాయని రక్షణ మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క మహాసాగర్ (ప్రాంతంలోని అందరికీ భద్రత, వృద్ధి కోసం పరస్పర సమగ్ర పురోగతి)విధానాన్ని ఈ కమిషన్ బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. "భారత నావికాదళ సామర్థ్యాన్ని పెంచే ఈ యుద్ధనౌకలు, భారతదేశం తన సముద్ర సరిహద్దులను రక్షి ంచుకోగల పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని ఏదైనా పరిస్థితికి వెంటనే స్పందించడానికి సిద్ధంగా ఉందని సందేశాన్ని పంపుతాయి" అని ఆయన అన్నారు.


ఆత్మనిర్భర్ నావికాదళం ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి ప్రాజెక్ట్ 17 (శివాలిక్ తరగతి) యొక్క సక్సెసర్ క్లాస్ యొక్క లీడ్ షిప్ అయిన ఐఎన్ఎస్ నీలగిరిని అనుసరిస్తాయి అని చెప్పారు. అవి మెరుగైన స్టెల్త్ ఫీచర్లు, తగ్గించబడిన రాడార్ సంతకాలు, అధునాతన నిఘా రాడార్లు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లు, సూపర్‌సోనిక్ ఉపరితలం నుండి ఉపరితలం క్షి పణులు, ఉపరితలం నుండి గాలికి క్షి పణులు, రాపిడ్‌ఫైర్ గన్ సిస్టమ్‌లను కలిగి ఉంటాయి అన్నారు. రెండు నౌకలలో కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ ప్రొపల్షన్ ప్లాంట్లు అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉన్నాయి, ఇవి అధిక వేగం మరియు మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. >>2

## ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్

# సస్పెన్షన్ పొడిగింపు



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపిఎస్ అధికారి పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 24 వరకు పొడిగిస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అభియోగాలు నిరూపణ కావడంతో ఆయన్ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు రోజుల్లో >>2



## టిడిఆర్ బాండ్ల స్కాంలో సీనియర్

# ఐఎఎస్ అధికారిణి హస్తం

### ఆమె వేల కోట్లు దోచుకున్నారు..

### వైఎస్సార్సీ నేత భూమన సంచలన ఆరోపణలు



**తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో సీనియర్ ఐఎఎస్ అధికారిణి ప్రమేయం ఉందని, ఆమె వేలకోట్లు దోచుకున్న అవినీతి అనకొండ అంటూ వైఎస్సార్సీ ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి సంచలనవ్యాఖ్యలు చేశారు. టిడిఆర్ బాండ్ల విషయంలో ఎలాంటి విచారణకైనా తాను సిద్దమని సవాల్ విసిరారు, రెండేళ్లుగా తన మనసులో ఉన్న అభిప్రాయాన్ని ఇప్పుడు బయటపెడుతున్నానని భూమన మంగళావారం స్పష్టం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పనిచేసిన సదరు ఐఎఎస్ అధికారిణికి డబ్బుసంపాదించాలనే ఆశయం తప్ప నైతిక విలువలు లేవని ఆరోపణలు చేశారు. ఆమె శాఖకు సంబంధించిన మంత్రులను సైతం ఆమె >>2

## తిరుపతి నుంచి భూమనను

# తరిమి కొట్టండి

### శ్రీవారి ధనం కోట్లు దోచేశాడు

### దేవలోక్ స్థలాన్ని వెనక్కి తీసుకుంటాం

### టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఘాటు వ్యాఖ్యలు



**తిరుపతి, ఆగస్టు 26 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటానికి అంకిత భావంతో, చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, టిటిడిపై దుష్ప్రచారం, బురదజల్లడమే పనిగా పెట్టుకున్న వైఎస్సార్సీ నేత, టిటిడి మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని తిరుపతి నుండి తరిమికొట్టాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో టిటిడి ఛైర్మన్‌గా పని చేసిన భూమన కోట్లాదిరూపాయలు టిటిడి ధనాన్ని దోచేశాడని, పలురకాలుగాకమీషన్లు నొక్కేశారని ఘాటైన వ్యాఖ్యలుచేశారు. ఆధ్యాత్మిక నమూనాల నిర్మాణాలకోసం అలిపిరివద్ద దేవలోక్‌కు స్థలాన్ని కేటాయించా >>2

## చెవిరెడ్డికి బెయిలు ఇవ్వొద్దు

### కౌంటరు దాఖలు చేసిన సిట్

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో వైఎస్సార్సీనేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కీలక సూత్రధారిఅని, అతనికి బెయిలు ఇవ్వొద్దని సిట్ పేర్కొంది. మధ్యంతర, రెగ్యులర్ బెయిళ్ల కోసం చెవిరెడ్డి దాఖలు >>2

## లిక్కర్ కుంభకోణం:

# 12 మంది నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, ఆగస్టు 26.ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈ మేరకు ఏసీబీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలిస్తున్నారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ పి. మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు పంపించారుజమరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు. ఇక ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజ్ కసిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసును ఆయన ఖండించారు. కస్టోడియల్ విచారణ అని సిట్ తనను అరెస్ట్ >>2

27-08pg2exHMNWJQE.qxd OK:27-08pg2exHMNWJQE.qxd 1/1/02 7:34 AM Page 1





మంగళవారం గుజరాత్‌లోని హన్సాల్‌పూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

# ఐఎఎస్ అధికారిణి వాస్తం

>> కనీసం లెక్కచేయలేదని, క్రింది స్థాయి అధికారుల పట్ల తాటకిలా వ్యవహరించారని తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేస్తున్న సమయంలో టిడిఆర్ బాండ్ల ద్వారా భారీగా దోచుకోవాలని ఆమె ప్రణాళిక వేశారని, అయితే తాము దానిని అడ్డుకున్నామని భూమన వెల్లడించారు. ఈ విషయం తట్టుకోలేక సదరు అధికారిణి నెల్లూరు జిల్లా నేతలకు తప్పుడు సమాచారం అందించి, తాను 2వేల కోట్లు దోచుకున్నాననంటూ అబద్ధపు ప్రచారం చేయించారని భూమన గద్గద స్వరంతో ఆరోపించారు. తాను ఒక్కరూపాయి అవినీతికి పాల్పడినట్లు నిరూపించినా ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్‌విసిరారు. ఆమె 35ఏళ్ల సర్వీసులో ఎక్కడ పనిచేసినా వందల, వేలకోట్లు రూపాయలు లూటీ చేశారని, ఆమె అవినీతి గురించి సుప్రీం కోర్టుకు కూడా తెలుసని భూమన వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఆ ఐఎఎస్ అధికారిణి రోజూ ధరించే చీర 1.50లక్షలు రూపాయలు విలువ చేస్తుందని, వేలరూపాయలు విలువచేసే 11విగ్గులు ఆమె వద్ద ఉన్నాయని వ్యక్తిగత ఆరోపణలు చేశారు. నీతిగా నిజాయితీగా ఉన్న తనపై కక్షగట్టి కుట్రపూరితంగా అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో 21 మాస్టర్‌ప్లాన్ రోడ్లువేసి అభివృద్ధిచేశామనేది సత్యమని కరుణాకర్‌రెడ్డి గుర్తుచేశారు.

**బిజెపి భాను ఖండన:**

కాగా భూమన వ్యాఖ్యలను టిటిడి బోర్డుసభ్యుడు, బిజెపిరాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి ఖండించారు. మహిళ ఐఎఎస్ అధికారిణిని విమర్శిస్తూ కరుణాకర్‌రెడ్డి వీడియో విడుదల చేయడం దారుణమన్నారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో ఆమె పాత్ర ఉందంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరుణాకర్‌రెడ్డి రాజకీయ నిరుద్యోగిగా మారారని, ఆయన ఎన్నికల్లో ఓటమిపాలైన తరువాత మానసిక పరిస్థితి సరిగా లేనట్లుందని ఘాటుగా వ్యాఖ్యనించారు. ఆమెపై ఆయన అనుచిత పదజాలంతో విరుచుకుపడటం భాను తీవ్రంగా తప్పుపట్టారు.

# భూమనను తరిమి కొట్టండి

>> రని, తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ఒబెరాయ్ హోటల్‌కు స్థలాన్ని కేటాయించింది గత వైఎస్సార్సీనే అని విమర్శించారు. ముంతాజ్‌హోటల్ వ్యవహారంపై భూమన చేసిన వ్యాఖ్యలపై మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బిఆర్‌నాయుడు మాట్లాడుతూ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతిలో ఉండే అర్హత లేదని, ఆయన్ను తిరుపతి నుండి తరిమికొట్టాలన్నారు. ప్రతిరోజూ టిటిడిపై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. టిటిడిపై బుదరజల్లితే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. ఆధ్యాత్మిక నమూనాల నిర్మాణాల కోసమే దేవలోక్‌కు స్థలాన్ని కేటాయించారన్నారు. 2024 నవంబర్ 18న టిటిడి బోర్డు సమావేశంలో ఒబెరాయ్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కుతీసుకోవాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఛైర్మన్ తెలిపారు. భూమికి బదులు భూమి ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఒబెరాయ్ హోటల్‌కు ప్రస్తుతం అలిపిరి జూపార్కురోడ్డులో దక్షిణవైపు స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఉత్తరదిక్కున వద్దని సిఎం చెప్పడమేగాక ఆధ్యాత్మికపుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడేందుకు చూస్తున్నామన్నారు. ఈ విషయంలో భూమన ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నాడని ఆరోపించారు. సిబిఐ విచారణ అని చెప్పడానికి భూమనకు సిగ్గులేదన్నారు. కోట్లురూపాయలు టిటిడి ధనాన్ని నొక్కేసిన ఘనుడు భూమన అని ఆరోపించారు. దేవలోక్ నిర్మాణం కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న అజయ్‌కుమార్‌ను జగన్ తాడేపల్లికి పిలిపించి గన్‌పెట్టి బెదిరించారని మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవలోక్‌కు కేటాయించిన 10 ఎకరాల స్థలాన్నివెనక్కు తీసుకుంటామన్నారు. తిరుమల పవిత్రతకు ఎక్కడా భంగం వాటిల్లకుండా కూటమి ప్రభుత్వం, టిటిడి ధర్మకర్తలమండలి చూస్తుందన్నారు. తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరైంది కాదని సిఎం చంద్రబాబు తెలిపారన్నారు. గత ఏడాదిలో టిటిడిలో అవినీతికి తావులేకుండా పాలన సాగిస్తున్నామన్నారు.

# సకాలంలో రైతు రుణాలు

>> సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తమ తీరు మార్చుకోవాల్సి ఉంది. జిఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవు తుంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి.ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి నేను ఆలోచన చేస్తున్నాను. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం గడిచి పోయింది. రోటీన్ సమావేశాలవల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని సిఎం వ్యాఖ్యానించారు. వ్యవసాయం స్థానంలో హార్టికల్చర్ సాగు వస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని సిఎం అన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులకు బ్యాంకుకు వచ్చిన 15 నిమిషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసే పరిస్థితి వస్తోందని దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త**

ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని సీఎం అన్నారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనే దానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎస్‌ఎంఇలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఇది సాకారం కావాలంటే చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలన్నారు. కాగా ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ. 94,666 కోట్ల మేర బ్యాంకులు రుణాలను ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి. ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, విద్యారంగానికి రూ. 252 కోట్లు, హౌసింగ్‌కు రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ. 125 కోట్ల మేర రుణ మంజూరు చేశారు. స్వయం సహాయ సంఘాలకు రూ. 5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ. 3189 కోట్లు బ్యాంకులు మంజూరు చేశాయి. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించాలని లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం కావాలనికోరారు. రాష్ట్రంలో పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సీఎస్ కే.విజయానంద్, ఎస్ఎల్ బిసి ఛైర్మన్ నితీష్ రంజన్, కేంద్ర ఆర్థిక విభాగం, ఆర్బీఐ, నాబార్డు, సిడ్బీ, ఎగ్జిమ్ బ్యాంక్ ఇతర బ్యాంకుల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిందితులకు రిమాండ్ పొడిగింపు

>> చేసిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర ఎక్కడా లేదని పేర్కొన్నారు. తనతప్పు ఎక్కడా లేకపోయినా.. ఆధారాలు సృష్టిం చారని రాజ్ కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కానీ.. ప్రస్తుతం కానీ ఇప్పటి వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని గుర్తుచేశారు. ఈ ఒక్క లిక్కర్ కేసులో తప్పించి.. ఇప్పటి వరకు తాను అరెస్ట్ కాలేదన్నారు. అయితే హైదరాబాద్, శంషాబాద్‌లోని విల్లాలో లభ్యమైన రూ. కోట్లు తనవైతే.. వాటిపై తన వేలిముద్రలు ఉంటాయని వివరించారు. అయినాఅంత సొమ్ము ఒకేవ్యక్తి వద్ద ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ మద్యం కుంభకోణంలో సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ తనకు తెలియదన్నారు. ఈ300 మందిలో ఒక ఐదుగురిని విచారించి.. వారికి తాను తెలుసేమో మీరే అడగండని తెలిపారు. ఈ కేసులో చాలామంది పేర్లు తాను తొలిసారిగా వింటునానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. మద్యం కుంభకోణంలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో.. ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజ్ కసిరెడ్డి ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రంగం సిద్ధం చేసింది. మద్యం విక్రయాలతో వచ్చిన ఆదాయంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భారీగా భూములను రాజ్ కసిరెడ్డి కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వాటిని సైతం జప్తు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

## లిక్కర్ స్కాం కేసులో నిందితుల డిఫాల్ట్ బెయిల్ పిటిషన్!

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేయాలని నిందితులు నిర్ణయించారు. 90 రోజుల జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు ఏ33 బాలాజీ గోవిందప్ప డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయనున్నారు.

**నిందితుల జ్యుడీషియల్ కస్టడీ :** ఏ1 రాజ్ కేసిరెడ్డి 126 రోజులు, ఏ6 సజ్జల శ్రీధర్ రెడ్డి 123 రోజులు, ఏ8 చాణక్య 125 రోజులు, ఏ30 దిలీప్ 117 రోజులు, ఏ31 ధనుంజయ రెడ్డి 102 రోజులు, ఏ32 కృష్ణ మోహన్ రెడ్డి 102 రోజులు, ఏ33 బాలాజీ గోవిందప్ప 105 రోజులు దాటింది.



మంగళవారం లక్నోలో విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డితో ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

# ఐఎన్ఎస్ ఉదయగిరి,హిమగిరి

>> బద్దాయి అని, ఇది స్వదేశీ కంటెంట్ స్వావలంబనను పెంచడానికి నేవీ యొక్క నిరంతర కృషిని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కన్న ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం వైపు ఒక పెద్ద ముందడుగు అని చెప్పారు. ప్రభుత్వ దార్శనికత నిబద్ధతకు నిదర్శనంగా రక్షణ మంత్రి అభివర్ణించారు. "ఐఎన్ఎస్ ఉదయగిరి ఐఎన్ఎస్ హిమగిరి ప్రభుత్వ స్వావలంబనపట్ల దృఢసంకల్పానికి ప్రకాశవంత మైనదిగా అభివర్ణించారు. బ్లూ వాటర్ నేవీ మల్టీమిషన్ ఫ్రిగేట్‌లు కీలకమైనకార్యాచరణ సహాయకులు, ఇవి సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తి స్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే నావికాదళ సామర్థ్యాన్ని పెంచుతాయి.

# మట్టి గణపతినే పూజించి పర్యావరణానికి హాని కలగకుండా చూడాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** గణేశ్ చతుర్థిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పర్యావరణ హితంగా పండుగ జరిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. అందులో భాగంగా ప్రత్యేక సందేశాలతో రూపొందించిన పోస్టర్‌ను రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసిబి సభ్య కార్యదర్శి శరవణన్, ఛైర్మన్ డా.పి. క్రిష్ణయ్య పాల్గొన్నారు. సందర్భంగా మట్టి గణపతినీ, ఇంటి పెరట్లోనే నిమజ్జనం చేసుకునేలా విత్తన గణపతిని ప్రోత్సహించాలని ఎ తయారు చేసిన విగ్రహాలలో జిప్సమ్, గంధకం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి రసాయనాలు ఉంటాయి. అవి నీటిలో కలిసి జలాశయాలను పెద్ద ఎత్తున కలుషితం చేయడంతో పాటు జల చరాలకు ముప్పును కలగజేస్తాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించి పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని సిఎం కోరారు.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కూడా పర్యావరణానికి మేలుజరిగేలా గణేశ్ వేడుకలు జరగాలని ఆకాంక్షి.. రాష్ట్రంలోని అన్ని జోనల్, రీజనల్ కార్యాలయాలకు దాదాపు నలభై లక్షల రూపాయల నిధులుకేటాయించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నియమనిబంధనలకు అనుగుణంగా నిమజ్జనం జరిగేలా అన్ని జిల్లాల కలెక్టరేట్లకు ఆదేశాలు జారీ చేసింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారు చేసే విగ్రహాలతో భారీగా జరిగే నష్టాన్ని నివారించేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులతో కలిసి కాలుష్య నియంత్రణ మండలి విజయవాడ ఇందిరా గాంధీమున్సిపల్ స్టేడియంలో ఒకేసారి ఏడున్నర వేల మట్టి గణపతుల్ని తయారు చేయిం చింది. అందుకు గానూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డునూ సంయుక్తంగా అందుకుంది.

# మరో రెండు రోజులు వర్షసూచన

>> ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న రెండు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. ఈ నెల 27న అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నాటికి సాలపువానిపాలెంలో 60.2మిమీ, శ్రీకాకుళంలో 58మిమీ, విశాఖ జిల్లా నాతయ్యపాలెంలో 55.7మిమీ అనకాపల్లి జిల్లా గంధవరంలో 55.5మిమీ, లంకేలపాలెంలో 55.2మిమీ, విజయనగరం అర్బన్ 54.7మిమీ చొప్పున వర్షపాతం, 65 ప్రాంతాల్లో 40మిమీకు పైగా వర్షపాతం నమోదైందన్నారు.

# సస్పెన్షన్ పొడిగింపు

>> సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో రివ్యూ కమిటీ సమీక్ష నిర్వహించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంపై సునీల్‌కుమార్‌పై ఎసిబి విచారణ కొనసాగుతోంది. మరోవైపు గతంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులోనూ గుంటూరు నగరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్ష్యాధారాలు, దర్యాప్తును ప్రభావితం చేస్తారని రివ్యూకమిటీ నివేదించింది. దర్యాప్తుకీలక దశలో ఉన్నందున సస్పెన్షన్‌పొడిగించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని డిజిపి ని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సస్పెన్షన్ ఆదేశాలను పొడిగిస్తూ సిఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

# మరో 4 పోర్టులు

>> ప్రతిపాదనను ప్రభుత్వం అనుమతిస్తే గడువు పొడిగించే అవకాశం ఉంది. మొదటి దశలో 4 బెర్తులు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 1 పూర్తయింది. 3.7 కిలో మీటర్ల దక్షిణ, 1.35 కిలో మీటర్ల మేర ఉత్తర బ్రేక్ వాటర్ పనులు కొనసాగుతున్నాయి. విబీ16తో ఉమ్మడి ప్రకాశం జిల్లా చేవూరు జంక్షన్ దగ్గర అనుసంధానం చేస్తారు.

**మచిలీపట్నం పోర్టు**

2026నవంబరునాటికి మచిలీపట్నం పోర్టును పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. ప్రస్తుతం 45.5 మేర పనులు పూర్తయ్యాయి. మొదటి దశలో 4 బెర్తులు 16 బెర్తులకు విస్తరించనున్నారు. ఈ పోర్టు ద్వారా ఏడాదికి 36 మిలియన్ టన్నుల సరకు రవాణా చేయవచ్చు. తెలంగాణలో డ్రైపోర్టును ఏర్పాటు చేసి అక్కడినుంచి మచిలీపట్నానికి సరకు చేర్చే ప్రతిపాదనలు ఉన్నాయి. బీచ్‌రోడ్డును 638 కోట్ల రూపాయలతో 6 లేన్ల రోడ్డుగా అభివృద్ధి చేసి, ఎన్‌హెచ్ 65కు అనుసంధానం చేసే ప్రతిపాదన ఉంది.

**మూలపేట పోర్టు**

మూలపేట పోర్టు 54.01 నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. 2026 మే నాటికి ఈ పోర్టును వినియోగంలోకి తేనున్నారు. ఈ పోర్టును ఏడాదికి 25 నుంచి 30 మిలియన్ టన్నులు సరకు రవాణా లక్ష్యం. ఒడిశా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో డ్రై పోర్టులు నిర్మించి మూలపేట పోర్టుతో అనుసంధానం చేయనున్నారు.

# లిక్కరు కుంభకోణంలో దారి మళ్లించిన వివరాలు ఇవ్వండి: సిట్‌కు ఎసిబి కోర్టు ఆదేశం

విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో ముడుపుల ద్వారా కొల్లగొట్టిన రూ.3500 కోట్లను ఎలా దారిమళ్ళించారనే అంశంలో పూర్తి వివరాలు క్రమ జాబితాలో ఇవ్వాలని విజయవాడ ఏసిబీ న్యాయస్థానం సిట్‌ను ఆదేశించింది. ఫోరెన్సిక్ నివేదికలూ పొందుపర్చాలని నిర్థేశించింది. నిందితులజాబితాలోని సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు, వారి హోదాల వివరాలన్నింటినీ సమగ్రంగా ఇవ్వాలని సూచించింది. ఈ కేసులో ఉల్లై 19న సిట్ దాఖలు చేసిన ప్రాథమిక అభియోగపత్రం లోని పలు అంశాలపై మరింత స్పష్టత,సమాచారం కోరుతూ,అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఏసీబీ కోర్టు సిట్‌కు సోమవారం మెమో జారీ చేసింది. మొత్తం 21 అంశాలను అందులో ప్రస్తావించింది. మూడు రోజుల్లోగా ఈ వివరాలు సమర్పించాలని దర్యాప్తు అధికారిని ఆదేశించింది.ఈ కేసులో 1988 నాటి అవినీతి నిరోధక చట్టం సెక్షన్‌లు ఎలా ప్రవర్తిస్తాయి? ఆ చట్టం లోని సెక్షన్ 19 ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం కాంపిటెంట్ అథారిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా ప్రధాన నిందితుడిపై అభియోగపత్రం దాఖలు చేయడం ఎలా అర్థమైంది?వీటిపై వివరణలు ఇవ్వండి?సీఆర్‌పీసీ 161,164 సెక్షన్ల క్రింద ఎంతమంది సాక్షుల్నివిచారించారు? ఆ జాబితా సమర్పించండి. దర్యాప్తు ఇంకా పెండింగ్‌లో ఉందని అభియోగపత్రంలో పేర్కొన్నారు. కానీ, ఇది ప్రాథమిక అభియోగపత్రమా,చివరిదా? అని ఎక్కడా పేర్కొనలేదు.ఆ సమాచామివ్వండి.ఈ కేసులో ముప్పిడి అవినాష్‌రెడ్డి(ఎ-7),బూనేటి చాణక్య (ఎ-8) టి.ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి (ఏ-9),షేక్ సైఫ్ అహ్మద్(ఎ-10), ఓల్విక్ మల్టీవెంచర్స్(ఎ-11),క్రిపాట ఎంటర్‌ప్రైజెస్(ఎ-12),నైన్న మల్టీవెంచర్స్(ఎ-33),ట్రిఫ్పెర్ ఎంటర్‌ప్రైజెస్(ఎ-14),వికోస్ ఎంటర్‌ప్రైజెస్ (ఎ-15) వారి ప్రమేయం,పాత్రపై నిర్థిష్టమైన వివరాలు అభియోగపత్రంలో పొందుపర్చండి. వీరిలో కొందరు నిందితుల్ని ఎందుకు అరెస్ట్ చేయలేదే కారణాలు తెలియచేయండి.నిందితుల్లో ఎవరెవరికి ఏ సెక్షన్ వర్తిసు_ందో విడిగాఇవ్వండి.ఇప్పటివరకూ మొత్తం ఎంతమందినిందితులు అరెస్టయ్యారు. ఎవరెవరు ఎప్పటినుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు? అనే సమాధానాన్ని సమర్పించండి.

# పర్యావరణ 'చవితి' జరుపుకొందాం

>> యాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు.

మెగాఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్య క్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్స వాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయా లను కాపాడుకుంటూనే మరోవైపు పండగ లను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు.

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతిమల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వంటి వాటి వినియోగం బాగా తగ్గిందన్నారు. వీటి వినియోగాన్ని జీరో చేయాల్సిన అవసరముందన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు.

# చెవిరెడ్డికి బెయిలు ఇవ్వొద్దు

>>చేసిన పిటీషన్లపై సోమవారం ఎసిబి కోర్టులో ఈ మేరకు కౌంటర్ దాఖలు చేసింది. ముడుపులకు సంబంధించి దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదని, ఈ దశలో నిందితుడికి బెయిలుఇస్తే ఆటంకంకలుగుతుందని అభ్యంతరంతెలిపింది. మధ్యంతర బెయిలు పై మంగళవారానికి, రెగ్యులర్ బెయిలుపై సెప్టెంబరు 2కు న్యాయాధికారి విచారణను వాయిదా వేశారు. వెన్ను నొప్పి తీవ్రతంగా ఉంది ప్రకృతి చికిత్సకోసంఅనుమతించాలని చెవిరెడ్డి మరో పిటీషన్‌ను దాఖలుచేశారు. మంగళవారం విచారణ నిర్వహించింది.రిమాండ్ పొడిగింపు కోసం చెవిరెడ్డిని కోర్టుకు తీసుకొచ్చి,తిరిగి తీసుకెళ్లే సమయాల్లో పోలీసులకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, వర్చువల్ విధానంలో హాజరుపర్చేందుకు అనుమతినివ్వాలని సిట్ అధికారులు మెమో దాఖలుచేశారు. దీనిపై ఆయన ఇబ్బందులకు గురిచేయరని చెవిరెడ్డి తరపున్యాయవాది కోర్టుకుఇచ్చిన హామీపత్రాన్ని న్యాయాధికారి పరిగణనలోకి తీసుకొని, సిట్ మెమోను తోసి పుచ్చారు. హైదరాబాద్‌లో సిట్‌అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.11కోట్ల జమకు సంబంధించి నిందితుడు రాజ్ కెసిరెడ్డి పిటీషన్‌పై తదుపరి విచారణ ఈ నెల 28వ తేదీకి వాయిదా పడింది.

## వారం - వర్జ్యం

27-08-2025, బుధవారం (వినాయక చవితి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
చవితి మ.3.47
హస్త ఉ.6.04
వర్జ్యం : మ.2.57-4.44
దు.ఉ.11.45-12.35
శుభసమయం: ఉ.9.15-10.00,సా.4.45-5.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలుఎదురైనా అధిగమిస్తారు. శుభవార్తలు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**మిథునం:**కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :**అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**సింహం:** ఒకరికి అప్పు ఇవ్వడం, మీరు మీరొకరి వద్ద అప్పుచేయడం రెండూ వద్దు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**తుల :**వస్తు భద్రత పట్ల విశేషమైన జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగిన సూచన.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలలో అతి కష్టంమీద ఉత్తీర్ణులవుతారు. వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** నాణ్యత లేని వస్తువులు మీకు అంటగట్టే ప్రయత్నాలు జరుగుతాయి. జాగ్రత్త అవసరం.

**మకరం:** అనేకాంశాలలో అనుభవం మిమ్ములను ముందుకు నడుపుతుంది.

**కుంభం:** సంతాన పురోభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ఒకరికి మీరు సహాయంచేస్తారు.

**మీనం :** కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

28-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.58
చిత్త ఉ.8.44
వర్జ్యం : మ.3.00-4.48
దు.ఉ.10.05-10.55, 2) మ.3.05-3.55
శుభసమయం : ఉ.8.15-9.00,
సా.4.15-4.55
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దూరపుబంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:**జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** స్థలాలు, భూములు కొనుగోలు వ్యవహారాలు పురోభివృద్ధిలో ఉంటాయి.

**సింహం:**అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** కార్యాలయంలో పై అధికారులకు వివరణ ఇచ్చుకోవలసి వస్తుంది.

**తుల :** మీ వైరివర్గం మిమ్ములను బాధించకపోవడం ఊరట కలిగిస్తుంది.

**వృశ్చికం:** పుకారులకు ప్రాధాన్యత నివ్వడం వలన నిజానిజాలు తెలుసుకోవడంలో వైఫల్యంచెందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు వాయిదా వేసుకొని సులువుగా జరిగే కార్యక్రమాలను మాత్రమే చేయండి.

**మకరం:** కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు. మిత్రుల కలయిక.

**కుంభం:**వృత్తి ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**మీనం :** నమ్మి ఎవరికి పనిని అప్పగించవద్దు. మీ పనిని మీరే చేసుకోండి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నందమూరి బాలకృష్ణకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందన

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్ర పరిశ్రమలో 50 ఏళ్ళ సుదీర్ఘ నట జీవితాన్ని పూర్తి చేసుకొని ,ప్రపంచ రికార్డును దక్కించుకున్న నందమూరి బాలకృష్ణకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభినందనలు తెలిపారు ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన పోస్టులో తెలుగు చలన చిత్ర రంగం లోనికి స్వర్గీయ నందమూరి తారక రామారావు నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు,కుటుంబ కుటుంబ కథా చిత్రాలు,యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ,చనట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్)లో చోటు సాధించిన ప్రముఖ నటులు,హిందూపురం ఎంఎల్ఏ పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ ప్రజాసేవలో క ఒనసాగాలని ఆకాంక్షిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ చొరవతో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్ళకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌ను కోరారు. దీనిపై స్పందించిన లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్ళకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంది. రాష్ట్రంలో కోట్లాది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా అలాగే రాబోయే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడ ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.



# మూడేళ్ల క్రితం వచ్చి పదవుల కోసం ఆరాటమా?

మేం 30 యేళ్లుగా పార్టీలో ప్రశాంతంగా ఉన్నాం

సెప్టెంబర్6న అనంతలో సూపర్‌సిక్స్ సభను విజయవంతం చేస్తాం

మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం, ఆగస్టు 26, (ప్రభాతవార్త బ్యూరో)** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటు ప్రభుత్వాన్ని, అటు తెలుగుదేశం పార్టీని నడిపే విషయంలో నిరంతరం కష్టపడుతున్నారు. మంత్రి అమరనాథ్ రెడ్డి, తన తో పాటు చాల మంది ముప్పై ఏళ్ళు పార్టీలో ఉన్నా ప్రశాంతంగా పార్టీలో ఉన్నాం. మూడేళ్ల కిందట పార్టీలోకి వచ్చిన వాళ్ళు పదవుల కోసం ఆరాట పడుతున్నారు అని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు నిరంతరం పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు వస్తుందని ఆయన వెల్లడించారు. అనంతపురంలోని బళ్లారి బైపాస్ వద్ద గల ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో అనంతపురం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , శాప్ చైర్మన్ అని మిని రవి నాయుడు తో మంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు అనంత పురం పార్లమెంట్ ఎంపీ, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిం చేందుకు సీఎం చంద్రబాబు అహర్ని శలు శ్రమిస్తున్నారని, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కూడా విజయవంతం అయ్యేందుకు ఆలోచన చేస్తున్నారని,. మూడేళ్ళలో అనంతపురం జిల్లా జిల్లా రూపు రేఖలు మారనున్నాయి అన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తాం.సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనంత లో సభ జరగనుంది.వచ్చే నెల 6న జరిగే సభను అందరూ విజయవంతం చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కడప లో మహానాడు ఘనంగా నిర్వహించాం. అనంత లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించాలని సీఎం చెప్పారు అని,అందరూ పాల్గొని విజయవంతం చేద్దాం ఆయన పిలుపునిచ్చారు. సభలోమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో అందరం కలిసి ఏకాభిప్రాయం తో ముందుకి వెళదాం..పార్టీ లో సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ వినూత్న మార్పులు తీసుకువచ్చారు అని ఆయన వెల్లడించారు. గతం లో లేని విధంగా కష్టపడి పనిచేసిన వారికి మరిన్ని పదవులు రాబోతున్నాయి ఆయన అభిప్రాయపడ్డారు.కడప లో మహానాడు సక్సెస్ అయింది.పక్కనే ఉన్న అనంతపురం లో అంతకు రెట్టించిన ఉత్సాహంతో సెప్టెంబర్ 6న అనంతపురంలో జరిగే సభ ను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు గతం లో కంటే మిన్నగా చేస్తున్నాం. వచ్చే నెల 5న డీఎస్ సీ అభ్యర్థులు ఉద్యోగం లో చేరుతున్నారు. అనంతపురం ను రాష్ట్రంలో నెంబర్ 1 ఆదాయం వచ్చే రాష్ట్రం గా తీర్చిదిద్దుదాం అని ఆయన వెల్లడించారు.

## 31న ఉత్తరాంధ్ర సాహితీ , సాంస్కృతిక వేడుకల్లో - డా.గజల్ శ్రీనివాస్ తెలుగు గజల్ గానం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు విశాఖ సంగీత, నృత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు, అమరావతి లో నందమూరి తారక రామారావు వేదికపై జరుగనున్నట్లు ఆ పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, మహా సభల ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్ర రాజు, కార్యక్రమం సంచాలకులు కోడూరి సుశీల తెలిపారు. పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 సన్నాహాల్లో భాగంగా 'ఉత్తరాంధ్ర సాహితీ, సాంస్కృతిక వేడుకలు కళా భారతి' , విశాఖపట్నంలో 31 ఆగస్టు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సాహిత్య, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పంతుల రమ గారిచే శాస్త్రీయ సంగీతం, గురు సహస్రావధాని డా. కడిమిళ్ళ వరప్రసాద్ గారిచే అష్టావధానం, ఉత్తరాంధ్ర కవులచే కవి సమ్మేళనం జరుగుతుందని వివరించారు. జేజి నారాయణ గారిచే శ్రీ భక్త మార్కండేయ హరికథ, సందీప్ బృందం చే శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం, జానపద నృత్యాలు. సన్నిధి రాజ్ సాగి బృందం చే కూచిపూడి నృత్యాలు, కేవలం మహిళలు మాత్రమే ప్రదర్శించే విజయనగరం విజయ సూర్య సంస్థ సమర్పణలో ' తన దాకా వస్తే' సాంఘిక లఘు నాటిక, శ్రీకాకుళం కళాకారులచే పౌరాణిక ఏక పాత్రభినయ ప్రదర్శనలు, వైజాగ్ బీట్స్ కరోకె గాయకులచే చలన చిత్ర గీతాలాపన , కళాకారులకు కవులకు సత్కారాలు డా.గజల్ శ్రీనివాస్ గారిచే తెలుగు గజల్ భక్తి గీతాల కార్యక్రమం ఉంటుంది.

## స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు చెక్ : మంత్రి నారాయణ

### సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం - రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

**నెల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంత్రి నారాయణ మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ముందుగా డివిజన్లకు విచ్చేసిన మంత్రి నారాయణ కు టిడిపి శ్రేణులతో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబునాయుడు పాలనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా తొమ్మిది జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇస్తున్నామని, త్వరలోనే మిగతా అన్ని జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఆగస్టు నెల 25వ తేది నుండి పాత రేషను కార్డులు స్థానంలోనే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. 25 వ తేది నుండి 31 వరకు ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, సెప్టెంబర్ 1 వ తారీఖు తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63 వేల 419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులకు ఎటువంటి పైకం చెల్లించనవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,కమిషనర్ నందన్,ఆర్డిఓ అనూష, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,48వ డివిజన్ ప్రెసెండిట్ పెంచల బాబు,ఇంచార్జ్ కీర్తి,బూత్ కన్వీనర్ హుసేన్ బాషా, గోపి,ఇంతియాజ్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



## తిరుమలలో ఎంబిసి ప్రాంతంలో కూలిన భారీ చెట్టు

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని కలియుగవైకుంఠం తిరుమలలో మంగళవారం ఉదయం ఓ భారీ చెట్టు ఉన్నఫళంగా కూలిపోయింది. ఈ సమయంలో ఎంబిసి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీగార్డు చంద్రశేఖర్‌రెడ్డి తలకు గాయాలయ్యాయి. ఎంబిసి ప్రాంతం నిత్యం యాత్రికులతో ,కాలినడక భక్తులతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడూ కిటకిటలాడే ఈ ప్రాంతంలో అదృష్టవశాత్తు చెట్టుకూలిన సమయంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. ప్రాణనష్టం కూడా జరగలేదు. చెట్టుకూలిన సమయంలో భారీగా శబ్ధం రావడంతో సమీపంలోని భక్తులు, సిబ్బంది గందరగోళానికి, భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న టిటిడి ఉద్యోగులు, భద్రత సిబ్బంది అక్కడకు చేరుకుని గాయపడిన సెక్యూరిటీగార్డును అశ్వినీ ఆస్పత్రికి తరలించారు.

# తిరుమల సమాచారం

## రూ.61,72లక్షల విలువైన స్మిత్ డిటెక్షన్ హైస్కానర్ విరాళం



**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయానికి సమీపంలోని ఉగ్రాణం నుండి లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీలో వినియోగించే ముడిపదార్థాలను శ్రీవారి పోటుకు పంపించే ముందు తనిఖీ చేసేందుకు అవసరమైన స్మిత్ డిటెక్షన్ హైస్కానర్‌ను ఓ బ్యాంకు విరాళంగా అందజేసింది. తిరుపతి రీజనల్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ టిటిడికి 61.72లక్షల రూపాయలు విలువైన ఈ స్కానర్‌కు టిటిడికి విరాళంగా అందించారు. టిటిడి పరిపాలనభవనంలో ఇఒ శ్యామలరావుకు తిరుమల ఐఒబి మేనేజర్ మహేశ్‌బాబు, మార్కెటింగ్ అధికారి రాజశేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లోకక్షేమం కోసం పుణ్యక్షేత్రాల సందర్శన : సాధుబ్రహ్మావిహారిస్వామి



**తిరుమల,ఆగస్టు 26ప్రభాత వార్తప్రతినిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ ,ప్రజలు భగవన్నామస్మరణతోనే శుభాలు కలుగుతాయని అనుగ్రహం చేసున్నట్లు సాధుబ్రహ్మా విహారిస్వామి తెలిపారు. 69మంది శిష్యబృందంతో కలసి ఆయన మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలోపలకు రాగానే ఆలయ అధికారులు,అర్చకులు స్వాగతం పలికి వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు నిరంతరం భగవంతుని ధ్యానించాలని, ఆయన అనుగ్రహంతోనే మంచిజరుగుతుందని తెలిపారు.

## ప్రజలకు శ్రీవారి ఆశీస్సులుండాలి: ప్రముఖులు



**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, రాష్ట్రప్రజలకు శ్రీవారి ఆశీస్సు ఎల్లప్పుడూ ఉండాలని పలువురు ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనసమయంలో ఇండియన్ క్రికెటర్ తిలక్‌వర్మ, దర్శకుడు వెంకి కుడుములు, దర్శకుడు మల్లిది వశిష్ట,చిత్రదర్శకుడు గంగైఅమరన్ ఆలయంలోపలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతినే పూజిద్దాం

### - తిరుపతిలో విద్యార్థులతో ప్రతిమల తయారీ



**తిరుమల,ఆగస్టు 26ప్రభాత వార్తప్రతినిధి:** చిన్నారుల చిట్టిచేతులతో మట్టిగణపయ్యలను తయారు చేసేందుకు తిరుపతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నిర్వహించిన కార్యక్రమానికి బారులుతీరారు. కమిటీ తరపున మట్టిని,వినాయక ప్రతిమ తయారీకి సామాగ్రిని అందించారు. చిన్నారులను ప్రోత్స హించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, వినాయకకమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి,డిపి ఆనంద్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు చిత్రాలు, పూల మొక్కలను పంపిణీ చేశారు.

## జనసేన నేత కర్రి మహేష్ సస్పెన్షన్

**విజయవాడ,ఆగస్టు26.ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నంలో హోంగార్డ్‌పై జనసేన నేత కర్రి మహేష్ దాడిచేశాడు. ఈ ఘటనపై జనసేన అధిష్టానం చర్యలు చేపట్టింది. దాడికి పాల్పడిన కర్రి మహేష్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జనసేనలో కర్రి మహేష్ క్రియాశీలక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ తెలిపారు. ఈ ఘటనపై బండి రామకృష్ణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నిజానిజాలు పూర్తిగా తెలియకపోయినా కేసు నమోదైన నేపథ్యంలో కర్రి మహేశ్ క్రియాశీలక సభ్యత్వాన్ని పార్టీ హైకమాండ్ రద్దు చేసిందని తెలిపారు. పార్టీకి నష్టం చేకూర్చే వాళ్లంటే తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ఇష్టం ఉండదన్నారు.ప్రజలకు సేవ చేయాలని పవన్ కల్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో తామంతా రాజకీయాల్లోకి వచ్చి ప్రజల కోసం పని చేస్తున్నామని ఉద్ఘాటించారు. జనసేన పార్టీకి నష్టం చేకూర్చే వాళ్లపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ హెచ్చరించారు.

## సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ మట్టి వినాయకుని ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

**సచివాలయం,ఆగష్టు 26,ప్రభాతవార్త :** వినాయక చవితిని పురస్కరించుకొని మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..పర్యావరణ భద్రత. ..మనందరి బాధ్యత అంటూ రాష్ట్ర సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పెద్దఎత్తున పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ ,స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తరపున వారి పేషీ అధికారులు,సిబ్బంది మట్టితో తయారు చేయబడిన అంకుర గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ అంకుల గణపతి ప్రతిమల్లో ఒక విశిష్టత ఉందని,గణపతి పూజానంతరం ఈ విగ్రహాన్ని నీటితో తడిపి నానబెడితే అందులో నుండి మొక్క వస్తుందని తద్వారా పచ్చదనం ఫరిడవిల్లుతుంది అంటున్నారు. అదే విధంగా రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంకు ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ తద్వారా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలనే లక్ష్యంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

రాష్ట్ర కాలుష్య నివారణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎస్ఎస్ అధికారి ఎం.సుధాకర్,కాలుష్య నివారణ మండలి పర్యావరణ ఇంజనీర్ మహ్మద్ నజీనా బేగం తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ మానవ సమాజ భద్రత బాధ్యత ఫౌండేషన్ ప్రతినిధులు కూడా ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## మట్టివినాయకులనే పూజించాలి - పర్యావరణ హితం కోసం విగ్రహాల పంపిణీ



**తిరుపతి, ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** పర్యా వరణ హితం కోసం మట్టి తో తయారు చేసిన వినాయకుని ప్రతిమలనే పూజిద్దామని, ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని ఏకవీరఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామి, రాయలసీమ రంగ స్థలి చైర్మన్ గుండాల గోపీ నాథరెడ్డి కోరారు. నేడు వినాయచకవితి పర్వదినం పురస్కరించుకుని ప్రతి ఏటాలాగే ఈ ఏడాది కూడా ప్రజలకు మట్టితో చేసిన వినాయకవిగ్రహాలను పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం తాతానగర్‌లో నేరెళ్ళమ్మ ఆలయం వద్ద ప్రతాప్‌స్వామి, గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేశ్‌స్వామి, చంగల్‌రాయలు, కస్పాపద్మనాభం, కెఎన్ రాజు, హనుమంతరావుతో కలసి 500మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

ADITYA BIRLA CAPITAL
FINANCE

Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 | CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

**ఋణ ఖాతాను(లు) మోసపూరితమైనది(వి)గా ప్రకటించడానికి/వర్గీకరించడానికి చిట్టచివరి నిర్దేశాన్ని జారీచేయడానికి నోటీసు**

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. వెబ్ సైట్ **https://www.adityabirlacapital.com/**. పైన అందుబాటులో ఉన్న ఈ తరువాతి లింక్ **https://abcf.financial/Final-Order** లో తెలియపరచబడిన ఋణగ్రహీతలకు చిట్టచివరి నిర్దేశం జారీచేయబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ABCL") (ఇంతకు మునుపు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ("ABFL") గా పిలువబడేది) ద్వారా నిర్వహించబడిన అన్వేషణల సమయంలో, పైన హైపర్ లింక్లో తెలియపరచబడిన పేరులో ఉన్న ఋణగ్రహీతలైన మీరు ABCL నుండి వ్యక్తిగత ఋణాన్ని లభ్యం చేసుకుంటున్నప్పుడు ఋణాన్ని పొందడానికి తప్పుడు మరియు సృష్టించబడిన దస్తావేజులను ఉపయోగించి మోసాన్ని నిర్వర్తించారని వెలుగులోనికి వచ్చింది.

ఋణగ్రహీతలను సంభోదిస్తూ ఇచ్చిన షో కాజ్ నోటీసులు ABCL వారి వెబ్ సైట్ అంటే **https://abcf.financial/fraudawareness** పైన 17 జూన్ 2025 తేదీ నాడు ప్రచురించబడ్డాయి, దీనికి రిఫరెన్స్ కూడా జాతీయ వార్తా పత్రికలో మరియు మీ ప్రాంతం/రాష్ట్రం యొక్క స్థానిక వార్తా పత్రికలో కూడా 30 జూన్ 2025 తేదీన ప్రచురించబడినది. షో కాజ్ నోటీసులకు ప్రతిస్పందించడానికి 21 రోజుల తగినంత సమయం ప్రదానం చేయబడినా కూడా మీ నుండి ఎలాంటి ప్రతిస్పందన అందుకోబడలేదు.

ఈ తీవ్రమైన ఉల్లంఘనలకు అనుగుణంగా, తక్షణమే అమలయ్యేలా మీ ఋణ ఖాతా మోసపూరితమైనదిగా ప్రకటించడం మాకు తప్పనిసరి అయింది. మీ పేర్కొనబడిన ఖాతా మూసివేతకు పర్యవసానంగా, ఏదైనా కూడబడిన వడ్డీ, ఫీజులు మరియు జరినామాలతో సహా బకాయా ఉన్న గడువుకు వచ్చిన డబ్బులను సంపూర్ణంగా పదిహేను రోజుల లోపల చెల్లించవలసినదిగా మీకు ఇందు మూలంగా తెలియపరచబడుతున్నది. ఈ తిరిగి చెల్లింపు డిమేండుకు అనువర్తన చేయడంలో విఫలమయినట్లయితే, చట్టపరమైన చర్యకు తదుపరి దారితీయవచ్చును, దీనిలో వసూలు చేసే ప్రక్రియలు, క్రెడిట్ బ్యూరోలకు నివేదించడం మరియు సంభావ్య నేరపూరిత ఛార్జీలకు దారితీయడం కూడి ఉండవచ్చును. ఒకసారి పూర్తి చెల్లింపును అందుకున్నట్లయితే, మీ ఋణ ఖాతా చివరకు మూసివేయబడుతుంది మరియు ముగించినట్లుగా ధృవీకరణ మీకు జారీ చేయడం జరుగుతుంది.

న్యాయపరమైన పర్యవసానాలకు గురికాకుండా ఉండడానికి ఈ విషయాన్ని తీవ్రతతో దయచేసి పరిగణించగలరు.

భవదీయుడు,
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున**
**సంతకం/-**
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
ప్రచురించే తేది : 27 ఆగస్టు, 2025

# రాష్ట్రం అంతటా వినాయకచవితి ఉత్సవాల సందడి

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** వినాయక చవితి బుధవారం జరుగుతుంది.,దీంతో పల్లె నుంచి నగరాల వరకు ఉత్సవ సందడి నెలకుంది.పాలవెల్లు.పత్రి కోసం భక్తులు అప్పుడే మార్కెట్లుల్లో హడావిడి చేస్తున్నారు.భాద్రపద మాసం వచ్చిదంటే చాలు. వినాయక చవితి పండగ సందడి మొదలవుతుంది. పిల్లలు, పెద్దలు కలిసి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కొన్ని చోట్ల 11,21 రోజుల వరకు ఉత్సవ పందిళ్ళలో స్వామిని వెంచేయింపచేసారు.నిజానికి భారతీ సంస్కారానికి ఈ పర్వదినం ఓ మచ్చుతునక,ప్రకృతి పంచే ఎన్నో సదుపాయాలను స్వామి పేరిట భక్తులు అన్వేషించి భద్రపర్చుకుంటారు.వినాయకుని పండుగకు ఊరువాడ అంతా ఎంతో ఉత్సాహంగా విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తారు. చాలామంది తమ ఇళ్లు, అపార్ట్ మెంట్ ప్రాంగణాల్లో వినాయకుడి విగ్రహాలను పెట్టి పూజలు చేస్తుంటారు. ఇవి మతాలకతీతంగా జరుగడం ఓ విశేషం,.ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పండుగ శోభ సంతరించుకుంది. స్వీట్ షాపులు, మార్కెట్ ప్రాంతాలు కొనుగోళ్లతో కళకళలాడుతున్నాయి. మట్టి వినాయకులని పూజించాలనే భావన ప్రజల్లో ప్రతి ఏటా పెరుగుతోంది. పర్యావరణ హితమైన గణనాథుల వైపు జనం మెగ్గు చూపుతున్నారు. నీటి కాలుష్యం గాలి కాలుష్యం తగ్గించాలని ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వచ్ఛంధ సంస్థలు, విద్యార్థులతో ప్రత్యేకంగా మట్టి గణనాథులను తయారు చేసి వితరణ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితికి మంచి క్రేజ్ ఉంది. పిల్లలు, పెద్దలు కలిసి ఈ పండుగ జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ లో విజయవాడలో అద్భుతంగా ఈ గణనాథుడి ఉత్సవాలు జరుగుతాయి. గత శతాబ్దపు తొలినాళ్ళ ఇక్కడ ఆరంభమైన వినాయక చవితి ఉత్సవాలు తెలంగాణాకు విస్తరించాయి.గణేషుడికి ఇష్టమైన స్వీట్స్, వంటలు చేసి నైవేద్యంగా పెడతారు. ఇందుకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు నగవాసులు క్యూ కట్టారు. విజయవాడలోని ప్రధాన మార్కెట్లు, ముఖ్యమైన రహదారుల కూడళ్లలో గరిక, వెలక్కాయలు, సీతాఫలాలు, అరటి పిలకలు సహా పూజకు అవసరమైన వస్తువులన్నీ విక్రయిస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వీటిని ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తెచ్చి అమ్ముతున్నారు. పండుగల్లో ఇది మొదటిది కాబట్టి ఘనంగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారు. మండపాల్లోని ఇప్పటికే ఆసక్తికరమైన వినాయకులు కొలువుదీరారని, స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకుంటామని అంటున్నారు. అటు పండుగ వేళ ధరలు మండుతున్నాయని పలువురు అంటున్నారు. మల్లెపూలు మూర 60 రూపాయలు చెబుతున్నారని, ఒక్కో కొబ్బరి కాయ రూ.50 అని తెలిపారు. ఎట్లుగా 10 రకాలు వస్తువులు: పండుగలు వస్తే ధరలు పెంచేస్తారని అన్నారు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవని, ఇలా అయితే పండుగ ఎలా చేసుకోవాలని నగర వాసులు అడుగుతున్నారు. వినాయక చవితికి బాగా వ్యాపారాలు ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే స్వీట్లు, పూజ సామాగ్రి కొనుగోలుకు జనం వస్తున్నారని తెలిపారు. 10 రకాలు పూజా వస్తువులు సెట్ లుగా విభజించి ఒక్కొక్కటి రూ.100కి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.

## సీమలో విద్యుత్ రైలు మార్గాలను తనిఖీ చేసిన ఇఐజి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో పూర్తయిన రైల్వే విద్యుదీకరణ మార్గాలను విద్యుత్ తనిఖీల(ఇఐజి) అధికార బృందం విస్తృత తనిఖీలు నిర్వహించింది. నిర్ణీత కార్యక్రమం మేరకు ప్రత్యేక ఇఐజి, స్పిక్,టవర్ కార్‌లలో పాణ్యం-నంద్యాల, ఎర్రగుంట్ల-నంద్యాల మధ్య తాజాగా పూర్తయిన రెండో రైలు మార్గం విద్యుదీకరణ ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చే క్రమంలో రైల్వే విద్యుత్,ఇంజనీరింగ్,సిగ్నల్,టెలికాం విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నెంబర్ 181లెవెల్ క్రాసింగ్ గేట్‌ను, పాణ్యం-నంద్యాల మధ్య 14.53కి.మీల డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గానికి,నంద్యాల-ఎర్రగుంట్ల మధ్యన పూర్తైన విద్యుత్ రైలు మార్గాలను,నంద్యాల యార్డును, విస్తృత తనిఖీలు నిర్వహించారు. ట్రైల్ రన్, వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కె.దౌర్యా,సిహెచ్ఎస్ రెడ్డి,సుధాకర్,సుదర్శన్ రెడ్డి,అనిల్ కుమార్,శ్రావణ్ కుమార్,చంద్రశేఖర్‌తో పాటు విద్యుత్,ఇంజనీరింగ్,సిగ్నల్ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,విజయవాడ, గుంటూరు,గుంతకల్లు డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.



వైద్యాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# వైద్యాధికారులు దృక్పధాన్ని మార్చుకోవాలి

### సృజనాత్మకతతో పనిచేయాలి - ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ హితవు

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం తపిస్తున్నారని,వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. వైద్య శాఖ ఉద్యోగులు వైఖరిని మార్చుకుని ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆధునికత, వేగానికనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. మంగళవారంనాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి పలు విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సృజనాత్మకత, ఆధునిక సాంకేతిక విజ్ఞాన అవలంబన, ఆవిష్కరణల ఆధారంగా ప్రజారోగ్యాన్ని కొత్తపుంతలు తొక్కించడానికి అహర్నిశలూ కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. ఆయన బాటలో నడవడానికి ప్రభుత్వ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది కంకణబద్ధులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకోవాలి.. తాము విధులు నిర్వహిస్తున్న తీరు ముఖ్యమంత్రి ఆశయాల సాధనకు తోడ్పడుతుందా లేదా అనే వైద్యులు, ఇతర సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకుసాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో అన్నారు. బండి నడుస్తోందిలే అన్న రీతిలో కాకుండా యావత్తు సిబ్బంది వినూత్నంగా ఆలోచించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, సామాన్యులు పలు ప్రజాసమస్యల్ని తన దృష్టికి తెచ్చినప్పుడు వాటిని సంబంధిత అధికారులు శీఘ్రమే పరిశీలించి తగు సమాచారాన్ని అందజేయాలని, ఈ విషయంలో ఆలస్యం జరగడంపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల్ని పట్టించుకోకపోతే అది ప్రజాస్వామ్య ఉల్లంఘనకిందకు వస్తుందని, ఈ విషయంపై వైద్యులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఈ ఏడాది జూన్‌లో వైద్యారోగ్య శాఖ చేపట్టిన సాధారణ బదిలీల తీరు, ఫలితాలపై మంత్రి విభాగాధిపతులతో చర్చించారు. 7,200కు పైగా వైద్యులు, పాలనా సిబ్బందిని బదిలీ చేయగా వారిలో నిర్ణీత గడువులో 99 శాతం మంది కొత్త పోస్టింగ్ ల్లో చేరినట్లు ఉన్నతాధికారులు వివరించారు. నియమాల మేరకు వివాద రహితంగా భారీ స్థాయిలో సాధారణ బదిలీల ప్రక్రియను విజయవంతంగా ముగించినందుకు విభాగాధిపతులను, అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. గతానికి భిన్నంగా వివాద రహితంగా బదిలీలు జరిగాయనడానికి 99 శాతం మంది ఉద్యోగులు బదిలీ ఆదేశాలను ఆమోదించడం నిదర్శనమని మంత్రి అన్నారు. విభాగాల వారీగా వివిధ స్థాయిల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలను మంత్రి సమీక్షించారు. గతేడాది జూన్ నుండి వివిధ విభాగాలు చేపట్టిన నియామకాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన ఖాళీలను ప్రణాళికాబద్ధంగా భర్తీ చేయాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆయుష్, మందుల నియంత్రణ విభాగం,

ఆహార పదార్థాల కల్తీ నిరోధక విభాగాల్లో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఈ విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# కొలిక్కిరాని తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్ష ఎన్నిక




**తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతి నిధి:** తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మంగళవారం తిరుపతి పార్లమెంట్ కమిటీ అధ్యక్ష అనుబంధ కమిటీల ఎన్నికలకు సంబంధించి మంత్రి సమక్షంలో పార్టీ నాయకులు ఒక అవగాహనకు రాలేకపోయారు. ఈ కమిటీ సమావేశం ఆద్యంతం ప్రశాంతంగా ముగిసినా అధ్యక్ష పదవికి పలువరు సీనియర్ నేతలు పోటీపడటంతో ఎవరినీ నియమించాలనే అంశాన్ని అధిష్టానానికి అప్పగించారు. మంగళవారం రేణిగుంటలోని వై కన్వెక్షన్‌లో తిరుపతి పార్లమెంటరీ సమావేశం జరిగింది. రాష్ట్రమంత్రి సవిత అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్,పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యేలు పాశంసునీల్‌కుమార్, నెలవల విజయశ్రీ, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, పార్టీరాష్ట్రకమిటీ ప్రతినిధి మల్యాద్రి, రాష్ట్రపార్టీ కార్యదర్శులు వి.పుష్పావతియాదవ్, దంపూరి భాస్కర్, తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి,పార్టీ నాయకులు హేమలత, పరసారత్నం, నెలవలసుబ్రమణ్యం, శ్రీదర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమని, పార్టీకోసం కష్టపడిపనిచేసేవారికి పదవులు వస్తాయని మంత్రి సవిత తెలిపారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రజల్లో మరింత విస్తృతంగా ఓటుబ్యాంకు సంపాదించుకుంటుందన్నారు.పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యతనిచ్చేందుకు సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆలోచనతో ఉన్నారన్నారు. అందరినీ కలుపుకుని వెళ్ళే నాయకులకు పదవులు తప్పవన్నారు.

# మట్టి వినాయకుల విగ్రహాలు దేదీప్యమానంగా అలంకారాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలంటే యువకుల్లో కొత్త జోష్. ఇక్కడ నిర్వహించే ప్రతి పండగకు శ్రీకాళహస్తీశ్వరాయంతో సంబంధాలు ముడిబడి ఉంటాయి.ఈ నేపథ్యంలో వినాయక చవితి అంటే నవసంధి వినాయకులు గుర్తుకు వస్తారు.ఈ ఆలయాలకు దేవస్థానం సారె అందించే సంప్రదాయం ఉంది.ఈ సారె అందించే కార్యక్రమాలను ఓ పండగలా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది బుధవారం సారెను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ తెలుగుదేశం నాయకులుఅ ందిస్తారని ప్రకటించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 400 చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసారు. పది రోజుల నుంచి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐలు డి.గోపి,నాగార్జున్‌రెడ్డి,తిమ్మయ్యలు పీస్ కమిటి సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచనలు చేసారు. మంగళవారం ఉదయం నుంచి విక్రయ కేంద్రాల నుంచి వినాయక విగ్రహాలు తరలి పోతున్నాయి. యువకులు జైబోలో వినాయక మహారాజ్ అ ంటూ నినాదాలుచేస్తూ ట్రాక్టర్లలో తమ స్థావరాలకు విగ్రహాలను తరలిస్తున్నారు. ఇక శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద 9 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సారధ్యంలో నిర్వహిస్తున్నారు. బెంగుళూరు నుంచి రూ.75వేల విలువ చేసే విగ్రహాన్ని తరలించుటకు రూ.20వేలు వెచ్చించి రప్పించారు. హంసవాహనంపై వినాయకుని కన్నుల పండువగా తీర్చి దిద్దారు.ఇక ఎపెండ్లి మండపం వద్ద వినాయకుని పంచముఖ వినాయకుని తీర్చి దిద్దారు. ఈ ఏడాది వినాయక చవితి నిర్వాహకులకు సామాజిక బాధ్యతగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించారు.దాంతో నిర్వాహకులైన యువకుల్లో ఇంకా జోష్ చోటు చేసుకుంది.శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 200 మండపాల వద్ద కిలోమీటర్ల దూరంలో విద్యుత్ తోరణాలతో ముస్తాబు చేసారు. వివిధ రకాల విద్యుత్ దేవుళ్లను ఏర్పాటు చేసారు.ఎటు చూసినా విద్యుత్ దీపాల వెలుగులతో శ్రీకాళహస్తి



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

కాంతులీనుతుంది. విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. అందుకే ప్రతి ఒక్కరు చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయకుని చవితి ఉత్సవాన్ని దేశావ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిధ్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్లు వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ రూపాల్లో గణపతి కొలువుదీరనున్నాడు. పర్యావరణానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన బొమ్మలు వద్దు 'మట్టివినాయకులే ముద్దు' అని కొన్ని సంస్థలు ర్యాలీలు కూడా నిర్వహించారు.

శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పోలస్వామి.స్వర్ణమూర్తి రిటైర్డ్ అయిన తరువాత కూడా ధార్మిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం నిర్వహిస్తున్నారు. మిధున రాశి గణపతిగా రూపొందించారు. దీన్ని ముత్యాలమ్మ గుడివీధిలోని చక్రేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా వున్న పోలస్వామి లేన్‌లో ప్రతిష్టించి మూడు రోజుల పాటు ఉంచి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 7న శ్రీవారి ఆలయం మూసివేత

### - చంద్రగ్రహణం కారణంగా 12గంటలు దర్శనాలు రద్దు

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వతేదీ ఆదివారం 12గంటలు పాటు తిరుమల శ్రీవేంక టేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 7వతేదీ సాయంత్రం 3.30గంటల నుండి 8వతేదీ వేకువజామున 3గంటల వరకు ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సెప్టెంబర్ 7వతేదీ రాత్రి 9.50గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8వతేదీ వేకువజామున 1.31గంటల వరకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 3గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహావచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా జరుపుతారు. ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమవుతుంది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వతేదీ ఆదివారం ఆలయంలో ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. అన్నప్రసాద భవనం, వితరణ కేంద్రాలు కూడా మూసివేస్తారు. శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ తిరుమలయాత్ర చేయాలని కోరారు.

# ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడుపుతున్నా

### - మనీ స్కామ్ కేసులో దోషిని పట్టుకున్న ఘనత మాది - పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డాడు - ప్రశాంత కావలిలో చిచ్చు పెడితే సహించేది లేదని కాకాణికి హెచ్చరించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతోనే నేను క్వారీ ఏర్పాటు చేశాను, ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరు అభ్యంతరం చెప్పలేదు. కానీ 2023లో నేను టీడీపీ అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయి. చట్టవిరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించారు. నేను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చింది కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్ కుమార్‌రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణ మండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజీ, స్కూల్, అన్ని ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్‌ల సహాయంతో క్వారీలో నా ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీ షీటర్లతో నిరంతరం బెంగుళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రతాప్ రెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా మార్చారని తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కాకాణి నిజాయితీ గల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత నా క్వారీకి రావాలని, నేను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, నేను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు.

మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికి తెలుసునని, కావాలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికి లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీంతో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు.

సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం నేను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నానని, ఒక వైపు సంక్షేమపథకాలు, మరో వైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు.

ప్రతిపక్షాలు కావలిలో కక్షలు, వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. నన్ను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికి కృతజ్ఞతలన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో నేటినుండి వినాయకచవితి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తామని ఇఓ వికె శీనానాయక్ తెలిపారు. శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ గణపతి స్వామి వారి ఆలయం నందు, కొండపైన చిన్న రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి స్వామివారికి (మృత్తికా గణపతిని ఇక్కడ ఏర్పాటు), చేసి ఉత్సవాలు చేస్తామన్నారు. 27న ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం కార్యక్రమాలను చిన్నరాజగోపురం వద్ద నిర్వహిస్తామని సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. 28 ఉదయం 8 గంటలకు శ్రీ గణపతి హోమం సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. 29 ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు మృత్తిగా గణపతి స్వామివార్లను నిమజ్జనం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులు తమ ఫోన్లను మొబైల్ కౌంటర్లలో భద్రపరుచుకోవాలని ఆలయంలోకి తీసుకురాకూడదని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.

మొబైల్స్‌ను దర్శనంలోకి తీసుకొస్తే అక్కడ దేవస్థానంలోని భద్రతా సిబ్బంది వద్ద వున్న భాక్స్‌లో వేస్తారన్నారు. అలాగే సంప్రదాయబద్ధమైన వస్త్రధారణతోనే దుర్గమ్మ దర్శనానికి రావాలన్నారు. అసభ్యకర దుస్తులతో దర్శనానికి రాకూడదని తెలిపారు.

# బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగింపు

**విజయవాడ,ఆగస్ట26,ప్రభాతవార్తప్రతినిధి:** బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు ఆగస్టు 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు ఎక్సైజ్ కమీషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.ఇందుకు సంబంధించిన లాటరీ డ్రా ఆగస్టు 30 ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని నిశాంత్ కుమార్ తెలిపారు. వినాయక చవితి, బ్యాంకు సెలవుల దృష్ట్యా గడువు పొడిగించినట్లు కమీషనర్ తెలిపారు. నిరంతర వర్షాలు, వరదల కారణంగా దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి సవరణ షెడ్యూల్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ శాఖ కమీషనర్ వివరించారు. కొత్త గడువులపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలను నిషాంత్‌కుమార్ తెలిపారు.

# కురుబ,కురుమ,కురువ జాతి అభివృద్ధేలక్ష్యం

### - రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు



**తిరుపతి హెల్త్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఏపీ రాష్ట్రంలోని 12 కోట్ల మంది కురుబ,కురుమ, కురువ జాతి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యం ఏపీ కురుబ, కురుమ, కురవ సంఘం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు తెలియజేశారు.తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జబ్బల శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్రంలో 12 కోట్ల మంది మా జాతి బిడ్డలు ఉన్నారని,గత వైసీపీ ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం మా జాతిని గుర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. సంఘ బలోపేతంలో భాగంగా అన్ని జిల్లాలో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా ఆగష్టు 28న అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం అజయ్ పంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంతో పాటు అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతోందన్నారు. సంఘాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అవుతోందని, అక్టోబరు 12న విజయవాడలో సంఘం 10వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ముందుగా అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని, ఆ జిల్లా నూతన కార్యవర్గాన్ని అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజక వర్గాలైన కోడూరు, రాజంపేట, రాయచోటి,తంబళ్ళపల్లి, మదనపల్లి, పీలేరు ప్రాంతాలు, రాష్ట్రంలోని కురుబ కుల బంధువుల పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు రెడ్డికుమార్, రాజన్న, రామాంజనేయులు, సంఘం నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# గణపయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం సర్వం సన్నద్ధమైంది. కాణిపాకం దేవస్థానంలో బుధవారం నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈమేరకు ఉత్సవాలను గతంలో వలె సంప్రదాయరీతిలో వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా ఆన్వేటి మండపం, సుపథమండపంలలో రంగవల్లికలను అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల సందర్భంగా భక్తులందరికి త్వరితగతిన దర్శనం కల్పించేందుకు వీలుగా సామాన్య భక్తులతో పాటు విఐపీలకు, చంటిబిడ్డల తల్లులకు, వికలాంగులకు, ఉభయదారులకు ఆలయం వద్ద వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి స్వామివారి ప్రసాదాలు అందించేందుకు వీలుగా సుమారు 70 వేల లడ్డూ, ప్రసాదాలను సిద్ధం చేసి వుంచారు. వినాయక చవితి సందర్భంగా ఉభయదారులచే బుధవారం వేకువజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకం అనంతరం 3గంటల నుండి భక్తులకు ఆలయంలో స్వామివారి దర్శనం కల్పించనున్నారు.

# జనవరి నాటికి అందుబాటులోకి విజయవాడ పశ్చిమ బైపాస్ !

**విజయవాడ,ఆగస్ట26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరానికి సునాయాసంగా చేరుకోవడానికి వీలుగా నిర్మిస్తున్న పశ్చిమ బైపాస్‌పై రోడ్డుపై వచ్చే ఏడాది జనవరి నాటిరి పూర్తిస్థాయిలో వాహనాలను అనుమతించనున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై కొంత మేరకు అవసర సమయాల్లో వాహనాలను అనుమతిస్తున్నారు.ఈ రహదారిని పూర్తిగా వినియోగంలోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా మిగిలిన చిన్న పాటి పనులు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. మొత్తంగా విజయవాడ పశ్చిమ బైపాస్ లో ప్యాకేజీ1లో భాగంగా గుండుగొలను కలపర్రు, ప్యాకేజీ2లో కలపర్రుచినఆవుటపల్లి వరకూ బైపా నిర్మాణ పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ప్యాకేజీ3లో చినఆవుటపల్లి గొల్లపూడి, ప్యాకేజీ4లో గొల్లపూడికాజ వరకు జరగాల్సిన నిర్మాణ పనులకు సంబంధించిన అడ్డంకులు దాదాపు పూర్తి చేశారు. దీంతో జనవరి నాటికి విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డుపై ప్రయాణం మొదలవుతుందనే దీమాతో అధికార యంత్రాంగం ఉంది.ప్యాకేజీ3లో హైటెన్షన్ టవర్ల మార్పిడి అంశంపై వారం రోజుల్లో స్పష్టత వస్తుం దంటున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్16పై కాజ దగ్గర వెస్ట్ బైపాస్ ల్యాండింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కీలకంగా ప్యాకేజీ ల్యాండింగ్ పనులు సాగుతున్నాయి. విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే వారు అనుసంధాన ప్రాంతానికి రాకుండా నేరుగా సర్వీస్ రోడ్డు నుంచి మళ్లించి 100 మీటర్ల దూరం తర్వాత హైవే ఎక్కించారు. ఈ పనులు పూర్తి చేసిన తర్వాత గుంటూరు నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా ఇదే విధంగా డైవర్ట్ చేయనున్నారు. అనుసంధానం చేస్తున్న ప్రాంతంలో సర్వీస్ రోడ్డులను వేరు చేస్తుంది.

27-8Pg5.qxd:27-8Pg5.qxd 1/1/02 6:30 AM Page 1



# 'ఓట్ల చోరీ'పై ప్రజాభిప్రాయం




## ● ఇసి కీలక నిర్ణయం ● ఐదు ప్రశ్నలను సంధిస్తున్న ఇసి ● గుజరాత్ వ్యక్తులు బీహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని విపక్షాల ఆరోపణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బీహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బీహార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ అయిదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

- ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
- చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
- రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
- ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
- విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజలు ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బీహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికలకమిషన్ ఈచర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఇసి ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

గుజరాత్ వ్యక్తులు బీహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్‌చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టులో పిటి షన్లు వేశాయి. వీటిపై విచారణచేపట్టిన న్యాయ స్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఇసికి సూచించింది.



## జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు

**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్మూ కాశ్మీర్‌లో కురిసిన అతివృష్టి, వరదలు, కొండచరియల విరిగిపడటం తీవ్ర విషాదానికి దారితీసింది. దోడా జిల్లాలో మేఘవిస్ఫోటం, వరదల కారణంగా కనీసం ఐదుగురు ప్రాణాలుకోల్పోగా, అనేక ఇళ్లు, రహదారులు ధ్వంసమయ్యాయి. అర్ధక్వారిలోని వైష్ణోదేవి ఆలయం మార్గంలో జరిగిన భారీ కొండచరియ ప్రమాదంలో పలువురు భక్తులు గాయపడి, మరికొందరు మృతి చెందినట్టు అధికారులు వెల్లడించారు. దోడా జిల్లాలో ఒక ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ప్రధాన నదులు ఉప్పొంగి పోతుండటంతో ప్రజలు నది తీరాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జోజిలా పాస్‌వద్ద కురిసిన భారీ మంచుకారణంగా శ్రీనగర్‌లేహ్ హైవే నిలిచిపోయింది. అలాగే, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శ్రీశక్తి ఎక్స్‌ప్రెస్, హేమకుంట్ ఎక్స్‌ప్రెస్‌తో సహ అనేక రైళ్లు రద్దు చేశారు.

# చైనా విద్యార్థులకు యుఎస్‌లో గేట్లు ఎత్తేస్తాం

## డొనాల్డ్ ట్రంప్ ప్రకటనతో గందరగోళం



**వాషింగ్టన్, ఆగస్టు 26:** చైనా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వంద్వ వైఖరి ఆశ్చర్యపరుస్తోంది. ఓ వైపు టారిఫ్‌లపై బీజింగ్‌కు వార్నింగ్ ఇస్తూ వాణిజ్య యుద్ధానికి కాలు దువ్వుతూనే.. చైనా విద్యార్థులకు అమెరికా తలుపులు తెరుస్తున్నారు. ఏకంగా ఆరు లక్షల మంది చైనీస్ విద్యార్థులను అగ్రరాజ్యానికి ఆహ్వానిస్తున్నారు. ట్రంప్ తీరు సొంత పార్టీ నేతలను అసహనానికి గురిచేస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో కఠిన నిబంధలను అమలుచేస్తోన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా చైనాలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు, పరిశోధన రంగంలో ఉన్న వారికి వీసాలు రద్దు చేస్తామని బహిరంగంగానే హెచ్చరికలు చేశారు. భారత్ సహా ఇతర దేశాల విద్యార్థుల వీసాల ప్రక్రియను కూడా కఠినతరం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా చైనా విషయంలో ట్రంప్ యూటర్న్ తీసుకోవడం గమనార్హం.

తాజాగా వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చైనీస్ విద్యార్థులను అమెరికాలోకి మేం అనుమతించబోమంటూ వచ్చిన వార్తలను విన్నాం. కానీ, మేం వారికి మన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించాలనుకుంటున్నాం. మనకు అది చాలా ముఖ్యం కూడా. 6 లక్షల మంది చైనా విద్యార్థులు అమెరికాకు వచ్చేందుకు అనుమతిస్తాం. ఆ దేశంతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలనుకుంటున్నాం'అని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వర్సిటీల్లో దాదాపు 2.70 లక్షల మంది చైనీస్ విద్యార్థులు చదువుకుంటున్నారు. ట్రంప్ తాజా ప్రకటన రాజకీయ వివాదానికి దారితీసింది.

ఆయన నిర్ణయాన్ని సొంత పార్టీ నేతలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చైనా విద్యార్థులకు అవకాశం కల్పించడం అంటే.. 'అమెరికా ఫస్ట్' అజెండాకు ద్రోహం చేసినట్లేనని మండిపడుతున్నారు. అమెరికా విద్యార్థులకు రావాల్సిన అవకాశాలను చైనీయులకు ఎలా కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయాన్ని అధ్యక్షుడి యంత్రాంగం సమర్థించింది. 'చైనీస్ విద్యార్థులను అనుమతించకపోతే.. అమెరికాలో 15 శాతం యూనివర్సిటీలకు పని లేకుండా పోతుంది. ఆర్థిక విధానాలను పరిగణనలోకి తీసుకునే ట్రంప్ హేతుబద్ధంగా వ్యవహరించారు' అని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

## పాకిస్థాన్‌కు సిడిఎస్ పరోక్ష హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అది ఇప్పటికీ కొనసాగుతోంది. త్రివిధ దళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీవార్ కాలేజీలో ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్తాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, భారత్ ఎల్లప్పుడూ శాంతివైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్లం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు అని అన్నారు.

గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనావేసేవారు. కానీ ఇప్పుడు ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి అని ఆయన తెలిపారు. వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం సశస్త్ర, సురక్షిత్, ఆత్మనిర్భర్‌గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ రణ్‌సంవాద్ సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగించారు.

## గాంధీ కుటుంబమే నా దైవం

### కర్ణాటక డి.సిఎం డికె శివకుమార్

**బెంగళూరు, ఆగస్టు 26:** బిజెపిని విమర్శించేందుకే నేను ఆ పాటపాడాను. కానీ కొందరు దీని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నాను. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదుఅని డికె వెల్లడించారు. అలాగే గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని అని స్పష్టంచేశారు.



# ప్రధాని మోడీ, పుతిన్‌కు చైనా అధ్యక్షుని ఆహ్వానం

## ఎస్‌సిఒ సమ్మిట్‌కు రావాలని పిలుపు

**బీజింగ్, ఆగస్టు 26:** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకారం సదస్సు (ఎస్‌సిఒ)లో పాల్గొనేందుకు భారత ప్రధాని మోడీ చైనా వెళ్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా మోడీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా ఆహ్వానించనున్నారట. అమెరికా టారిఫ్‌ల వేళ.. గ్లోబల్ సౌత్ దేశాలకు (వర్ధమాన దేశాలు) సంఘీభావంగా శక్తివంతమైన ప్రదర్శనలో భాగంగానే ఈ చర్య ఉండనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మోడీ, పుతిన్‌తోపాటు మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల నేతలకు ఈ ఎస్‌సిఒ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఈ నెల 31 నుంచి సెప్టెంబరు ఒకటి మధ్య తియాంజిన్ వేదికగా ఈ సదస్సు జరగనుంది. ప్రధాని మోడీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. తర్వాత చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఈ తర్వాత 2020లో లడ్డాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ అయిన సంగతి తెలిసిందే.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతోన్న వేళ.. మోడీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సుంకాలను డ్రాగన్ ఖండించింది. వాణిజ్య, సుంకాల యుద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో భారత్ వెన్నంటి నిలుస్తామని ప్రకటించింది.

మరోపక్క ఢిల్లీలోని రష్యా రాయబారి మాట్లాడుతూ.. భారత్, చైనాతో కలిపి త్వరలో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని భావిస్తున్నట్లు మీడియాతో వెల్లడించారు. ఆ సదస్సు వేళ ఈ ముగ్గురు నేత మధ్య సమావేశం జరగొచ్చని తెలుస్తోంది.

కాగా.. 'చైనా, ఇరాన్,రష్యా.. ఇప్పుడు భారత్‌పై వాషింగ్టన్ తీసుకుంటున్న చర్యలు ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ తరుణంలో అమెరికా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా అంతర్జాతీయ క్రమం ఎలా ఉండనుందో తెలియజేసేందుకు జిన్‌పింగ్ ఈ సదస్సును ఉపయోగించుకోవాలని అనుకుంటున్నారు' అని చైనాగ్లోబల్‌సౌత్ ప్రాజెక్ట్ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎరిక్ ఒలాండర్ అభిప్రాయపడ్డారు. ఎస్‌సిఒ చరిత్రలో ఇదే భారీ సమావేశంగా నిలుస్తుందని ఆ దేశ విదేశాంగ శాఖ సహాయమంత్రి ఇప్పటికే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# సంక్షిప్తంగా..

## శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రంసింఘేకు బెయిలు

**కొలంబో, ఆగస్టు 26:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్‌విక్రమ్‌సింఘేకు మంగళవారం కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై రణిల్‌విక్రమ్‌సింఘేను ఈ నెల 22న అరెస్టు చేసిన విషయం విదితమే. ఓవైపు రణిల్ మద్దతుదారులు కోర్టు ఆవరణలో గుమిగూడిన సందర్భంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య మంగళవారం మధ్యాహ్నం కోర్టుకు ఆయనకు అనారోగ్య కారణాలరీత్యాత బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 22న విక్రమ్‌సింఘేను కస్టడీలోకి తీసుకోగానే ఆయనను జైలులోని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొలంబో నేషనల్ హాస్పిటల్‌లోని ఐసియులో ఉంచి అప్పటి నుంచి చికిత్స అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధికారులు స్థానిక మీడియాతో మాట్లాడుతూ 76 యేళ్ల వయసున్న రణిల్‌కు హైబిపి, మధుమేహానికి సంబంధించి చికిత్స అందిస్తున్నామన్నారు.

## శ్రీదేవి ఆస్తి కబ్జా అయిందని కోర్టును ఆశ్రయించిన బోనీ కపూర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఒకప్పటి బాలీవుడ్ అగ్ర హీరోయిన్ దివంగత శ్రీదేవి ఆస్తిని చెన్నై నగరానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆక్ర మించుకున్నారని ఆరోపిస్తూ ఆమె భర్త బోనీ కపూర్ చెన్నై హైకోర్టును ఆశ్రయించారు. 1988 ఏప్రిల్‌లో శ్రీదేవి మద్రాసులో సంబంధ మొదలియార్ అనే వ్యక్తి దగ్గర ఒక స్థిరాస్తిని కొన్నారు. మొదలియార్‌కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు వున్నారు. అందరి సంతకాలు చేసిన తరువాత తన భార్య శ్రీదేవి ఈ ఆస్తిని కొన్నదని ఆయన హైకోర్టుకు తెలిపారు. అయితే ఈ ఆస్తిలో తమకూ వాటా వుందని చెబుతూ మొదలియార్ రెండవ భార్య కుమారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేసి చట్టవిరుద్ధంగా హక్కులు పొందారని బోనీ కపూర్ తెలిపారు. చట్ట విరుద్ధంగా తన భా ర్య ఆస్తిని మరొకరికి రావడంలో అధికారుల పాత్ర వుందని బోనీ కపూర్ ఆవేదన చెందారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి ఆనంద్ ఈ కేసును నాలుగు వారాల్లో తేల్చాలని తాంబరం తహసీల్దార్‌ను ఆదేశించారు.

## పాక్ గూఢచారి మోతీరాంకు భారీ నెట్‌వర్క్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సిఆర్‌పిఎఫ్‌లో ఎఎస్ఐగా పనిచేస్తూ పాక్ గూఢ చార సంస్థ ఐఎస్ఐతో జతకట్టి అరెస్టయిన మోతీరాంకు అ టు పాక్ ఇటు భారత్‌లో భారీ నెట్‌వర్క్ వున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. మోతీరాం జాట్ భారత సైన్యంతో పాటు పారా మిలటరీ బలగం, ప్రభుత్వ విభాగాల్లో కీలక హోదాలో వున్న పలువురు టచ్‌లో వున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. వీరిలో నలుగురు మిలటరీ అధికారులు, మరో ఇద్దరు పారా మిలటరీ అధికారులు మిగతా వారు ప్రభుత్వ విభాగాలకు చెందిన వారుగా ఎన్ఐఎ గుర్తించింది. మోతీరాం జాట్‌ను గత మే నెల 27వ తేదీన ఎన్ఐఎ అరెస్టు చేయడం తెలిసిందే. జాట్‌ను అరెస్టు చేసిన తరువాత ఈ కేసు విచారణను ఎన్ఐఎ చేబట్టడం విదితమే. దీని తరువాత అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న ఎన్ఐఎ అందులోని నంబర్లను విశ్లేషించగా 15 మందితో అతను తరచూ మాట్లాడుతున్నట్లు తేలింది. ఇందులో అనేక కాల్స్ ఇంటర్నెట్‌విగా వున్నాయి. జాట్ పాకిస్తాన్‌లోని లాహోర్‌కు చెందిన సలీం అనే ఆపరేటర్‌తో తరచూ సంభాషించేవాడని ఎన్ఐఎ తేల్చింది.

## భారీ వరదలతో మనాలిలో కొట్టుకుపోయిన రోడ్లు, హోటళ్లు



**మనాలీ, ఆగస్టు 26:** హిమాచల్ ప్రదేశ్‌పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదలు వల్ల కిరాట్పూర్, మనాలీ జాతీయ రహదారిపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్ ఆ వరదలో కొట్టుకు పోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవహిస్తున్నది. లోతట్టు ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటలపాటు నది సమీపానికి వెళ్లవద్దు అని టూరి స్టులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

# అమెరికా టారిఫ్‌ల ప్రభావం



## భారత్, యుఎస్ వాణిజ్య చర్చలు సఫలం అయ్యే అవకాశం

### ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఆశాభావం

**ముంబై, ఆగస్టు 26:** భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ప్రతినిధుల చర్చలు సఫలం కాగలవన్న ఆశాభావాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యక్తం చేశారు. రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు కొనుగోళ్లకుగాను దేశీయ ఎగుమతులపై 25 శాతం జరిమానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం నుంచే ఇవి అమల్లోకి రానున్నాయి. దీంతో అగ్రరాజ్యంలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై సుంకాల భారం 50 శాతానికి చేరబోతున్నది. ఇప్పటికే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం ఆలస్యానికిగాను వేసిన 25 శాతం టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి మరి. ఈ క్రమంలోనే ఇరు దేశాల నడుమ వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న ఆకాంక్షను సోమవారం ఇక్కడ ఫిక్కి, ఐబీఏ (ఫిబక్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కనబర్చారు. వాణిజ్య చర్చలు సఫలమైతే భారత ఆర్థిక వ్యవస్థపై టారిఫ్‌ల ప్రభావం తగ్గొచ్చన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు. అమెరికా టారిఫ్‌లు భారత్‌పై 50 శాతానికి పెరిగితే వస్త్ర, రొయ్యల ఎగుమతులు ఖరీదెక్కనున్నాయి. ఇదే జరిగితే దేశంలో ఆయా రంగాలపై ఆధారపడ్డ వ్యాపారాలు, పరిశ్రమలు, ఉద్యోగులు, రైతులు ఇబ్బందుల్లో పడ్డట్టేనన్న ఆందోళనలు కనిపిస్తున్నాయి.

**ద్రవ్య విధానంపై..**

దేశంలో ద్రవ్యోల్బణం, జిడిపి వృద్ధిరేటు రెండింటిపైనా ఆర్బీఐ దృష్టి పెడుతుందని, వాటికి అనుగుణంగానే తమ ద్రవ్య విధానం కొనసాగుతుందని ఈ సందర్భంగా మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ ఏడాది మొదలు ద్రవ్య సమీక్షల్లో కీలక వడ్డీరేటైన రెపో రేటును ఆర్బీఐ క్రమేణా తగ్గిస్తూ వస్తున్న సంగతి విదితమే. ఇప్పటిదాకా 4 ద్రవ్య సమీక్షలు జరుగగా.. మూడింటిలో 1 శాతం రెపో రేటు దిగింది. ఈ నెల సమీక్షలో మాత్రం యథాతథంగానే ఉంచింది. ఈ నేపథ్యంలో ఇక రాబోయే ద్రవ్య సమీక్షల్లో కేవలం జిడిపి బలోపేతంపైనేగాక, ధరల అదుపు కోణంలోనూ ఆలోచించి నిర్ణయాలుంటాయని ఆర్బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. అమెరికా టారిఫ్‌లు, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకుతోడు ద్రవ్యోల్బణం అంశాలూ ఆర్బీఐ ముందు కీలకంగా ఉన్నాయంటున్నారు.

**పెట్టుబడులకు కలిసి..**

వృద్ధి లక్ష్యాలను ఆర్బీఐ విస్మరించట్లేదన్న మల్హోత్రా.. టారిఫ్‌లు, భౌగోళికరాజకీయ ఆందోళనల నుంచి సవాళ్లు ఎదురవుతున్న దృష్ట్యా కార్పొరేట్లు, బ్యాంకులు కలిసి పెట్టుబడులకు ఊతమివ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశ ఆర్థికాభివృద్ధికున్న అవకాశాలను వదులుకోలేమని, ఆర్థిక విస్తరణకున్న అన్ని మార్గాలనూ మరింత పెంచుకోవాలని సూచించారు. అందుకే బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు, కార్పొరేట్ల పనితీరు అత్యుత్తమంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు దన్నుగా నిలవాలని చెప్పారు.

**క్రెడిట్ డిమాండ్ తగ్గింది: శెట్టి**

కార్పొరేట్ల నుంచి రుణాల డిమాండ్ తగ్గిందని ప్రభుత్వ రంగ ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి అన్నారు. నేడు మెజారిటీ కార్పొరేట్ సంస్థలు ప్రైవేట్ క్రెడిట్ పట్ల ఆసక్తి చూపిస్తున్నాయని, నిధుల సమీకరణ కోసం క్యాపిటల్ మార్కెట్లలోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. దీంతో దేశ వృద్ధి లక్ష్యాల సాధన కోసం పెద్ద ఎత్తున వచ్చే పెట్టుబడులకు దన్నుగా నిలవడానికి బ్యాంకులు చూస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే బ్యాంకులపైనున్న కొన్ని రకాల ఆంక్షలు తొలగిపోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఇందుకు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా సానుకూలంగా స్పందించారు.

**ఎఐతో బ్యాంకింగ్‌కు కొత్త రూపు**

భారతీయ బ్యాంకింగ్ రంగం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లేదా ఎఐ)తో కొత్తరూపును సంతరించుకోగలదని ఓ నివేదిక అభిప్రాయపడింది. ఉద్యోగాలపై ఏఐ ప్రభావంపట్ల ఆందోళనలు కనిపిస్తున్న వేళ ఇదిప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని దక్కించుకుంటున్నది. కాగా, బ్యాంకులు ఏఐని అందిపుచ్చుకుంటే ఎన్నో లాభాలను పొందగలవని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఈ రిపోర్టులో పేర్కొన్నది. గడిచిన దశాబ్ద కాలంలో బ్యాంకులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై చేసే ఖర్చులు ఐదింతలు పెరిగాయని, ఉత్పత్తిలో అందుకు ఒనగూరిన లాభం మాత్రం 1 శాతమేనని గుర్తుచేసింది. అయితే ఎఐతో ఈ తరహా నష్టాలను అధిగమించవచ్చని చెప్పింది. నిజానికి ఇప్పటికే అనేక బ్యాంకులు ఏఐ సాధనాలు వినియోగిస్తున్నాయని తెలిపింది.

## గంజాయి,మత్తుపదార్థాలపై స్టిక్కర్ల ద్వారా అవగాహన

పాడేరు, ఆగస్టు 26, ప్రభాతవార్త



పాడేరు సబ్ కలెక్టర్ ఆఫీసు,తహశీల్దార్ కార్యాలయం,ప్రభుత్వ జూనియర్ కాలేజీ,ఉన్నత పాటశాల,ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి వద్ద ఈగల్ టీం సందర్శించారు.ఈ సందర్భంగా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు సేవించడం మంచిది కాదని, ఎవరైనా గంజాయి పంట వేసినా, అమ్మినా, రవాణా చేసినా,సేవించినా, ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ : 1972 కు తెలియజేయమని చెప్పే స్టిక్కర్లను అంటించారు.ప్రజలు భాగస్వామ్యంతో గంజాయిని నిరోధించవచ్చని దీనికి ప్రజలు సహకరించాలని ఈగల్ టీం సభ్యులు కోరారు.

## కళాశాలలో మాదకద్రవ్యాలపై ఈగల్ క్లబ్ అవగాహన సదస్సు

అరకు రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ జూనియర్ కళాశాల, దండకారణ్య కళాశాలలో మంగళవారం మదదకద్రవ్యాల పై ఈగల్ క్లబ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భం గా డ్రగ్స్ దుర్వినియోగం గురించి, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి వివరించారు. కార్యక్రమంలో 500 మంది విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేయించి ప్రతిజ్ఞ చేయించారు . ప్రవర్తన చేయించారు. ఈ కార్యక్రమం లో అరకు దండకారణ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , ఈగల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ టి.కళ్యాణి, టి ధనుంజయ నాయుడు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధనకు ముందస్తు చర్యలు

పాడేరు, ఆగస్ట్ 26, ప్రభాతవార్త



ఏజెన్సీలోని గురుకులాల్లో పది తరగతి పరీక్షల్లో ఉత్త మఫలితాలు సాధించడానికి ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేకాధికారి జి.జాన్సన్ దేవరాజు పేర్కొన్నారు. పెదబయలు గురుకుల బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణస్థాయిని నిర్ధారించే అర్హత ప్రమాణ పరీక్షల(బేస్ లైన్ టెస్ట్)ను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా జి.జాన్సన్ దేవరాజు మాట్లాడుతూ 202425 విద్యా సంవత్సరంలో పది ఫలితాలు నిరాశాజనకంగా ఉండటంతో ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. టెన్త్ శతశాతం ఫలితాలకు గిరిజన గురుకుల కార్యదర్శి గౌతమి ఆదేశాలతో స్టేట్ అకడమిక్ మానిటరింగ్ యూనిట్కు అప్పగించడం జరిగిందని అయన తెలిపారు. పెదబయలు బాలుర, పాడేరు, అరకులోయ బాలికల పాఠశాల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారిగా తనను నియమించినట్లు అయన తెలిపారు. ఇకపై ప్రతినెలా రెండు సార్లు మార్లు ఆయా పాఠశాలలను సందర్శించనున్నట్లు అయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.సూర్య శంకర్రావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సేనాతో సేన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : జనసేన నేత తోట

నక్కపల్లి, ప్రభాతవార్త



సేనా తో సేన అనే నినాదంతో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విశాఖ నడిబొడ్డు ఇందిరా మున్సిపల్ స్టేడియం వద్ద ఈనెల 28.29.30. తేదీల్లో జరిగే కార్యకర్తల మహాప్రభంజనాన్ని జయప్రదం చేయాలని మీడియా కమిటీ సభ్యులు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశం కానున్నారని చెప్పారు. ఈ సమావేశం చాలా ప్రాధాన్యత కలిగిన సమావేశం అని, అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామ గ్రామాన పార్టీని ముందుకు నడిపించే విషయంపై పూర్తిస్థాయిలో చర్చించనున్నారని, ఇప్పటికే ఈ సమావేశానికి సంబంధించి పార్టీ నేతలతో పాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశం ఈ ప్రాంత ప్రజలకు ఎంత ఉపయోగపడే విధంగా ఉంటుందని చెప్పారు. పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎటువంటి ఆలోచన చేసిన అది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉంటుందని తోట నగేష్ అన్నారు. ముందుగా పార్టీ నాయకులు సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఆధ్వర్యంలో మీడియా కమిటీలు వేసి సంపాదించిన తోట నగేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ గోవిందరావు కురందాసు అప్పలరాజు, ఉమాపతి పందాడాతి జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, సూరిబాబు, ఎలమంచిలి చంద్రరావు, మెరుగు మహేష్, బంగార్రాజు,అప్పలరాజు, జాగారం,కోసూరు నాని, బిజెపి మండల అధ్యక్షుడు కోసూరు శ్రీనివాసరావు,రాము, రాజు, శ్రీనివాసరావు, వెదుళ్ళ ప్రసాదు, చిన్న,లోవరాజు నాయకులు పాల్గొన్నారు.

## దివాకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కసింకోట, ఆగస్టు 26, ప్రభాతవార్త




వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల.భరత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కశింకోట మండల యువజన విభాగం అధ్యక్షులు సిలపర్తి.దివాకర్ ల ఆధ్వర్యంలో భరత్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పలు సేవాకార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు.. ఈ రక్తదాన శిబిరంలో బొడ్డేడ.ప్రసాద్ మొదటిగా రక్తదానం చేసి కార్యక్రమం ప్రారంభించారు, మలసాల.కుమార్ రాజా రక్తదానం చేసి ప్రోత్సహించారు. కశింకోట మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. పుట్టినరోజు వేడుకలకు హాజరైన మలసాల.భరత్ కుమార్, అతిథులను విష్ణేన ఎం. కరణం.ధర్మశ్రీ, దంతులూరి.దిలీప్, కశింకోట మండల జెడ్.పి.టి.సి దంతులూరి.శ్రీధర్‌రాజు, గొల్లవిల్లి.శ్రీనివాస్, కశింకోట మండల ఎం.పి.పి కలగా.గున్నయ్యలక్ష్మి నాయుడు, మాజీ జెడ్పిటిసి మలసాల ధనమ్మ, విశాఖ డైరీ డైరెక్టర్ మలసాల రమణారావు కశింకోట వైసిపి మండల అధ్యక్షులు మలసాల.కిషోర్, మందపాటి.జానకీరామరాజు , కొణతాల.మురళీకృష్ణ, జాజులు.రమేష్, వేగి.త్రినాథ్, కశింకోట మండల వైసిపి నాయకుల చేతులమీదుగా స్వచ్ఛంద రక్తదానం చేసిన రక్తదాతలందరికీ ప్రశంసాపత్రం, మెమెంటో అందించి అభినందించారు. అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో భరత్ కుమార్ తో కేక్ కటింగ్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన కార్యక్రమంలో సేకరించిన యూనిట్లను విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంక్ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నమ్మి మీనా గణేష్, వియ్యపు భూలోక నాయుడు, కరక సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు

## పాయకరావుపేటలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పాయకరావుపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా పట్టణానికి చెందిన జూరెడ్డి చిరంజీవి సహకారంతో టీడీపీ కార్యదర్శి జగతా శ్రీనివాస్,విళ్ళా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో భక్తి జనాలకు మట్టి వినాయక ప్రతిమలను సహా పూజా విధానం పుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణంలోని మంగవారం రోడ్డు జంక్షన్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో రాజకీయ నాయకులు సహా సామాజికవేత్తలు పలువురు భక్తులకు ప్రతిమలను అందజేశారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని పిసిసి కార్యదర్శి జగతా శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## మూడురోజుల పాటు విశాఖలో సేనతో సేనాని విస్తృత స్థాయి సమావేశాలు

**- విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర పిలుపు**

నర్సీపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



జనసేన పార్టీ ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు విశాఖపట్నం వేదికగా సేవతో సేనాని పేరుతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజక వర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. నర్సీపట్నంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల ద్వారా పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. అలాగే 30వ తేదీన ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించను న్నారని చెప్పారు. 28న విశాఖ బీచ్ రోడ్డులోని వైఎంసీఏ హాలులో జనసేన పార్టీ తరపున చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులతో జనసేన పార్టీ లెజిస్లేటివ్ సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్లో జనసేన పార్టీ పాలనపరంగా కూటమి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాల్సిన తీరు, పాలనలో బలమైన ముద్ర ప్రజల సమస్యల పరిష్కారానికి ఎలా ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాలపై పవన్ కళ్యాణ్ నిర్దేశం చేస్తారన్నారు. 29న రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన వారితో పవన్ కళ్యాణ్ సమావేశమతారన్నారు. పార్టీకి మొదటి నుంచి పని చేసిన వారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన వారు, పార్టీ కోసం బలమైన పోరాటాలు చేసిన వారు. ప్రజలతో మమేకమై పార్టీని విస్తృతంగా బలపరిచిన వారు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన వారు, అలాగే యువత, విద్యావంతులు, మేధావులను ప్రత్యేకంగా ఎంపిక చేసి వారితో అన్ని విషయాలు పట్ల చర్చిస్తారని చెప్పారు. వర్తమాన రాజకీయాల్లో యువత ప్రభావంపైన ఇష్టాగోష్టి నిర్వహిస్తారని చెప్పారు. 30న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విశాఖ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో పార్టీ రాష్ట్ర స్థాయి క్రియాశీల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఉంటుందన్నారు. సాయంత్రం ఉపముఖ్యంత్రి సవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారని చెప్పారు. ఈ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను నర్సీపట్నం నియోజకవర్గం తరపున ఎంపిక చేసిన వారు ఖచ్చితంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, గౌలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబల్ల శివ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇన్నం రమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టరనలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిపై లైంగిక దాడిచేసిన లెక్చలర్‌ను తక్షణమే శిక్షించండి

నర్సీపట్నం,ఆగస్టు 26,ప్రభాతవార్త



పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిపై కళాశాల సైన్స్ లెక్చరర్ జీ. శ్రీధర్ చేసిన లైంగిక దాడిని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) అనకాపల్లి జిల్లా కార్యదర్శి విజయ్, జిల్లా అధ్యక్షుడు బాలాజీ, జిల్లా ఉప కార్యదర్శి గౌతమ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ వెంకట లక్ష్మీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకపోవడం వల్లే ఇటువంటి లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ సంఘటనకు కారణమైన సైన్స్ లెక్చరర్ శ్రీధర్ ను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కళాశాలలోనే ఇటువంటి లైంగిక పరమైన దుర్ఘటన జరగడం వల్ల సమాజంలో స్త్రీలకు రక్షణ ఇంకెక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లైంగిక దుర్ఘటన జరిగి మూడు రోజులైనా ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిందితుడు జి.శ్రీధర్‌పై ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయమన్నారు. బాధితురాలు మైనర్ బాలిక కాబట్టి ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం, ప్రభుత్వం అధికారి యంత్రాగం ఈ లైంగిక దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దీనికి కారణమైన దోషులను ఫోక్సో చట్ట ప్రకారం కఠినమైన శిక్ష విధింపచేసి ఇటువంటి దుర్ఘటనలు చేయడానికి భయపడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా జయంతి కార్యక్రమం

నర్సీపట్నం,ఆగస్టు 26,ప్రభాతవార్త



నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదబొడ్డేపల్లి ట్యాంక్ బండ్ వద్ద గల మధర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏకా శివ, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ తన సేవలతో అందరికీ అమ్మ అయిన మదర్ థెరిస్సా సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కుష్ఠు బాధితులకు ఆమె అందించిన సేవలు మరువలేనివన్నారు. ప్రతీ ఒక్కరు మధర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకొని సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు తమరాన శ్రీను, పెట్ల అప్పలనాయుడు, పిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా 115వ జయంతి సందర్భంగా రోగులకు బెడ్ షీట్స్ పంపిణీ

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో వికాస్ హెల్పర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కరణం జోగి నాయుడు ఆధ్వర్యంలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పి గోపికృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో మదర్ తెరిసా జయంతి సందర్భంగా వికాస్ వెల్ఫేర్‌సొసైటీ అగనంపూడి లైన్స్ క్లబ్ సంయుక్తంగా మదర్ తెరిసా 115వ జయంతి సందర్భంగా 115 బెడ్ షీట్లు ఆస్పత్రిలో రోగులకు డాక్టర్ పి గోపికృష్ణ ద్వారా అందజేయడం జరిగినది. ఇటీవల ఆస్పత్రి అభివృద్ధి కమిటీలో నియమితులైన సభ్యులకు కరణం జోగి నాయుడు అభినందించడం జరిగినది. అనంతరం డాక్టర్ పి గోపికృష్ణ మాట్లాడుతూ విశ్వమాత మదర్ తెరిసా పేదవారికి వైద్య సేవలు కొనియాడారు. 1910 ఆగస్టు 26న యుగోస్లినియాలో జన్మించి. ఆమె భారతదేశం వచ్చి ఎన్నో ప్రాంతాల్లో వైద్య సేవలు అందించారు ఆమె సేవలను గుర్తించి భారతదేశం భారతరత్న అవార్డు అందజేయడం జరిగిందని. ఆమె జన్మదినం పురస్కరించుకొని వికాస్ వెల్ఫేర్ సొసైటీ లైన్స్ క్లబ్ వారు పేదవారైనా రోగులకు బెడ్ షీట్స్ ఇవ్వడం అభినందనీయము అన్నారు. వికాస్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి కరణం జోగి నాయుడు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ దుర్గా కళ్యాణి 85, 79 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దేసెంద్ర,కరణం జగదీష్,లైన్స్ క్లబ్ ప్రతినిధులు వంకాయల శివ శంకర్రావు, కడిమి హనుమంతరావు, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, దాసరి త్రినాథ్, కోసూరి తాతారావు,డొక్కా రమేష్,గజ్జల రమణమ్మ, టిడిపి నాయకులు శీరంశెట్టి బాబ్జి,మాడిసి వెంకట్రావు, నర్సింగ్ సూపర్డెంట్ హేమ లక్ష్మి మరియు కూటమి నాయకులు ఆసుపత్రి డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల తనిఖీ

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనం పథకాన్ని మండల స్థాయి అధికారుల బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు ఇస్తున్న రాగిజావనం వారితోపాటు తీసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజయ్య పేట గ్రామంలో పాఠశాలను తనిఖీ చేశారు. నిర్వాహకులకు సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరిస్థితులు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు తో పాటు తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు ఉన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్.!

నక్కపల్లి, ప్రభాతవార్త



ఎస్. రాయవరం మండలం కొరుప్రోలు గ్రామ శివారు ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడుల్లో ఐదు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 6400 నగదు స్వాధీనపరుచుకుని అరెస్ట్ చేశామని తెలిపారు.

## గణేష్ ఉత్సవ ఏర్పాట్లు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి: సీఐ

ఎలమంచిలి, ఆగస్టు 26, ప్రభాతవార్త



పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మంగళవారం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయ రావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని మునగపాక, ఎలమంచిలి మున్సిపాలిటీ, మండలం పరిధిలోగల గ్రామాలలో వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నారని వాటిని ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాలు దగ్గర పరిమితికి మించి డిజె సౌండ్ లో ఉపయోగించరాదని సూచించారు. మండపం వద్ద ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాలంకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ వారికి సూచించారు. అశ్లీల నృత్యాలు ప్రదర్శనలను పూర్తిగా నిషేధిస్తున్నామని ఎవరైనా విక్రమించి ఏర్పాటు చేసిన వారిపై చట్టపరిమాని చర్యలు తీసుకుంటామని అన్నారు.. వినాయక చవితి రోజు నుండి వినాయక నిమజ్జనం చేసే రోజు వరకు ఆన్లైన్ ద్వారా స్కానర్ జిరాక్స్ తీసి మండపం దగ్గర ఏర్పాటు చేయాలని పోలీసు వారికి సహకరించాలని సూచించారు. ఎటువంటి ఘర్షణలో తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు మండపాలను పర్యవేక్షిస్తారని అన్నారు. నిమజ్జనం రోజున నిమజ్జనం చేసిన తర్వాత ఆఖరి వ్యక్తి కూడా తిరిగి వచ్చే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లను తనిఖీ చేసిన డీఐజీ గోపీనాథ్ జెట్టి

అనకాపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త



విశాఖపట్నం రేంజ్ డిఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం అనకాపల్లి మహిళా పోలీస్ స్టేషన్, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ వద్ద డిఎస్పీ ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రావణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణలు డిఐజీకి స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డిఐజీ మాట్లాడుతూ, మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా మహిళా భద్రతా చర్యలను మరింత బలపరచాలని, కౌన్సిలింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా మహిళా చట్టాలు, పాక్సో ఆక్ట్, ర్యాగింగ్ నిరోధక చట్టం, ఈవ్‌టీజింగ్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, శక్తి యాప్‌ను ప్రతిఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రచారం చేయాలని ఆదేశించారు. తరువాత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ స్మార్ట్ మేనేజ్‌మెంట్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు కఠినమైన ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలని, ప్రజల్లో రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని డిఐజీ స్పష్టంగా ఆదేశించారు. ఈ తనిఖీల ద్వారా జిల్లా పోలీస్ విభాగం మహిళా భద్రత మరియు ట్రాఫిక్ భద్రతా ప్రమాణాలను మరింతగా మెరుగుపరచే దిశగా కృషి చేస్తుందని డిఐజీ పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

పాయకరావుపేట ఆగస్టు 26 ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని టిడిపి సీనియర్ నాయకులు,ఆపార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు అన్నారు. వినాయక చవితి సందర్భంగా తుని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం ఆయన ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్ పట్నాయక్ తో కలిసి పట్టణంలోని బృందావనంలో గల ఎస్బిఐ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో భక్త జనాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గొర్రెల రాజబాబు మాట్లాడుతూ రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటిలో కలుషితం ఏర్పడి పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. దీనితో పాటు జలచరాల జీవ వైవిద్యానికి తీరని నష్టం వాటిల్లనున్నందున సహజ మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని టిడిపి సీనియర్ నాయకులు రాజబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యురాలు పెదిరెడ్డి పద్మ,గృహ వాస్తు సిద్ధాంతి ఇంజనీర్ శ్రీనివాసరావు, సామాజికవేత్త చంటి స్వామి సహా లైన్స్ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## హెల్త్ వెల్నెస్‌లో వైద్య సేవలపై టాస్క్ ఫోర్స్ బృందం ఆరా

చోడవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య,ఆరోగ్య శాఖ ద్వారా గ్రామ స్థాయి లో ప్రజలకు అందుతున్న సేవలు తీరును పరిశీలించేందుకు అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ టాస్క్ ఫోర్స్ టీం మంగళవారం చోడవరం ఆయుష్మాన్ 2 ఆరోగ్య కేంద్రం ను సందర్శించింది. ఈ సందర్భంగా రికార్డులలో నమోదు చేసిన వివరాలు ఆధారం గా గర్భిణులు, బాలింతలు కౌమరదశ బాలికల వద్ద కు వెళ్లి, వారికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. రికార్డులు, రిపోర్ట్స్, ఆన్లైన్ లో హెచ్ఎంఐఎస్ ఆర్ సి హెచ్ రిపోర్టులు తనిఖీ చేశారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా గణాంక అధికారి ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు జిల్లా స్టాటిష్టికల్ ఆఫీసర్ ఏ. రామచంద్ర రావు, డిపిఓ కే. జగదీష్, డేటా మేనేజర్ వై జనార్దన్, గవరవరం పిహెచ్సి హెచ్ ఎస్ బి త్రిమూర్తులు, హెచ్ ఈ పి సింహాచలం, హెచ్ వి కే రత్నం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల్ని ఉచితంగా పంపిణీ చేసిన జనసేన నాయకులు


నర్సీపట్నం,ఆగస్టు 26,ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా సెక్రటరీ అల్లాడి సురేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర విచ్చేసి మంగళవారం జరుగు సంతలో మట్టి వినాయకుల్ని ప్రతి ఒక్కరికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణ కాపాడదాం అని నినాదంతో ప్రతి ఒక్కరికి చెప్పి విఘ్నేశ్వరుని యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొంది ఆయురారోగ్యాలతో ఉండాలని నేను మీ అందరి తరపున స్వామిని కోరుచున్నానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్ మండల అధ్యక్షులు వలగల వెంకటరమణ పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పోలిపర్తి శ్రీను కార్యకర్తలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాను ఆకస్మిక తనిఖీ చేసిన పిడి సూర్యలక్ష్మీ

చోడవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త



ఐసిడిఎస్ రావికంతం ప్రాజెక్టు పరిధిలో గల వెంకన్నపాలెం, నరసాపురం అంగన్వాడీ కేంద్రాలను జిల్లా పథక సంచాలకులు ఎన్ సూర్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో గల రికార్డులను పరిశీలించారు పీజీఆర్ఎస్ పైన ఎంక్వయిరీ జరిపి లబ్ధిదారులకు స్టాక్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే నరసాపురం అంగన్వాడి కేంద్రాన్ని కూడా సందర్శించడం జరిగింది. నరసాపురం లో ఉన్నటువంటి కేజీబీవీ స్కూల్లో గల కిషోర్ బాలికలతో మీటింగ్ నిర్వహించి వాళ్లకి బాల్యవివాహాలు వలన జరిగే అనర్థాలు, రక్తహీనత అధిగమించడానికి తీసుకోవలసిన పోషకాహారం, మానవ అక్రమ రవాణా, పోషకాహారం, మత్తు పదార్థాల వినియోగం, యాక్ట్ గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రతి 15 నుంచి 20 మంది పిల్లలతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి ప్రతి 15 రోజులకి ఒకసారి మీటింగ్ నిర్వహించి పైన విషయాల గురించి అవగాహన కల్పించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ కి అలాగే రావికమతం సిడిపిఓ సూచనలు ఇవ్వడం జరిగింది జరిగింది. అలాగే పిల్లలతో అన్ని విషయాల గురించి వివరంగా అడిగి తెలుసుకోవడం జరిగింది, పిల్లలకి ఎలాంటి సమస్యలు వచ్చినా వారు చెప్పుకోవడానికి వీలుగా లేదా రాసి పెట్టడానికి వీలుగా ఒక ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని కేజీబీవీ ప్రిన్సిపాల్‌కి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓవి మంగతాయారి, ఏసీడీపీఓ ఎస్. పుష్పా దేవి అలాగే స్వాగతం సూపర్వైజర్లు, కేజీబీవీ సిబ్బంది కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అయ్యన్నపాత్రుని కలిసిన జీఎంఆర్ అధినేత

విశాఖపట్నం, ఆగస్ట్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడును ఢిల్లీలో జీఎంఆర్ నివాసంలో జీఎంఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత మల్లికార్జున్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్సీపట్నంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాంక్‌బండ్ నిర్మాణం గురించి విపులంగా చర్చించి, ఆ నిర్మాణ పనులు మరింత సమర్థవంతంగా జరిగే విధంగా జీఎంఆర్ సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కూడా పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కుటుంబ సమేతంగా కలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# నావికాదళం అంబుల పొదిలోకి

# మరో రెండు యుద్ధ నౌకలు




8లో

# టిడిపిలో సంస్థాగత ఎన్నికలు అన్ని పారదర్శకమే

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



8లో

# రూ.2.71 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా



విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని రూ.2.71 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం సాగర్ నగర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రూ.16 కోట్లతో సాగర్ నగర్ బీచ్ సుందరీకరణకు ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే రూ. 3 కోట్లతో ఈట్ స్ట్రీట్ ప్రారంభిస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో అయిదేళ్ల పాటు అభివృద్ధి అన్న పదాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. సాగర్ నగర్, రాజీవ్ నగర్, వాడపాలెం, చిన్న రుషికొండ, పెద్ద రుషికొండ, తిమ్మాపురం, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదించిన 14 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మంగాదేవి, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు, గంటా నూకరాజు, గాదు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదు

ఎంపీ శ్రీభరత్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ -వైసీపీ తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది -త్వరలో రైల్వే జోన్ పూర్తి స్థాయి కార్యకలాపాలు



8లో

# కంబోడియాలో స్కామ్ కంపెనీలో పనిచేసే వ్యక్తి అరెస్ట్



ఏజెంట్ల ద్వారా స్కామ్ కంపెనీలకు యువకులను తరలించిన వైనం - రాయ్ అలియాస్ ఆకుల రాజశేఖర్ కోసం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ మభ్యపెట్టి నిరుద్యోగ యువకులను కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్, లాఓస్‌లలోని చైనా స్కామ్ కంపెనీలకు తరలిస్తున్న విశాఖపట్నం ఏజెంట్లను గతంలో పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే కంబోడియాలో స్కామ్ కంపెనీలో పనిచేస్తున్న ఇండియా విశాఖపట్నంకి చెందిన ఒక వ్యక్తి అక్కడే ఉంటూ, ఇక్కడి వారి సహాయంతో కొంతమందిని అక్కడికి పంపించ మనగా, పంపించిన వ్యక్తిని కూడా ఇదివరకే అరెస్ట్ చేసారు. తాజాగా కంబోడియాలో ఉన్న ఆ వ్యక్తి ఇండియా కి రాగ అతనిని కస్టడీ లోకి తీసుకొని సైబర్ క్రైమ్ పోలీసులు చేసారు. కేసు వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నం జిల్లాకు చెందిన నవీన్ అనే వ్యక్తికి, ఆకుల రాజశేఖర్ అలియాస్ రాయ్ ,నరేంద్ర అనే వాళ్ళతో పరిచయం ఉంది. వాళ్ళ కంబోడియాలో చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలో పనిచేస్తూ భారతీయులను మోసం చేయడం తన ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల 9వ పేజీలో

# రెండు రోజుల పర్యటనలో భాగంగా విశాఖ చేరుకున్న జాతీయ మహిళా కమిషన్ మెంబర్



8లో

# నేడు వినాయక చవితి

సాయంత్రం నుండి ఊపందుకున్న పూజా సామాగ్రి కొనుగోలు -రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎక్కడికి అక్కడ నిలిచిపోయిన వ్యాపారాలు



9లో

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో "కోటి లింగాల భారీ గణ నాధుడు"



పర్యావరణానికి హానికరం.. అనుమతిలిచ్చిన అధికారులపై చర్యలు లేవి..? -ప్రశ్నిస్తున్న చిన్నారి సాహితి

8లో

# గీతం వర్సిటీలో విశాఖ సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ ప్రారంభం



విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

విద్యాలయాలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాలు, పెట్టుబడి దారులను ఒకే వేధిక పైకి తెచ్చి నూతన ఆవిష్కరణలను వ్యాపారాత్మకంగా మార్చడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ) సయంట్ సంస్థ సంయుక్తంగా విశాఖలోని వివిధ విద్యాసంస్థలలో నెలకొల్పనున్న

## మునగపాక గ్రామంలో మట్టి వినాయకుల పంపిణీ

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి సాయికృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



మునగపాక గ్రామంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్య దర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిదిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని మట్టి వినయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ రహితంగా ఈ వినాయక చవితిని జరుపు కొవాలని మట్టి గణపతిని పూజించడం ద్వారా ఎన్నొ ప్రయెఆజనాల కలుగుతున్నాయని ప్లాస్టిక్ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుల వలన ప్రకృతిని నాశనం చేసే వాళ్లము అవుతున్నామని ఈ వినాయకచవితి ద్వారా వినా యకుడు అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఆయురా రోగ్యలు ప్రసాదించాలని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ క్లస్టర్ ఇంచార్జి ఉల్లింగల గోవింద మల్ల వరాహ నర్సింగరాఉ, మల్ల శేషు, బుజ్జి జనగ్నాధరావు గంగాజీ నాగేశ్వరరావు ఆడారి లక్ష్మణరావు కట్టుమూరిచిత్తేశ్వరరావు బాలాజీ పాల్గొన్నారు.

## పర్యావరణహిత వినాయక చవితికి ప్రాధాన్యత

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



మానవ కార్యకలపాల కారణంగా దెబ్బతింటున్న ప్రకృతిని పరిరక్షించు కోవలసిన బాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. ముఖ్యంగా భారత దేశంలో అత్యధిక శాతం ప్రజలు ఆనందంగా జరిపే వినాయక చవితి వేడుకలను ప్రమాదకర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్ వినియెఆగించకుండా జరపాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జీవిఎస్‌బిబి డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ పర్యావరణ శాస్త్ర విభాగం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లలో మంగళవారం నిర్వహించారు. మట్టితో తయారయిన వినాయక ప్రతిమలను ఆయన పంపిణీ చేశారు. మట్టి ప్రతిమతో ప్రకృతిలోని అన్ని వృక్షజాతులతో జరిపే వినాయక చవితి ప్రనకృతి పరిరక్షణ దోహ పడగలదన్నారు. ప్రకృతిని ఆరాధించడం మన భారతీయ పండుగల అర్ధం అని ఆయన తెలిపారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సహాయంతో గీతంలో పెద్ద ఎత్తున వినాయకమట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. గీతంస్కూల్ ఆఫ్ సైన్స్‌డీన్ ప్రొఫెసర్ ఎస్ అనంతరామకృష్ణ మాట్లాడుతూ ఆర్భటం కోసం రంగులతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయిన వినాయక ప్రతిమలు వాడటం వల్ల నిమజ్జనం సమయంతో జలాశయాలు కలుషితం అవుతాయన్నారు. నీటి వనరుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక కట్టం చేసిందన్నారు. హరిత వినియెఆగం అన్ని రంగాలలో పెరగాలన్నారు. గీతంలో గూసాక విద్యార్ధి విభాగం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా మట్టి ప్రతిమలను తయారుచేశారు. ఈకార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, జీవ శాస్త్రాల విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్ శ్రీనివాస్ కార్యక్రమ కోఆర్డినేటర్ డా.కెసురేష్‌కుమార్ గీతం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంషుద్దీన్ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త




తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థలు చైర్మన్ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలను అధ్యాపకులకు సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ వినాయక చవితి సందర్భంగా అందరికీ శుభం కలగాలని ఆయురారోగ్యాలు సంతోషాలు కలగాలని వేడుకున్నారు. పర్యావరణానికి హని కలగకుండా అందరూ మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని చెప్పారు. మంచి ఆలోచనలు స్వీయ క్రమశిక్షణ ద్వారా ప్రతి మనిషి తన జీవితాన్ని రోజూ ఆనందంగా గడపాలని భగవంతున్ని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ డైరెక్టర్ డాక్టర్ ఎ చంద్రశేఖర్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్య క్రమాన్ని దక్షిణ నియెఆజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణశ్రీనివాస్ 35వ వార్డు పరిధిలో గాజులు వీధి వద్ద ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు సాంకేతికతను మేల వించడం ద్వారా ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత ఉంటుందన్నారు. స్మార్ట్ కార్డుతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మెఉత్తం రేషన్ లావాదేవీలు అన్ని తెలియజేస్తాయి అన్నారు. గత ప్రభుత్వంలో గాడి తప్పిన ప్రజా పంపిణీ వ్యవస్థ కూటమి ప్రభుత్వలో ప్రజలకు చేరువుగా ఉందని తెలిపారు. స్థానిక వార్డు అధ్యక్షులు లంక త్రినాథ్, మాజీ కార్పొరేటర్లు ఆనందరావు, పిల్లి లక్ష్మి , ఏ ఎస్ఓ శ్రీహరి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి యువజన విభాగం శక్తివంచన లేకుండా కృషి చేయాలి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి యువజన విభాగం చలా కీలకం -వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కె కె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త



రాష్ట్ర యువజన విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెందుర్తి నియెఆజకవర్గం మాజీ ఎమ్మెల్యే అనిమిరెడ్డి అదీప్‌రాజ్ నియమితులైన సందర్భంగా మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె రాజుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ఏర్పడినటువంటి టీడీపీ, బిజెపి, జనసేన పార్టీలు యవతకుఉద్యోగ భద్రత కల్పిస్తామని ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి లేని యువతకు ఉపాధి హామీ నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. తప్పుడు హామీలు ఇచ్చి ఈరాష్ట్రంలో ఉన్న యువతను మెఆసం చేసి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగ భృతి గాని ఉద్యోగ కల్పన గాని ఈ కూటమి ప్రభుత్వం చేయడంలేదని కాబట్టి యువత పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అండగా నిలబడి యువతకు కూటమి ప్రభుత్వ ఇస్తానన్న హామీలు అమలు చేసే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంతమైన యువత రాజకీయంలోకి రావలసిన అవసరం ఎంతైన ఉందని ఈ దిశగా వైయస్సార్ యువజన విభాగం సమర్ధ వంతంమైన యువకులను పార్టీ పదవిలో క్రియాశీలకంగా నియమించి త్వరతగతిన యువజన విభాగం నూతన కమిటీలు ఏర్పాటు చేసి సమర్ధవంతమైన యువజన విభాగ సైన్యాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వైఎస్ఆఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు అంబటి శైలేష్ విశాఖ జిల్లా నియెఆజకవర్గాల యువజన విభాగం అధ్యక్షులు యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్లు జైలు

### ప్రభుత్వం మూడు లక్షల చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ముక్కుపచ్చలారని చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించిన పక్షంలో అదనంగా ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. బాధిత బాలికకు మూడు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని సూచించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ అందించిన వివరాలు ఎలా ఉన్నాయి. నిందితుడు సరగడ సన్యాసిరావు(45) విశాఖ పోలీస్ కమిషనరేట్ భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటితూరి గ్రామ నివాసి. చిల్లర పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. బాధితురాలు (8) అదే గ్రామాల్లోని దుర్గాలమ్మ గుడి దగ్గర ఉంటుంది. చిన్నారి వేసవి సెలవులకు తన అమ్మమ్మ గారి ఇంటికి వచ్చింది. గత ఏడాది ఏప్రిల్ 30 తేదీ ఉదయం బాధితురాలు తన అమ్మమ్మతో కలిసి పశువులకు కాయడానికి రాజు గారి తోట దగ్గరకు వెళ్ళింది. సమీపంలోని ఆడుకుంటుంది. అదును చూసిన సన్యాసిరావు చిన్నారిని తన బైక్ పై సమీపంలోని మొక్కజొన్న తోటలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాలికను వివరాలను సన్యాసిరావు గురించి చెప్పింది. బాలిక అమ్మమ్మ సీల అప్పలకొండ ఫిర్యాదు మేరకు భీమిలి దిశా పోలీస్ ఏసిపి సిహెచ్ వివేకానంద కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రోజు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. కానిస్టేబుల్ ఆర్ పైడితల్లి ప్రాసిక్యూషన్కు సహకరించారు.

## నావికాదళం అంబుల పొదిలోకి ..

విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్ ఇంకా మిగిలిలేదని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి జాతికి సోమవారం అంకితం అంకితం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుధాలు, టెక్నాలజీతో కూడిన ఈ నౌకలు, సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తిస్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను పరిరక్షించే ఇంకా తయారు చేయబడ్డాయని చెప్పారు. నావికాదళ సామర్థ్యాన్ని పెంపొందించడానికి పెంపొందించేందుకు ఉపయోగపడతాయి అన్నారు. ఈ యుద్ధనౌకలు హిందూ మహాసముద్ర ప్రాంతంలో మొదటి గా ఉన్నాయని మరింత భద్రతా ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఎస్ ఉదయగిరి, ఐ ఎన్ ఎస్ హిమగిరి "ఆత్మనిర్భరత ఇకపై కేవలం నినాదం కాదు అని, అది భూమి వాస్తవికతగా మారుతోంది అని భవిష్యత్ దృక్పథంలో సాయుధ దళాలను బలోపేతం చేస్తామన్నారు. స్వదేశీ ఇంకా నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ కంబాటెంట్‌లను ఒకేసారి ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి అని చెప్పారు. ఈ యుద్ధనౌకలు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం తో పాటు సముద్ర ప్రయోజనాలను కాపాడటమే కాకుండా, మానవతా సహాయం విపత్తు సహాయ కార్యకలాపాలలో కూడా సహాయపడతాయని రక్షా మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క మహాసాగర్ (ప్రాంతంలోని అందరికీ భద్రత ,వృద్ధి కోసం పరస్పర సమగ్ర పురోగతి) విధానాన్ని ఈ కమిషన్ బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. "భారత నావికాదళ సామర్థ్యాన్ని పెంచే ఈ యుద్ధనౌకలు, భారతదేశం తన సముద్ర సరిహద్దులను రక్షించుకోగల పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని ఏదైనా పరిస్థితికి వెంటనే స్పందించడానికి సిద్ధంగా ఉందని సందేశాన్ని పంపుతాయి, "అని ఆయన అన్నారు.

### ఆత్మనిర్భర్ నావికాదళం

ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి ప్రాజెక్ట్ 17 (శివాలిక్ తరగతి) యొక్క సక్సెసర్ క్లాస్ యొక్క లీడ్ షిప్ అయిన ఐఎన్ఎస్ నీలగిరిని అనుసరిస్తాయి అని చెప్పారు. అవి మెరుగైన స్టెల్త్ ఫీచర్లు, తగ్గించబడిన రాడార్ సంతకాలు, అధునాతన నిఘా రాడార్లు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లు, సూపర్‌సోనిక్ ఉపరితలం నుండి ఉపరితలం క్షిపణులు, ఉపరితలం నుండి గాలికి క్షిపణులు , ర్యాపిడ్-ఫైర్ గన్ సిస్టమ్‌లను కలిగి ఉంటాయి అన్నారు. రెండు నౌకలలో కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ ప్రొపల్షన్ ప్లాంట్లు అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉన్నాయి, ఇవి అధిక వేగం, మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. భారత నావికాదళానికి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరో ద్వారా అంతర్గతంగా రూపొందించిన 100, 101వ యుద్ధనౌకలుగా భారత దేశంలో నిర్మించబడ్డాయి అని, ఇది స్వదేశీ కంటెంట్ స్వావలంబనను పెంచడానికి నేవీ యొక్క నిరంతర కృషిని కొనియాడారు. అధిక స్వదేశీ కంటెంట్ - 75% కంటే ఎక్కువ - అనేక ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం ద్వారా సాధించబడింది భారతీయ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల నుండి ప్రధాన ఆయుధాలు సెన్సార్ల సేకరణ కలిగి ఉంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కన్న ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం వైపు ఒక పెద్ద ముందడుగుగా అని చెప్పారు. ప్రభుత్వ దార్శనికత నిబద్ధతకు నిదర్శనంగా రక్షణ మంత్రి అభివర్ణించారు. "ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి ప్రభుత్వ స్వావలంబన పట్ల దృఢ సంకల్పానికి ప్రకాశవంతమైన గా అభివందించారు

### బ్లూ వాటర్ నేవీ

మల్టీ-మిషన్ ఫ్రిగేట్‌లు కీలకమైన కార్యాచరణ సహాయకులు, ఇవి సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తి స్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే నావికాదళ సామర్థ్యాన్ని పెంచుతాయి అవి తదుపరి తరం ఆయుధాలు, సెన్సార్లు ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ నిర్వహణ వ్యవస్థలతో అమర్చబడి ఉంటాయి, వాయు వ్యతిరేక, ఉపరితల వ్యతిరేక జలాంతర్గామి వ్యతిరేక యుద్ధం, సముద్ర నియంత్రణ మానవతా కార్యకలాపాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాయి.

## రెండు రోజుల పర్యటనలో భాగంగా ..

విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డా.అర్చనా మజుందార్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ, మెంబర్ జయశ్రీ చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇతర అధికారులతో కలిసి బాధిత మహిళల నుంచి వినతులను జాతీయ మహిళా కమిషన్ మెంబర్ డా. అర్చనా మజుందార్ స్వీకరించారు. డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, కృష్ణకాంత్ పాటిల్, ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదు

విశాఖపట్నం,ఆగస్టు 26 ప్రభాతవార్త

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరుగుతుందని అబద్ధపు ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులను నమ్మవద్దని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. మంగళవారం తన నివాసంలో విశాఖ పార్లమెంట్ కూటమి ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన, "విశాఖ ప్రజల గర్వకారణమైన స్టీల్ ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావడమే మా లక్ష్యం. ప్రైవేటీకరణ అసలు కాదు. కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు" అన్నారు.

### స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైన హామీ...

ప్రస్తుతం ఉక్కు కర్మాగారంలోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని, కాస్ట్ తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ వెల్లడించారు. ప్లాంట్‌కు సంబంధించిన భూములు అమ్మే ప్రశ్నే లేదు. ఎన్.ఎం.డి.సి కి కేవలం లీజ్ బేసిస్‌లో మాత్రమే ఇచ్చాం. ప్రైవేటీకరణ ఎప్పటికీ జరగదు" అని చెప్పారు.. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని లాభాల దిశగా నడిపించ దానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరాను. రాబోయే రోజుల్లో కర్మాగారానికి సంబంధించిన వివిధ సమస్యలకు సమగ్ర పరిష్కారాలు లభిస్తాయి" అని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఇప్పుడు మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు రన్ అవుతున్నాయి కాబట్టి ప్లాంట్ లాభాల దిశగా వెళ్తోంది, ప్లాంట్ లాభాల దిశగా రావడం మా మొదటి ప్రాధాన్యం. అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటాం. గత 30 సంవత్సరాలుగా వెయ్యికి పైగా కాంట్రాక్టర్‌లు, దాదాపు 15 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్లాంట్‌లో పనిచేస్తూనే ఉన్నారు. కానీ అప్పట్లో ఎప్పుడైనా ప్రైవేటీకరణ జరిగిందా అని ప్రశ్నించారు. ఇప్పుడు కూడా అలాంటి ప్రశ్నే లేదు. ప్రస్తుతం మేనేజ్‌మెంట్ ఆలోచన అంతా ఖర్చులు ఎలా తగ్గించుకోవాలి, ప్లాంట్‌ను ఎలా లాభాల్లోకి తీసుకురావాలి అన్నదానిపైనే ఉంది." అని చెప్పారు. బీజేపీ తరపున విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ "ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేయాలనే లక్ష్యం కేంద్రానికి లేదు. కేవలం నిర్వహణ సౌలభ్యం కోసం కొన్ని కాంట్రాక్టులు ఇచ్చే అవకాశం ఉంటుంది. కానీ అది ప్రైవేటీకరణకాదు" అని స్పష్టం చేశారు.

### విశాఖ అభివృద్ధికి కేంద్రం వద్ద వినతిపత్రాలు

ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ ఇటీవల రైల్వే మంత్రితో మాట్లాడి విశాఖ-బెంగళూరు కొత్త రైళ్లు, విశాఖ-తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోసం విజ్ఞప్తి చేశామని, మంత్రిగారి స్పందన సానుకూలంగా ఉన్నదని అన్నారు. మంగళపాలెం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌పై కూడా స్పందించారని, త్వరలో సమస్య పరిష్కారం కానుందని తెలిపారు. త్వరలో దక్షిణ భారత నోడల్ హబ్‌గా విశాఖలో డిసేబిలిటీ స్పోర్ట్స్ సెంటర్, మార్షల్ ఆర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో విశాఖ-విజయవాడ జాతీయ రహదారి అప్‌గ్రేడ్, మెట్రో-ఫ్లైఓవర్ కారిడార్, గ్రీన్ కారిడార్లు, రోడ్డు భద్రతా చర్యలు వంటి అనేక ప్రాజెక్టుల కోసం కేంద్రాన్ని కోరినట్లు వివరించారు. ఎస్.కోటను విశాఖ జిల్లాలో చేర్చాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు పంపాం. త్వరలో సానుకూల ప్రక్రియ జరగబోతోందని నమ్మకం ఉంది" అన్నారు.

## గీతం వర్సిటీలో విశాఖ సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ ప్రారంభం

7వ తరువాయి ..

ఇన్నోవేషన్ క్లస్టర్‌ను మంగళవారం గీత డీమ్డ్ విశ్వవిద్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. త్వరలో నగరంలోని వివిధ విద్యాలయాలలో సహితం ఇన్నోవేషన్ క్లస్టర్‌లో భాగంగా ప్రత్యేక కేంద్రాలను నెలకొల్పనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ సంఖ్య కంటే నాణ్యతా ప్రమాణాలకు ఇన్నోవేషన్ కేంద్రాలు చిరునామా కావాలని, విశాఖ క్లస్టర్ రాష్ట్రానికే కాక దేశానికే ఆదర్శం కావాలన్నారు. జాతీయ స్థాయిలో ఏఐసిటిఇ నిర్దేశించిన ప్రమాణాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అన్వయించుకుని విశాఖ ఇన్నోవేషన్ క్లస్టర్‌ను బలోపేతం చేయాలని సూచించారు. ఇన్నోవేషన్ క్లస్టర్‌ల నిర్వహణలో గీతం విశ్వవిద్యాలయం సహకారం అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ (ఎపిఐఎస్) సి.ఇ.ఓ ఎమ్. సూర్యతేజ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఆవిష్కరణ ఆంధ్ర కార్యక్రమానికి యువత నుంచి అనూహ్య స్పందన లభించిందని 24 గంటలలో 1.67 లక్షల మంది రిజిస్టర్ చేసుకోవడం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటి నుంచి ఒక ఆవిష్కరణను వెలుగులోకి తీసుకు రావాలని ప్రభుత్వం నిశ్చయంతో ఉందన్నారు. ఎ.ఐ.సి.టి.ఇ ఇన్నోవేషన్ కేంద్రం అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరక్టర్ దీపన్ కుమార్ సాహెూ మట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థులు స్టార్టప్‌లలో పనిచేస్తున్నా ,స్వయంగా స్టార్టప్‌లను ప్రారం భించినా వాటికి క్రెడిట్ ఇవ్వాలని మొత్తం ఉత్తీర్ణత శాతంలో మార్కులు కలపాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యంగా విశాఖలో ఏర్పాటవుతున్న ఇన్నోవేషన్ క్లస్టర్‌లకు సెయింట్ అందించే సహకారం గురించి పి.సుధాకర్ వివరించగా, సి.ఎస్.ఆర్. విభాగం డైరక్టర్ కృష్ణమోహనదేవి మాట్లాడుతూ సమాజంపై ప్రభావం చూపే నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (వి.డి.సి) డిప్యూటీ డైరక్టర్ వికాస్ శ్రీవాత్సవ ఆధ్వర్యంలో వివిధ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల, విద్యాసంస్థల నిపుణులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో ..

గాజువాక,ఆగస్టు 26,ప్రభాతవార్త



పర్యావరణానికి హానికరం చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నగరంలో పూర్తిగా నిషేదించిన నేపథ్యంలో పర్యావరణానికి అత్యంత హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో కోటిలింగాలను తయారు చేసి వాటితో "భారీ గణ నాధుడు" ను ప్రతిష్టించడం దారుణమని భక్తి ముసుగులో ప్రజల ఆరోగ్యం చలగాటం ఆడడమేనని పర్యావరణహితురాలు చిన్నారి గొంప సాహితి ఆందోళన వ్యక్తం చేస్తుంది. పశ్చిమ నియెజకవర్గం పారిశ్రామిక ప్రాంతం గాజువాక ఆర్ టీ సి డిపో సమీపంలో ప్రధాన రహదారికి సమీపంలో వినాయక చవితి సందర్భంగా కోటిలింగాలతో భారీ గణనాధుడుని ప్రతిష్టించడం అందరికి తెలిసిందే. అయితే ఇది పూర్తిగా పర్యావరణానికి హానికరం,ప్రకృతికివిఘాతం చేసే ప్లాస్టర్ ఆఫ్ ఫారీస్ తో తయారు చేయడం పట్ల చిన్నారి సాహితి ఆవేదనలను వ్యక్తం చేస్తుంది. ప్రతీ రోజు జీవీఎంసీ పారిశుధ్య విభాగం వారు పర్యావరణానికి హానికరం చేసే ప్లాస్టిక్ వినియోగం చట్టరీత్యా నేరమని అందుకు జరీమానాలతో పాటు శిక్ష తప్పదని ప్రతీ గడపకు వినపడే లా మైక్ ల ద్వారా ఊదర గొట్టే జీవీఎంసీ మరి పర్యావరణానికి హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన ఈ గణ నాధుడు పట్ల అధికారులు మౌనం ఎందుకు, వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదు అని చిన్నారి ప్రశ్నిస్తుంది. జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గే కు తెలియదా...?తెలిసి మౌనం వహిస్తున్నారా..?అని సాహితి ప్రశ్నస్తుంది. పర్యావరణ పరిరక్షణ అధికారులు సైతం స్పందించక పోవడం భావితరాలకు అన్యాయం చేయడమే అని చిన్నారి ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఇప్పటికైనా పర్యావరణానికి విఘాతం కల్పిస్తూ గణ నాధుడిని ప్రతిష్టించిన నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని లేని యెడల,ప్రధాని నరేంద్ర మోదీ కి,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని చిన్నారి సాహితి తెలిపింది. కాగా చిన్నతనంలోనే పర్యావరణ పరిరక్షణ పై మక్కువ పెంచుకోవడం చాలా గొప్ప విషయమని, ఒకపక్క చిన్నారి సాహితి పర్యావరణ పరిరక్షణ పై పోరాడుతూ ఉంటే మరోపక్క కోటిలింగాలతో భారీ గణనాథుడంటూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన శివలింగాలను వాడడం దానిని జిల్లా కలెక్టర్ సిపీ తోపాటు ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బంది, కూడా మద్దతుగా నిలిస్తే ఇక పర్యావరణ పరిరక్షణ ఏ విధంగా జరుగుతుందని, ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖ ఏ విధంగా మారుతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదవాడు పొట్టకూటి కోసం చిన్న కవర్ అమ్మితే దాడులు చేసి, చలనా లతో ఇబ్బంది పెట్టె జీవీఎంసీ అధికారులు ఇటువంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు ఇలా అయితే పర్యావరణ పరిరక్షణ కోసం తామంతా చేస్తున్న కృషి వృధా అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకంపై చర్యలు తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలని మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని కాపాడుకుందాం అని స్థానికులు పిలుపునిచ్చారు.

## సేనతో సేనాని సమావేశం పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### ఈనెల 30వ తేదీన జరిగే సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకమైనది ఎటువంటి ఇబ్బందులు తమ దృష్టికి తీసుకురావాలని గ్రౌండ్ కమిటీ సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే

విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త



జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. గ్రౌండ్ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లు తీరుతెన్నులు గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ నెల 30వ తేదీ జరిగే సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకమైనదని ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులున్న తమ దృష్టికి తీసుకురావాలని గ్రౌండ్ కమిటీ సభ్యులతో పాటు ప్రతి ఒక్కరికి కూడా తెలిపారు. కార్యక్రమంలో గ్రౌండ్ కమిటీ సభ్యులతో పాటు జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..

## టిడిపిలో సంస్థాగత ఎన్నికలు అన్ని పారదర్శకమే

విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

టీడీపీలో అన్ని ఎన్నికలు పారదర్శకంగా ఉంటాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. అన్ని వర్గాల వారికి అవకాశం ఉంటుందిపార్టీ ప్రయోజనాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నవారిని సెలెక్ట్ చేస్తు న్నాం అని అన్నారు. దేశంలో 1200 పార్టీలున్నాయి. టీడీపీలో ఎన్నికలు పార దర్శకంగా జరుగుతాయి ఇవాళ్టితో రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ అధ్యక్షులను నియ మిస్తాం అని తెలిపారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టీడీపీలో వార్డు అధ్యక్షుడు నుంచి జాతీయ అధ్యక్షుడు వరకూ పారదర్శకంగా జరుగు తుంది వైఎస్ విజయమ్మను అధ్యక్షురాలు పదవి నుంచి తొలగించేందుకు వైసీపీ ఓసారి ప్లీనరీ పెట్టుకుంది అని ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రతి రెండేళ్లకోసారి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. ఎంపికకు సంబంధించి అందరి విజ్ఞప్తులను పరిగణనలోకి తీసు కుంటాం అని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తుంది.కూటమి ప్రభుత్వ స్వచ్ఛత పాలనతో వైసీపీలో గుబులు రేగుతుంది. ప్రజల్లో అశాంతిని కలిగించేందుకు వైసీపీ ఫేక్ ప్రచారంకు పాల్పడుతోందని అన్నారు.

### మానవత్వం లేని జగన్ విష ప్రచారం చేయిస్తున్నాడు..స్టీల్ ప్లాంట్ పై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారు

జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొకలా వ్యవహరి స్తున్నాడు అని అన్నారు 14,500 కోట్ల నిధుల్ని తెచ్చి చంద్రబాబు ప్రయివేటీకరణకు బ్రేక్ వేశారు. డిఎస్సి నియామకం పైనా జగన్ అయోమయం కలిగిస్తున్నాడు. చంద్రబాబు అంటే డిఎస్సిడిఎస్సి అంటే చంద్రబాబు అని అన్నారు. జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, విశాఖ లోక్ సభ సభ్యులు ఎం శ్రీ భరత్, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, మేయర్ పీలా శ్రీనివాసరావు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శాసన మండలి సభ్యులు పరిశీలకులు శ్రీరాంరెడ్డి గోపాల్ రెడ్డి, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కురుపూడి సత్తిబాబు, శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు , కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-1,పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: **శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, డి.నెం.52-13-22/5, రేసపువానిపాలెం, స్వర్ణ భారతి స్టేడియం దగ్గర, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: **శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, భూలోకమాత టెంపుల్ దగ్గర, సాయి సంపత్ ఎన్‌క్లేవ్, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: **శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్,** తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.301, 4వ అంతస్తు, సాయిభాను నరసింహా రెసిడెన్సీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, మిథిలపురి వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: **SBI Home Loan A/c No.43149168251, SBI SURAKSHA Loan A/c No.43167175993.**
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : **తేది.11-08-2025** నాటికి **రూ.49,64,643/-** (అక్షరాల నలభై తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.12.08.2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : **11-08-2025.** ఎన్‌పిఏ తేది: **10-08-2025**
V) **ఆస్తి వివరములు:** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సమీప డి.నెం.7-44, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ గ్రామం, సర్వే నెం.221/10, పట్టా నెం.142, తేది.12-06-81న మధురవాడ పంచాయితీ ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ ప్లాట్ నెం.81 లోని 358 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 35.8 చ॥గ॥లు లేదా 29.928 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "శ్రీ సంపత్ ఎన్‌క్లేవ్" నాల్గవ అంతస్తు నందు 1330 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.16, **పడమర :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.82, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపు :** 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, **పడమర వైపు :** 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, **ఉత్తరం వైపు :** 75 అ॥లు లేదా 22.87 మీ॥లు, **దక్షిణం వైపు :** 75 అ॥లు లేదా 22.87 మీ॥లు. **నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.501 హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా, లిఫ్ట్ & మెట్లు, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పీఎమ్ పాలెం బ్రాంచ్ (20963), విశాఖపట్నం జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/ లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయుడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 11-08-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-1,పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: **శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి,** భర్త: సతీష్ రెడ్డి గోపాల్, ఎల్‌ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి,** భర్త : సతీష్ రెడ్డి గోపాల్, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017. **శ్రీ సతీష్ రెడ్డి గోపాల్,** తండ్రి : గోపాల్ రెడ్డి, ఎల్‌ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. **వేరొక చిరునామా: శ్రీ సతీష్ రెడ్డి గోపాల్,** తండ్రి : గోపాల్ రెడ్డి, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: **SBI Home Loan A/c No.35785630508.**
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : **తేది.11-08-2025** నాటికి **రూ.23,42,154/-** (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.12.08.2025** నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : **11-08-2025.** ఎన్‌పిఏ తేది: **08-08-2025**
V) **ఆస్తి వివరములు:** విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.1036, బ్లాక్ నెం.46, ఆమోదపు లే అవుట్ నెం.16/1961 లోని ప్లాట్ నెం.65, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా వద్ద 570 చ॥గ॥లు లేదా 476.59 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 40.7 చ॥గ॥లు లేదా 33.09 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "రామ్స్ ఆర్కేడ్" మొదటి అంతస్తు నందు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.103867, అసెస్మెంట్ నెం.41000/626, డి.నెం.9-16-36/4తో గల ఫ్లాట్ నెం.డి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.65 సి ఆమోదపు లే అవుట్ 16/61, **దక్షిణం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.59, **ఉత్తరం :** ప్లాట్స్ 64 మరియు 58ల యొక్క పార్ట్. **కొలతలు : తూర్పు :** 27.43 మీ॥లు, **దక్షిణం :** 18.28 మీ॥లు, **పడమర :** 24.99 మీ॥లు, **ఉత్తరం :** 19.812 మీ॥లు., **మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.డి హద్దులు: తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం :** ఎమ్.వెంకటేశ్వరరావు గారి ఫ్లాట్ నెం.ఎ & బి, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.సి.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బీచ్‌రోడ్డు బ్రాంచ్ (15101), విశాఖపట్నం జిల్లా** వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/ లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 11-08-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీలో రక్తదాన శిబిరం



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీ, రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యం లో మంగళవారం కళాశాల ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వ హించారు. తీవ్ర వర్షం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కూడా విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి సేవా కార్యక్రమానికి తోడ్పాటు అందించారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ సభ్యులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు. ఈ శిబిరంలో ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కళాశాల సామాజిక బాధ్యతను ప్రదర్శించారు.

## మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం

గాజువాక,ఆగస్టు 26,ప్రభాతవార్త



పర్యావరణాన్ని రక్షించాలి అనే గొప్ప ఆలోచనతో షీలా నగర్ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా 500 మట్టి వినాయక విగ్రహాలకు ధన సాయం చేసిన దాతలు మద్దాల శ్రీనివాసరావు దంపతులను కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో షీలానగర్ గౌరీ సేవా సంఘం అధ్యక్షులు పెంటకోట ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు మద్దాల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లా నగేష్ కుమార్, జాయిన్ సెక్రటరీ దొడ్డు సూరిబాబు, క్యాషియర్ సదరం రామచంద్రరావు, ఆడిటర్ దాడి సుబ్రహ్మణ్యం, చదరం శంకరరావు, కొయిలాడ పైడ్రాజు, ఎల్లపు శేషుబాబు, ఆళ్ల విశ్వనాథం,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వండి..

### ఉత్సవాలు ఐకమత్యంతో, సమన్వయంగా చేయండి -ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కింజరాపు ప్రభాకర్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు



మాధవధార, ఆగస్టు 26,ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విశాఖపట్నం ప్రాంతీయ విజిలెన్స్ అండ్ పోస్ట్ అధికారి కింజరాపు ప్రభాకర్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తెలియజేశారు. వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హైవే వెంచర్స్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి కింజరాపు ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ యువత ఉత్సవాలు ఐకమత్యంతో, సమన్వయంతో అందరూ ఒకటే అనే సమతావాదంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలు పంపిణీ చేయను అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హైవే దాక్టర్ చింతాడ హేమారావు మాట్లాడుతూ సంస్థ తరపున ప్రతి సంవత్సరం మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంస్థ తరపున భాగస్వాములు అవుతామని అన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హేమారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్స్ రమణారావు, మాధవి, డైరెక్టర్లు సురేష్ చౌదరి, చింతాడ ఢిల్లీ శ్వరరావు, ప్రదీప్, హరీష్, అరవిందస్వామి, శ్రీనివాస్, గణేష్, లోకనాథం, నారాయణరావు, శాంతి, ప్రసన్న, జరీనా, సునీత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కర్రి అప్పలస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణి

సింహాచలం, ఆగస్టు 26,ప్రభాతవార్త



పర్యావరణం పరిరక్షణలో భాగంగా కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 98వ వార్డులో అడవివరం కోఆపరేటివ్ అధ్యక్షులు, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి వినాయకుని మట్టి ప్రతిమలు, వినాయకుని వ్రత పుస్తకం, పాలవెల్లి వివిధ రకాల పూజా సామాగ్రి సుమారు 500 మందికి పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు కర్రీ అప్పలస్వామి మాట్లాడుతూ వినాయకుని మట్టి ప్రతిమలకు పూజ చేసి పర్యావరణాన్ని కాపాడి ఆ దేవదేవుడైన వినాయకుని కృపకు పాత్రులు కావలసినదిగా ఆయన ప్రజలను ఉద్దేశించి అన్నారు. కర్రీ అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ అంటే ఎవరైతే కష్టంలో ఉన్నవారిని ఆదుకోవడానికి హెల్పింగ్ హ్యాండ్గా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ట్రస్ట్ అధ్యక్షులు అన్నారు. అడివరం కోఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు బం టుబిల్లి. మహేశ్వరరావు, కొలుసు రామారావు. ఎన్ అప్పారావు, కంపర గణేష్, జి.నాగరాజు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుని ఊరేగింపు



పద్మనాభం, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో త్రైత సిద్ధాంత సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమంను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శ్రీకృష్ణుని జన్మాష్టమి నాడు మద్దిగ్రామంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించి నేటివరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. కృష్ణునికి ఎంపీపీ రాంబాబు, భీమిలి జెడ్పీటీసీ వెంకటప్పడు,గ్రామ పెద్దలు బుగత ఎర్రినాయుడు, సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, శ్రీకృష్ణుని నామంతో వందలాది మంది భక్తులు ఈ ఊరేగింపు కార్యక్రమంను మద్దిగ్రామం నుండి పద్మనాభం జంక్షను వరకు నిర్వహించారు. త్రినాద, క్రిష్ణసూరప్పడు, సురేష, పైడన్న, పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

గాజువాక, ఆగస్టు 26,ప్రభాతవార్త



పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో నియోజకవర్గం మాజీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో మంగళవారం పలువురు భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కేఎస్ఆర్ ఫౌండేషను తరపున గత ఇరవై సంవత్సరాలు గా ప్రతీ ఏటా వేలాది మంది భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేసి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఏ యజ్ఞం ,యాగాలు ,పూజలు చేసినా ముందుగా వినాయకుని పూజ చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వినాయక పూజ చేస్తే విఘ్నాలు అన్నీ తొలగిపోతాయని అన్నారు. ఇటువంటి పండగల ద్వారా ఎంతో మంది పూజా సామగ్రి అమ్మే వారికి, మండపాలు వేసే వారికి , కళాకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. సనాత హిందూ ధర్మాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరణం.సురేష్,కరణంరెడ్డి నరేష్, సాయి,శ్రీను, హరిప్రసాద్,ఈశ్వరమ్మ, దేవుడమ్మ, లక్ష్మీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంబోడియాలో స్కామ్ కంపెనీలో పనిచేసే వ్యక్తి అరెస్ట్

8వ పేజీలో

ద్వారా, చైనా కంపెనీలు అందించిన వివిధ స్క్రిప్టుల ఆధారంగా భారతీయులను నమ్మించి మోసగించేందుకు కంపెనీలో పనిచేస్తునారు. అంతేకాకుండా, భారతదేశంలో ఎవరికైన విదేశాలకి వెళ్లాలని వుంటే వారికి మాయ మాటలు చెప్పి అక్కడికి రప్పించడం, వచ్చిన వారిని, అక్కడ ఉన్న చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలకు రెండు లక్షలకు అమ్మడం , యువకులకు ట్రైనింగ్ ఇచ్చి, అక్కడి స్కామ్ కంపెనీలలో ఎలా మోసం చేయాలో నేర్పించడ%శీ% వాళ్ళు పనిగా మార్చుకున్నారు. అందుకోసం ఇండియాలో తనకు పరిచయం ఉన్న వాళ్ళకు ఎవరికైన విదేశాలకి వెళ్లాలని వుంటే కంబోడియాలో మంచి జాబ్స్ ఉన్నాయని డేటా ఎంట్రీ ఉద్యోగం, భారీ జీతం అని చెప్పి రప్పించి అక్కడ చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలకు అప్పజెప్పడం జరుగుతుంది. ఇటీవల విశాఖపట్నం నుంచి ఇద్దరు యువకులు వెళ్లి అక్కడ మోసపోయి తిరిగి చైనా ఆధారిత స్కామ్ కంపెనీకి డబ్బులు కట్టి విశాఖపట్నంకు తిరిగి రావడం జరిగింది, వారిచ్చిన కంప్లైంట్ ఆధారంగా నవీన్ ద్వారా కంబోడియా వెళ్ళారని దర్యాప్తులో తేలడంతో నవీన్ ను ఇదివరకు అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు. తాజాగా మరో ముద్దాయి నరేంద్ర కంబోడియా నుంచి ఇండియా రాగ అతనిని మంగళవారం కస్టడీలోకి తీసుకొని అరెస్ట్ చేసి, రిమాండ్ పంపించారు. రాయ్ అలియాస్ ఆకుల రాజశేఖర్ కోసం లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడం జరుగుతుందనీ తెలిపారు.

## సి.ఆర్.డి.ఎ కార్యాలయంలో జీవీఎంసీ అభివృద్ధి పనులపై మున్సిపల్ మంత్రి సమీక్ష

విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి దాక్టర్ పి. నారాయణ విజయవాడ సి.ఆర్.డి.ఎ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారని, నేడు విశాఖ చేరుకున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సిడిఎమ్ఎ డా.పి.సంపత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్తో పాటు పిహెచ్-ఇ ఎన్ సి ప్రభాకర్, జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, పివివి సత్యనారాయణ రాజు హాజరయ్యారని కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ చేపడుతున్న, పలు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ మంత్రి ఆరా తీశారని కమిషనర్ తెలిపారు.

## బుర్రి కుమార్ రాజు సాహితీ సేవ అభినందనీయం



గాజువాక,ఆగస్టు 26,ప్రభాతవార్త

ప్రముఖ సాహితీ వేత్త, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు సాహితీ సేవ అభినందనీయమని ప్రముఖ పాత్రికే యులు, చిత్రకళా పరిషత్తు అధ్యక్షులు సుంకర చలపతి రావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాల యంలో బుధవారం జరిగిన అభినందన సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- కుమార్ రాజు సాహిత్య, సాంస్కృతిక, కళా, సేవా రంగా లకు ఎనలేని సేవ చేస్తున్నారని, అందుకే ఆయనను విశ్వసాహితీ కళావేదిక ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షు లుగా నియమించింది అని కొనియాడారు. ఆయన నేతృత్వంలో విశ్వసాహితీ కళావేదిక మంచి సాహిత్యాన్ని, కళలను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తుందని ఆకాంక్షించారు. ఆయనను ఘనంగా సత్కరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రముఖులను సన్మానించడం సమాజ కర్తవ్యం అని అన్నారు. సమావేశానికి గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. అంతకుముందు మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా అంతా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. ప్రముఖ చిత్రకారులు శద్వారపూడి శ్రీనివాస మనోహర్, జాతీయ సేవా పథక కార్యకర్తలు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాఖపట్నం ఆగస్టు 26 ప్రభాతవార్త



రాంనగర్ మెయిన్ రోడ్డు దరి శ్రీ రాఘవేంద్ర స్వామి గుడి ప్రక్కన గల న్యూ భారత్ సప్లయర్స్ ప్రాంగణం ముందు న్యూ భారత్ సేవాసంస్థ అధినేత చిట్లూరి గిరిధర్ సారధ్యంలో 20వసారి 3వేల మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలు, పూల మొక్కలు బాటసారులకు, పాదచారులకు, స్థానికులకు అటుగా వెళుతున్న వారికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జైపూర్ సంస్థానం రాజమాత మయాంక కుమారి దేవ్ ప్రారంభించారు. అనంతరం జైపూర్ రాణి మాట్లాడుతూ ఒక ప్రక్క పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా మరో ప్రక్క సాంప్రదాయాన్ని పాటిస్తూ మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ఎంతో శ్రేష్టమన్నారు. మట్టి వినాయకుని పూజించడం వలన గణపతి అనుగ్రహం కలగడమే కాకుండా సకల శుభాలు కలుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, నందిక శ్రీనివాసరెడ్డి సంస్థ ప్రతినిధులు సిహెచ్ విజయలక్ష్మి, సిహెచ్ ఆదేష్ రాజా మరియు సరగడం రాము తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడి ఇతివృత్తమే 'అర్జున్ చక్రవర్తి'



విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త

కబడ్డీలో రాణించడానికి పడిన శ్రమ ఆధారంగా రూపొందించిన వాస్తవగాథ 'అర్జున్ చక్రవర్తి' చిత్రమని హీరో విజయ రామరాజు తెలిపారు. ఈ నెల 29న విడుదల కానున్న నేపథ్యంలో మంగళవారం విశాఖలోని దశపల్ల హోటల్లో చిత్ర బృందం సందడి చేసింది. కథానాయ కుడు విజయ రామరాజు మాట్లాడుతూ ఈ చిత్రానికి ఇప్పటికే మంచి స్పందన లభించిందని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టు కుంటుందన్నారు. అర్జున్ చక్రవర్తి అనే కబడ్డీ ఛాంపియన్ బయోపిక్ ను దర్శకుడు విక్రాంత్ రుద్ర తెరకెక్కించారన్నారు. "అర్జున్ చక్రవర్తి కేవలం సినిమా మాత్రమే కాదు నా తొమ్మిది సంవత్సరాల కల అని అన్నారు. అనంతరం నిర్మాత శ్రీని గుబ్బల మాట్లాడుతూ ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్ వచ్చాయని. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. ఇటీవల ట్రైలర్ లాంచ్ చేశామని ఆద్యంతం ఆకట్టుకున్న ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింత పెంచిందన్నారు. హీరో విజయ్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశాడన్నారు..అనంతరం పుష్ప2 యాక్ట్ చేసిన దయానంద రెడ్డి మాట్లాడుతూ అర్జున్ చక్రవర్తిగా మైనస్ డిగ్రీల్లో షర్టు లేకుండా విజయరామరాజు నటించాడని. ఈ సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుందని నమ్మకం ఉందన్నారు. గొప్ప థియేట్రికల్ అనుభూతినిచ్చే సినిమా ఇది అని అన్నారు..హీరోయిన్ సీజా రోజ్ మాట్లాడుతూ "మా డైరెక్టర్ ఈ సినిమాను నెక్స్ లెవెల్లో తీశారని. మా నిర్మాత లేకపోతే ఇంత మంచి సినిమా లేదన్నారు. ఈ సినిమాతో చాలా మంచి సక్సెస్ వస్తుందని ఆశిస్తున్నాం"అని ఆమె తెలిపారు. యాక్టర్ దుర్గేష్ మాట్లాడుతూ "ఆగస్టు 29న ప్రో కబడ్డీ ప్రారంభమవుతుంది. అదే రోజున నేషనల్ స్పోర్ట్ డే. కబడ్డీ బ్యాక్ డ్రాప్లో తెరకెక్కిన ఈ సినిమా ఆ రోజున రిలీజ్ అవుతుంది"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## బళ్లారిరాఘవ జాతీయ పురస్కారానికి ఎంపికైన సామవేదం బాలు

పద్మనాభం, ఆగస్టు, ప్రభాతవార్త



సీనియర్ రంగస్థల కళాకారులు,ఆధ్యాత్మిక ప్రబోధికులు, అనంత పద్మనాభస్వామి కళానాట్య మండలి వ్యవస్థాపకులు మద్దిగ్రామానికి చెందిన సామవేదం బాలసుబ్రహ్మణ్యం నాట్య కళా ప్రపూర్ణ బళ్లారి రాఘవ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పురస్కార నిర్వాహ కులు దాక్టర్ శీల సుబ్రహ్మణ్యం ద్వారా ఆహ్వానం అందుకున్నారు. అయితే వచ్చేనెల ఆరువ తేదీన కర్ణాటకలో ఈ పురస్కారాన్ని బాలసుబ్రహ్మణ్యం అందుకోనున్నారు. అయితే రంగ స్థల పద్యనాటక కళాకారుడుగా పలు రాష్ట్రాలలో వేలాది ప్రదర్శనలిచ్చి అనేక బిరుదులు, సన్మాలు, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన కళాభిషేకం కార్యక్రమంలో బాగంగా మారుమూల ప్రాంతాల కళాకారులను ప్రోత్సాహించారన్నారు. తాను చేసిన కళాసేవను గుర్తించిన బళ్లారి రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని ప్రకటించందని తెలిపారు.

## మతిస్థిమితంలేని వ్యక్తికి పెందుర్తి పోలీసులు సహాయం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. పెనుగాడి జంక్షన్ వద్ద సుమారు 30 సంవత్సరాల వయసు కలిగిన మతిస్థిమితం లేని ఒక వ్యక్తి తిరుగుతున్నాడు అనే సమా చారంను తెలుసుకున్నారు.. దీనిపై వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్ స్వయంగా అక్కడికి వెళ్లి, తన సిబ్బంది సహాయంతో ఆ వ్యక్తిని పెందుర్తి లోఇలా ఓల్డ్ ఏజ్ హోమ్కు తీసుకెళ్లి సంరక్షణ నిమిత్తం అప్పగించారు. ఈ చర్యపై అక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, పోలీసులపై ప్రశంసలు కురిపించారు. మతిస్థిమితం లేని వ్యక్తులు ఎక్కడైనా కనిపించినప్పుడు, వారి భద్రత, సంరక్షణ కోసం వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## డొంక కదులుతూనే ఉంది ..!

### క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరు అరెస్ట్ -నిందితులకు 15 రోజులు జ్యుడిషల్ రిమాండ్ -మరో కొంత మంది బుకీల గురించి సమాచారం వెలుగులోకి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రికెట్ బెట్టింగ్ రోజురోజుకీ విస్తరిస్తోంది. పలు వెబ్?సైట్లు, యూట్యూబ్ ఛానళ్ల ద్వారానే కాకుండా మొబైల్ యాప్‌ల రూపంలోనూ వచ్చేశాయి. ఇందులో చిక్కుకొని బాధితులు విలవి ల్లాడుతున్నారు. ఆన్లైన్లో తారసపడుతున్న యాడ్స్? క్షణాల వ్యవధిలో ఖాతాలను ఖాళీ చేస్తున్నాయి. బెట్టింగ్‌ల మోజులో పడి కొందరు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసుకుంటుంటే నష్టపోయిన మరికొందరు మోసాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రోజురోజుకీ పెరుగుతున్న ఈ తరహా మోసాలు కలవర పెడుతున్నాయి. వీటిపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. అయినా పుట్టగొడుగుల్లా ఎక్కడోచోట పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్‌లపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేక దృష్టి సారించి నిర్వాహకులపై ఉక్కుపాదం మోపారు.. క్రికెట్ బెట్టింగ్ కేసులో మరో ఇద్దరినీ తాజాగా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇదివరకే ముగ్గురు ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అనంతరం లోతయిన దర్యాప్తు లో బాగంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న తూర్పు గోదావరి కి చెందిన లక్కింశెట్టి నాగ దుర్గారావు (37), కడప జిల్లాకి చెందిన లెక్కల వెంకట సాయినాథ్ రెడ్డి, ( 28) అనే ఇద్దరినీ పత్యేకమైన నిఘా విభాగమును పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ నేరస్తుల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బుకీల గురించి సమాచారం వెలుగులోకి వచ్చింది. వారిని , బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాల్లను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి తెలిపారు .

## నేడు వినాయకచవితి

విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త

హిందువులు చేసుకునే పండుగలలో ప్రధానమైనది మొట్టమొదటి పండుగ వినాయక చవితి. అటువంటి వినాయక చవితికి వర్షం కారణంగా రెండు రోజుల నుండి విఘ్నాలు రావడంతో ఎక్కడికక్కడ పూజా సామాగ్రి వ్యాపారాలు, వినాయకుని బొమ్మలు అమ్మకాలు నిలిచిపోయాయి. మంగళవారం సాయంత్రం నుండి వర్షం తగ్గడంతో పూజా సామాగ్రిలు కొనేందుకు బయల్దేరారు. దీంతో ప్రతి బజార్లో కూడా రద్దీ నెలకొంది. పోలీసులు భారీ వాహనాలు బజారు మధ్యలో నుండి వెళ్లకుండా అడ్డుకట్ల వేశారు. మరోవైపు వీధుల్లో యువత తమ ఇష్ట దైవమైన గణనాథుడు నిలిపేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే వర్షం కారణంగా పందిర్లు వద్ద అలంకరించేందుకు కొంత ఇబ్బందులు పడ్డారు.

### ఆకాశాన్ని అంటిన ధరలు..

కొబ్బరికాయ, అరటి పండ్లు, పువ్వులు ధరలు భారీగా పెరిగాయి. దీంతో స్వామివారి పూజ చేసుకోవాలను కున్నవారు ఈ ధరలు చూసి ఒక్కసారిగా అవక్కయ్యారు.

## దివ్యాంగుల ఉపకరణాలు గుర్తింపు కార్యక్రమానికి విశేష స్పందన



పద్మనాభం, ఆగస్టు 26,ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో మం గళవారం విశాఖపట్నం ది ఎబిలిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఉపకరణంల గుర్తింపు కార్యక్రమానికి దివ్యాం గుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభిం చారు. పలు పంచాయతీల నుండి సుమారు 80 మంది దివ్యాంగులు హాజరు కాగా వీరిలో 30 మందిని ఉపకరణాల పంపిణీకి గుర్తించారని ఎంపిడిఒ విజయకుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి లీలాప్రసాదు, సంస్థ ప్రతినిధులు వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్ది, రేవిడి గ్రామాలలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ

పద్మనాభం, ఆగస్టు 26, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామం, రేవిడి గ్రామాలలో సింహాద్రి సెల్ షాపు యజమాని కాళ్ల అప్పల నాయుడు, శ్రీనివాస యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వినాయక మట్టి విగ్రహాలను నాయకులు, సంఘ సభ్యులు పంపిణీ చేసారు. మద్దిగ్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, ఎర్రినాయుడు, సత్యన్నారాయణ,అప్పలనాయుడు తరుపున సుమారు 500 వినాయక మట్టి విగ్రహాలను ప్రజలకి అందజేసారు. అలాగే రేవిడి శ్రీనివాస యువజన సేవా సంఘ ప్రతినిధులు కోన సన్యాసినాయుడు, సత్యనారాయణ,అప్పలరాజు, వెంకటేష్, బాపిరాజు 500 మట్టి విగ్రహాలను,భక్తులకు అందజేశారు.

## పోలీసుల నిబద్ధత - నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

### పోగొట్టుకున్న పర్సును అప్పగించిన వైనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ డీకే వి స్వామి, పోలీస్ స్టేషన్ వెనుక ఆసుపత్రికి వెళ్ళే దారిలో ఒక పర్సును గుర్తించారు. ఆ పర్సులో యజమాని వ్యక్తిగత పత్రాలు, సుమారు రూ.5,200 నగదు ఉన్నాయి. సదరు విషయాన్ని వెంటనే ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్కి తెలియజేసి, వారి సూచనల మేరకు ఎస్సై భాస్కర రావు సమక్షంలో పర్సు యజమాని నుడగల నాగమల్లేశ్వరరావుకి సురక్షితంగా అప్పగించారు. పర్సు అందుకున్న నాగమల్లేశ్వరరావు, "పోలీసులు ఎంతో బాధ్యతతో, నిబద్ధతతో తన పర్సును తిరిగి అందజేయడం అభినంద నీయం అన్నారు. ఇది పోలీసుల నిజాయితీకి చక్కటి ఉదాహరణ" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. పెందుర్తి పోలీసులు ప్రజల ఆస్తి, భద్రతపై ఎల్లప్పుడూ శ్రద్ధ వహిస్తూ, తమ సేవలను నిజాయితీగా కొనసాగిస్తున్నారని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు సక్రమంగా, శాంతి భద్రతలతో సాగేందుకు నిర్వాహకులు, భక్తులు సహకరించాలి

### పెందుర్తి సీఐ సతీష్ కుమార్ -వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం పెందుర్తి పోలీసుల వేగవంతమైన చర్యలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండపాల అనుమతుల కోసం ఈ ఏడాది సుమారు 360 ఆన్లైన్ అప్లికేషన్లు స్వీకరించబడ్డాయని పెందుర్తి సిఐ సతీష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో, ఆయన సంబంధిత అన్ని అప్లికేషన్లపై తక్షణ చర్యలు చేపట్టి, తన సిబ్బందిని ప్రతి మండపం వద్దకు పంపించి సమగ్ర పరిశీలనలు జరిపేలా చేసి, ఎన్ఓసి జారీ ప్రక్రియను వేగవంతం చేయుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసుల ఈ సత్వర చర్యల వలన, మండప నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసుకునే అవకాశం కలిగింది. ఈ సందర్భంగా, మండప నిర్వాహకులు పోలీసుల శీఘ్ర స్పందన, సమయపాలన, ప్రజాభిముఖ ధోరణిని అభినందించారు.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు వద్దు.. మట్టి గణపతె ముద్దు



గాజువాక,ఆగస్టు 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి కళింగ వీధిలో డాలి ప్లే స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించాలని గొప్ప ఆలోచనతో వినాయ చవతి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి దుగ్గపు దానప్పలు, డాలి ప్లే స్కూల్ ప్రిన్సిపల్ మాధురి, వైస్ ప్రిన్సిపల్ శిరీష, సుధా, పాల్గొని వినాయక మట్టి ప్రతిమలను పేరెంట్స్కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి విఘాతం కల్గుతుందని వినాయక చవితి ప్రకృతితో ముడుపడిన పండగని మట్టి వినాయకులతో పూజలు చేస్తే మంచిదని దానివల్ల పర్యావరణ పరిరక్షణ మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి ఝాన్సీ రాజేశ్వరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగకు 14 నెలలు జైలు శిక్ష

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




ఆటో,మోటార్ సైకిల్ల దొంగతనం కేసులలో నిందితుడు టెకుపూడి కనకరాజు కు ఒక్కొక్క కేస్ కి పద్నాలుగు నెలల జైలు శిక్ష ,మూడు వేల రూపాయలు జరిమానా ను 15వ ఎ ఏం ఏం జడ్జి పి. స్వాతి భవాని విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి వాసుపల్లి అప్పలస్వామి (43), మంగమరిపేట, భీమిలి మండలం నివాసి. గత ఏడాది ఆగస్టు 30వ తేదీ రాత్రి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన తన పల్సర్ బైక్ ను మరుసటి దినం ఉదయం లేచి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేసినారు. అలాగే సంగివలస గ్రామం, భీమిలి మండలం నివాసి. గత ఏడాది అక్టోబర్ ఒకటో తేదీ రాత్రి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన తన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ ను మరుసటి దినం ఉదయం లేచి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారు. అలాగే నమ్మి రాము (35), బాలాజీ నగర్, తగరపువలస, భీమిలి మండలం నివాసి. గ తేడాది అక్టోబర్ ఒకటో తేదీ రాత్రి తన ఇంటి ముందు పార్కింగ్ చేసిన తన ఆటో ను మరుసటి దినం ఉదయం లేచి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేసినారు. ఈ కేసుల దర్యాప్తులో భాగముగా ఉన్నతాదికారుల సూచనల మేరకు వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయి పాత మధురవాడ మెట్టకు చెందిన టెకుపూడి కనకరాజు(21) ను గ తేదా అది అక్టోబర్ 16వ తేదీన పి.యం పాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో అరెస్ట్ చేసి రిమాండ్ కి పంచారు.ఈ కేసు విచారణలో భాగముగా, భీమిలి పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలు రుజువుకావడంతో 15వ ఎ ఏం ఏం కోర్ట్, భీమునిపట్నం మేజిస్ట్రేట్ పి.స్వాతి భవాని నిందితునికి ఒక్కొక్క కేసులో 14 నెలల జైలు శిక్ష మరియు మూడు వేల రూపాయల చొప్పున శిక్ష విదించారు.ఈ కేసు విచారణలో భాగముగా ఎం.అవతారం, ఎపిపి పోలీస్ వారి తరపున వాదనలు వినిపించినారు. పై కేసులలో దర్యాప్తు అధికారి అయిన ఎఎస్ఐ ఆర్. వి. ఎస్. ఎన్. మూర్తిని, కోర్ట్ డబ్ల్యూ హెచ్ సి వి.వరలక్ష్మి ని , కేసు పురోగతిని పర్యవేక్షించిన భీమిలి క్రైమ్ ఎస్.ఐ. ఎస్.సూర్య ప్రకాశ రావుని ఉన్నతాదికారులు అభినందించారు.

## పర్యావరణ హితమైన మట్టి గణపతిని పూజిద్దాం

గాజువాక,ఆగస్టు 26,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో గల కణితి కళింగ వీధిలో గల రామాలయంలో గాజువాక వైఎస్ఆర్సి పి నాయకుడు బొడ్డ గోవింద ఆధ్వర్యంలో పర్యావర ణాన్ని పరిరక్షిం చాలని గొప్ప ఆలోచనతో వినాయ చవతి సందర్భంగా మట్టి వినాయక విగ్ర హాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి 87 వార్డు అధ్యక్షులు బొడ్డ గోవింద గ్రామ కమిటీ చైర్మన్ప్రగడ శ్రీనివాస్, చిత్రాల వెంకటరమణ,పాల్గొని వినాయక మట్టి ప్రతిమలను పేరెంట్స్ కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి కలుషితం అవుతుందని వినాయక చవితి ప్రకృతి తో ముడుపడిన పండగని మట్టి వినాయకులతో పూజలు చేస్తే మంచిదని దానివల్ల పర్యావరణ పరిరక్షణ కాపాడుతామని అది మన బాధ్యత ను నిర్వర్తించినట్టు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు,ప్రగడ అప్పలనాయుడు, కొన్న కోటేశ్వరరావు, బడ్డ తాత, అధిక సంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/26/2025 11:25 PM Page 1






## వినాయక ఉత్సవాలను జయప్రదం చేయండి

**అనకాపల్లి, ఆగస్ట్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన విశాఖపట్నం డిఐజి గోపీనాథ్ జెట్టి ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి గణనాథుని విగ్రహ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం అనకాపల్లి జిల్లాలోని వినాయక మండపాలలో వినాయక ఉత్సవాలు విజయవంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కలెక్టరేట్లో మట్టి గణపతుల పంపిణీ

**అనకాపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా కలెక్టరేట్లో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులు, ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ పి.వి.ముంకర, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి నాట్లు వేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు**

**కశింకోట, ఆగస్టు 26, ప్రభాతవార్త**



వరి సాగులో నారుమడి యాజమాన్యం చాలా కీలకం అని,మడి తయారు చేసుకోవడం, విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు తీసుకుంటే నారు ఆరోగ్యంగా పెరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. మోహనరావు అన్నారు. మంగళవారం మండలంలోని కశింకోట, వెదురుపర్తి గ్రామాలలో వరి నారుమడి ఉడుపులు పొలాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు మాట్లాడుతూ వరి నారుమడి ఉడుపుల సమయంలో దిగుబడి పెంచడం వలన పంటకు మేలు జరుగుతుందన్నారు. యూరియా వాడకండా ఎకరాకు ఫోటాస్ 15 కేజీలు లేదా డి.ఏ.పి 25కేజీలు ఉపయోగించవచ్చు అన్నారు.గడ్డికి యూరియా ఇష్టి పరిస్థితి లేదని ఆమె చెప్పారు. ఎప్పటికప్పుడు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది సలహాలు, సూచనలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి స్వప్న,వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చెక్కతో వినాయకుడు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వినాయక చవితి సందర్భంగా మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన దార్ల రవి సూక్ష్మ కళాకారుడు చెక్కతో గంట న్నర సమయం తీసుకుని వినాయకుని రూపం చెక్క తో తయారు చేశారు. ప్రతి పండగకు ఈ విధంగా చెక్కతో పలు రూపాలు తయారుచేస్తూ అందరిమన్ననలను పొందుతున్నారు.

## పెన్సిల్ ముల్లుపై వినాయకుల రూపం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





వినాయక చవితి సందర్భంగా మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన గెల్లం వెంకటేష్ పెన్సిల్ ముల్లుపై వినాయకుని రూపాన్ని తయారు చేశారు. షార్ప్ పెన్సిల్ ఉపయోగించి ఈ రూపాన్ని తయారు చేశారు. ఇది తయారు చేయడానికి ఆరు గంటల సమయం పట్టిందని, ఎనిమిది మీటర్లు వెడల్పు, 23 మీటర్లు ఎత్తుతో కూడిన ఈరూపం తయారు చేయడం జరిగిందని వెంకటేష్ తెలిపారు. ఈ రూపాన్ని చూసిన పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలోని గొడిచర్ల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన మట్టి వినాయకుడి తయారీ పోటీల్లో భాగంగా విద్యార్థులందరూ చక్కగా పాల్గొని మట్టి వినాయకుడిని తయారు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్య కుమార్ విద్యార్థులని అభినందించారు. అందులో భాగం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థి సత్తిరెడ్డి దినేష్ ( మానసిక వైకల్యం) చేసిన వినాయకుడిని విగ్రహం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది . ప్రత్యేక విద్యార్థుల్లు తర్ఫీదు ద్వారా అన్నిట్లో రానించగల్గుతారని పాఠశాల ప్రత్యేక బోధన ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ అన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎంపీడీవో "దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులు పట్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు సూచించారు. మంగళవారం చిన్నదొడ్డిగల్లు గ్రామంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సచివాలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి, పలు సూచనలు చేశారు. దగ్గరుండి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు పంచాయతీ కార్యదర్శి పివి రాజశేఖర్ కు సీజన్లో వ్యాధులకు సంబంధించి గ్రామంలో దండోరా ద్వారా వేడి వేడి ఆహారం తీసుకోవాలని ,వేడి నీళ్లు తాగాలని, నిల్వ ఉన్న పదార్థాలు వాడకూడదని తెలియజేయాలని సూచించారు.

## బార్లు దరఖాస్తు గడువు పెంపు

**అనకాపల్లి, ఆగస్ట్ 26, ప్రభాతవార్త**



జిల్లాలో బార్ అండ్ రెస్టారెంట్ ల దరఖాస్తుల గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వి. సుధీర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన బార్ విధానం 202528 లో భాగంగా అనకాపల్లి జీవీఎంసీ, నర్సీపట్నం, ఎలమంచిలి మునిసిపాలిటిల పరిధిలో నోటిపై చేసిన బార్, రెస్టారెంట్ ఏర్పాటుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ఈనెల 26 నుండి 29 వరకు పొడిగించడం జరిగిందని అన్నారు. ఆసక్తి గల దరఖాస్తు దారులు 5 లక్షల రూపాయలు నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుము, 10 వేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి నిర్ణియత గడువు లోగా తమ దరఖాస్తును ఆన్ లైన్లో గాని, ఆఫ్లైన్లో గాని లేదా హైబ్రిడ్ విధానం ద్వారా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజు ఆఫీసర్, అనకాపల్లి వారి కార్యాలయం లో సమర్పించడం ద్వారా బార్ రెస్టారెంట్ కేటాయింపు కు సంబందించిన డ్రా లో పాల్గోవాలని కోరారు. దరఖాస్తు సమర్పించుటకు ఈనెల 29 సాయంత్రం 6.00 గంటలని, బార్ ల కేటాయింపు డ్రా ఈనెల 30 ఉదయం 8.00 గంటలని తెలిపారు. బార్ ల కేటాయింపు డ్రా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# రోడ్డెక్కిన తెలుగు తమ్ముళ్లు..

**- రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్సీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు**



**ఎలమంచిలి, ఆగస్టు 26, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తెలుగుదేశం కౌన్సిలర్ కోసం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించారు. మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ గత కొన్ని నెలలుగా మున్సిపాలిటీ నుండి కొక్కిరాపల్లి గ్రామాన్ని వేరు చేసే తీర్మానాన్ని చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోకపోవడంతో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందున రోడ్డుపై బైఠాయించారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పలు చలపతిరావు అక్కడికి చేరుకుని మజ్జి రామకృష్ణ కు మద్దతుగా రోడ్డుమీద బైఠాయించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయకపోతే ఆ గ్రామం ఎలా ముందుకు వెళుతుందంటూ అక్కడ ప్రజలు ఎన్ని అవస్థలు ఎదుర్కొంటున్నారు ఒక్కసారైనా ఎవరైనా ఆలోచించారా అసలు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. మున్సిపల్ కౌన్సిల్లో మీరు ఎందుకు తీర్మానం చేయటం లేదు అంటూ మున్సిపల్ కమిషనర్ను నిలదీశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం అనేది మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు మధ్య జరుగుతుందని తాము దీనిలో ఏమీ చేయలేమని కానీ కొక్కిరపల్లి గ్రామానికి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని దీనికి ప్రణాళిక కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఏది ఏమైనా సమస్యను పరిష్కరించే వరకు కార్యాలయం ముందే బయట ఇస్తానని పప్పులు చలపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ పట్టణ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, మున్సిపల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటారు సాంబ,తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి, దాడి రమేష్, కొక్కిరాపల్లి గ్రామం నుండి యువత పాల్గొన్నారు.

## జోరు వర్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన కౌన్సిలర్ రామకృష్ణ

**ఎలమంచిలి, ఆగస్టు 26, ప్రభాతవార్త**




మున్సిపాలిటీగా అవతరించాలి అంటే కొన్ని గ్రామాలను మున్సి పాలిటీలో కల్పవలసిన పరిస్థితి ఏర్పడింది అప్పటి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఎలమంచిలి పంచాయతీ నుండి మున్సిపాలిటీగా చేయడానికి చుట్టుపక్క గ్రామాలను విలీనం చేస్తూ అప్పటి ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించింది. కానీ ఇప్పటికీ విలీన గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదు కనీసం రోడ్లు కాలువలు కూడా లేని పరిస్థితి నెలకొని ఉంది. ఇలాంటి వరసకే చెందిన కొక్కిరాపల్లి గ్రామం గత నాలుగు సంవత్సరాలుగా కనీసం అభివృద్ధి అంటూ లేదంటూ కౌన్సి లర్ మజ్జి రామకృష్ణ గత కొన్ని నెలలుగా విశేషంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నేడు మున్సిపాలిటీలోనే మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కొక్కరాపల్లి వార్డు అభివృద్ధి చెందలేదు అంటున్నారని ఇప్పటికే 2.50 కోట్లు తో అభివృద్ధి చేశామని సూచించారు. కౌన్సిల్ సమావేశం నుండి మజ్జి రామకృష్ణ బయటికి వచ్చి మున్సిపల్ కార్యాలయం గేటు ముందు రోడ్డుపై బైఠాయించి తన నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ మాట్లాడుతూ కొక్కిరాపల్లి గ్రామం కనీసం అభివృద్ధి అంటూ జరగలేదని ఇప్పటివరకు అలాంటిది ఏమీ నోచుకోలేదని పంచాయతీగా ఉంటే అభివృద్ధి అంటూ జరుగుతాదని అందుకే తాను ముందుకు వచ్చి గ్రామ ప్రజలు కూడా సహకారంతో మున్సిపాలిటీ నుండి వేరుచేసి పంచాయతీగా ప్రకటించేందుకు తీర్మానం చేయాలని మున్సిపాలిటీలో ఎన్నిసార్లు వేడుకున్న ఎవరూ పట్టించుకోవటం లేదని ఎప్పటికైనా అధికారులు మున్సిపల్ చైర్పర్సన్ పిల్ల రామాకుమారి స్పందించి వెంటనే కౌన్సిల్లో తీర్మానం చేయాలని కోరుతున్నాను అన్నారు. కౌన్సిల్లో తీర్మానం చేసే వరకు తాను నిరవధిక దీక్ష చేపట్టానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చొరవ తీసుకుని కొక్కిరాపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీ నుండి వేరుచేసి పంచాయతీగా ప్రకటించాలని కోరారు. మజ్జి రామకృష్ణ కు మద్దతుగా తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, తెలుగుదేశం పార్టీ సెక్రటరీ ఆదారి ఆదిమూర్తి, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి, సుబ్బయ్య నాయుడు , కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన యువత,తదితరులు పాల్గొన్నారు

## ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై అభ్యంతరాలు ఉంటే తెలపండి

**- డి.ఆర్.ఓ. సత్యన్నారాయణ రావు**

**అనకాపల్లి, ఆగష్టు 26, ప్రభాతవార్త**



ఓటరు జాబితా లో మార్పులు చేర్పుల పై అభ్యంతరాలు, పొర పాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణరావు రాజకీయ పార్టీల నేతలుకు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం వారు ఓటరు జాబితా ప్రక్రియ గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించిన సందర్బంగా మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని రాజకీయ పార్టీల నేతల కు డి.ఆర్.ఓ. తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు కొరకు, ఓటురు తొలగింపు కొరకు ఓటురు ఐడికార్డు సవరణాల కొరకు 1354 దరఖాస్తులు వచ్చాయన్నారు వీటి లో 820 ధరకూస్తులు పరిష్కరించామ న్నారు 534 దరఖాస్తులు పరిశీనాలలో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాల ని డి అర్వో రాజకీయ పార్టీల ప్రతినిధుల ను కోరారు. ఓటరు జాబితా లోని మార్పులు చేర్పుల కు సంబంధించిన అభ్యంతరాలు, సమస్యలు ఉంటే తమకు తెలిపాలన్నారు. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు, పరస్పర అనుకూల మైన సలహాలు, సూచనలు అందించేందుకు రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, ఉప తహసీల్దార్ ముజీబ్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాస రావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి గున్న బాబు, బి ఎస్పీ పార్టీ ప్రతినిధులు పి దుర్గ రావు, గంటా సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమలకే పూజలు చేద్దామనే నినాదంతో పట్నంలోని బండారుపేటకు చెందిన యువకులు గ్రామంలో మట్టి వినాయకుని విగ్రహాలను మంగళవారం సాయంత్రం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు ఉన్నారు.

## సకురు ఫౌండేషన్ ద్వారా మూడు వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**చోడవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త**



చోడవరం పంచాయతీ పరిధిలో సకురు ఫౌండేషన్ ద్వారా మూడు వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు సకురు ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ద్వారకా నగర్, కోపరేటివ్ కాలనీ, బానయ్య కోనేరు, కోటవీధి, అన్నవరం, రేవళ్లు, తదితర ప్రాంతాలలో పంపిణీ చేశారు. వినాయక వ్రత కల్ప పుస్తకాలను కూడా పంపిణీ చేశారు ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వివిధ రకాల రంగులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి వినాయక విగ్రహాలు వాడటం వలన నీళ్ల కలుషితమై తద్వారా అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అలాగే జలచరాలు నిర్వీర్యం అయిపోతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. తండ్రి షుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దివంగత సపురుపెంటా రావు ఆశీస్సులతో ఆయన ఆశయాలకు అనుగుణంగా తండ్రికి తగ్గ తనయుడని ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు ఈ కార్యక్రమంలో కందర్ప రమణమూర్తి, కందర్ప సత్యనారాయణమూర్తి, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, ఉపాధ్యాయుల శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, బాలి బోయిన దేవుళ్ళు, ఆకుల ఈశ్వరరావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు మట్టి విగ్రహాల పంపిణీ

**ఎలమంచిలి,ఆగస్టు 26, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట నందు ఈరోజు మట్టి గణపతి విగ్రహాలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వి రమణ ,వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా అందరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలనే పూజించాలని తద్వారా ప్రకృతిని రక్షించిన వాళ్ళము అవుతామని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. వినాయక చవితి పర్వదిన విశిష్టత, సాంప్రదాయాలను గౌరవించడం సంస్కృతిని కాపాడుకోవడం మనందరి కర్తవ్యం అని, విద్యార్థులకు తెలియజేశారు. గణపతి విగ్రహాలు మట్టితో చేసినవి అయితే వాటి వల్ల పర్యావరణానికి హాని జరగదని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసినటువంటి విగ్రహాలు నీటిలో కరగవని,, వాటికి వినియోగించిన రసాయనాలతో కూడిన రంగులు కూడా పర్యావరణానికి హాని కలిగిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి...**

**ఎలమంచిలి, ఆగస్టు 26, ప్రభాతవార్త**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున అంటువ్యాధులు ప్రబలకుండా మున్సిపాలిటీలోని ప్రతి వార్డులోనూ ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సచివాలయ సిబ్బందికి కౌన్సిలర్లకు తెలియజేశారు. ప్రతి వార్డులోనూ కౌన్సిలర్ సచివాలయ ఉద్యోగులు వార్డులో తిరుగుతూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను సభ్యుల ముందు ప్రవేశపెట్టారు అన్నింటికీ ఆమోదం పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఏఈ నానాజీ, ఏఈ గణపతి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటేషన్ అధికారి పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సచివాలయం సిబ్బంది రారా...

**- వారికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సంబంధం లేదా. వైస్ చైర్మన్ గుప్తా..**

**ఎలమంచిలి, ఆగస్టు 26,ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఏ వార్డులో ఏం జరుగుతుంది ప్రజలకు ఏమి చేయాలి అన్నది దాని గురించి పూర్తిస్థాయిలో చర్చించడానికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని ,అలాంటిది ఈ సమావేశానికి వార్డులో ఉండే సచివాలయ సిబ్బంది అడ్మిన్ గాని సెక్రెటరీ గాని ఏ ఒక్కరూ హాజరవు కాకపోవడం ఏమిటి అని వైస్ చైర్మన్ గుప్తా ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు ఉద్దేశించి మాట్లాడుతూ గతంలోనే మీ దృష్టికి తీసుకువచ్చామని ప్రతి మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి సచివాలయ సిబ్బంది సెక్రటరీ హాజరుకావాలని తెలుపమని కానీ ఏ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేదని అన్నారు. ప్రస్తుతం సచివాలయానికి కౌన్సిలర్ వెళ్తే సరి అయిన గౌరవం లభించడం లేదని కనీసం ఎందుకు వచ్చారు అని కూడా అడగడానికి సచివాలయ సిబ్బందికి కాళీ ఉండటం లేదని అన్నారు, ఏ సచివాలయంలో కూడా పూర్తిస్థాయిలో సిబ్బంది ఉండటం లేదని ఏది అడిగినా ఏదో ఒక సాగు చెబుతూ బయటనే ఉంటున్నారని అన్నారు. అసలు సచివాలయ సిబ్బంది సచివాలయంలో ఉండాలా లేదా అన్నది మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు తమకు తెలియజేయాలని అన్నారు. ఇప్పటికైనా రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది హాజరయ్యేటట్లు చర్యలు చేపట్టాలని సూచించారు.

# అక్రమ రవాణా గంజాయిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యం: డిఐజి గోపీనాథ్

**- కసింకోట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ**

**- రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రత్యేక చర్యలు**

**- కశింకోట పోలీస్ సేవలు బేష్ డీఐజీ కితాబు**





**కసింకోట, ఆగస్టు 26, ప్రభాతవార్త**

వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తో కలిసి కసింకోట పోలీస్ స్టేషన్ను సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డీఐజీకి ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కసింకోట ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు పూలమొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన డీఐజీ, పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, దర్యాప్తు విధానాలను సమగ్రంగా పరిశీలించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, మత్తు పదార్థాలు వాడేవారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, వారిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలు తమ బ్యాంకు ఖాతాలు, వ్యక్తిగత వివరాలు సురక్షితంగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసి బ్లాక్ స్పాట్స్ను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కరినంగా అమలు చేయాలని సూచించారు. కేసుల రికవరీ శాతం పెంచాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించి, ప్రతి మహిళకు రక్షణ కల్పించేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామస్థాయి వేదికల ద్వారా నేరాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు చేరవేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. నేరాలు నివారించేందుకు మరియు నేరస్తులను గుర్తించేందుకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి అవి ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి, ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాలను అరికట్టడంలో కృషి చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను స్వయంగా విని, పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్, సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్ అల్లు స్వామినాయుడు, అనకాపల్లి టౌన్ సిఐ టీవీ విజయ కుమార్, రూరల్ సిఐ అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ బాల సూర్యారావు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ ఏఎస్ఐలు రమణమ్మ,మణికుమారి, రైటర్ సూర్యారావు,సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 8/26/2025 11:25 PM Page 1






# అన్నదాత సుఖీభవ సమస్యలను పరిష్కరించండి: కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,ఆగస్టు26, ప్రభాతవార్త

అన్న సుఖీభవ కు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి 22 మండలాల తాహాశీల్దారులు, సర్వేయర్లుతో వీడియో కాన్ఫరెన్సు లో అన్నదాత సుఖీ భవ, భూముల రీసర్వే, మ్యుటేషన్లు, దీపం పథకం గ్యాస్ పంపిణీ, రేషన్ పంపిణీ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే మ్యుటేషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ హక్కు పత్రాలు ఇచ్చిన భూముల లబ్ధిదారుల ఆధార్ సీడింగ్ చేసి అన్నదాత సుఖీ భవ అందేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జలపాతాలు ఉన్న చోట అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పర్యాటకులను జల పాతాల సందర్శనకు అనుమతించ వద్దని స్పష్టం చేసారు. జల



పాతాల ప్రవేశాలను తాత్కాలికంగా మూసి వేయాలని చెప్పారు. వచ్చే నెల 6వ తేదీ నుండి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌ డజాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ సెప్టెంబరు 6వ తేదీ నుండి జిల్లాలో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.98 లక్షల లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. 671 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని వాటిలో 33 ఆఫ్లైన్ షాపులు, 638 ఆన్లైన్ షాపులు ఉన్నాయని చెప్పారు. చౌక ధరల దుకాణాలను రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. బియ్యం పంపిణీ, బియ్యం నాణ్య తలను పరిశీలించాలని స్పష్టం చేసారు. డి ఆర్ డిపోల వద్ద క్యూ ఆర్‌కోడ్ ఉన్న బ్యానరును ఏర్పాటు చేయాలని చెప్పారు. లబ్ధిదా రులు క్యూర్ కోడ్ ను స్కాన్ చేయాలన్నారు. దీపం పథకం 2 లో లబ్ధిదారులకు గ్యాస్‌బండలను ఇంటికి సరఫరా చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డి ఆర్ ఓ కె. పద్మలత, సర్వే సహాయ సంచాలకులు దేవేంద్రుడు, తాహాశీల్దారులు, డిప్యూటీ తాహాశీల్దారులు,సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నేడు సమాజానికి ఒక పెద్ద సవాల్: జిల్లా జడ్జి రాము

పాడేరు, ఆగస్టు 26, ప్రభాతవార్త



బాల్యవివాహాలు నేడు సమాజానికి ఒక పెద్ద సవాల్ గా మారిందని జిల్లా జడ్జి రాము మాట్లాడుతూ పురాతన కాలం నుంచి సాంప్రదాయ సాంస్కృతిక మతపరమైన ఆచారాల్లో భాగంగా ఉండటం వల్ల దీనిని తొందరగా నిర్మూలించలేకపోతున్నాం. ఆయనప్పటికీ ఆధునిక సమాజంలో మనమందరం మారాలి. అయితే నేటి సమాజంలో ఇంకను బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. 2006 బాల్యవివాహాల చట్టం ప్రకారం స్త్రీకి 21 ఏళ్ళ పురుషునికి 24 ఏళ్ళు నిండిన తర్వాత మాత్రమే వివాహము జరిపించాలి. అలా కాదని మేజర్లు కాకుండా వివాహం చేస్తే తల్లిదండ్రులకి శిక్ష పడుతుంది. వివాహం చేసుకున్న బాలబాలికలు ఇరువురు భవిష్యత్తులో అన్ని రకములుగా ఇబ్బందికి గురి అవుతారు. నేటి సమాజంలో మహిళ సాధికారతతో వ్యవహరించాలి. పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు, ఏజెన్సీలో చీపురు రమాదేవి మాట్లాడుతూ చక్కటి జీవనం చక్కటి చదువు చక్కటి ఉద్యోగం రక్షణతో కూడిన సమాజంలో ప్రతి వారము నివసించే విధంగా స్త్రీలకు అటువంటి అవకాశం కల్పించాలి. కాబట్టి బాల్యవివాహాల చట్టానికి సంబంధించి బాల కార్మికుల చట్టానికి సంబంధించి చట్టాన్ని అతిక్రమించిన వారికి చట్ట ప్రకారం శిక్ష ఉంటుందని తెలిపారు. న్యాయవాది ప్రసాద్ నాయుడు, సీడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సన్యాసిరావు, కోఆర్డినేటర్ నాగమణి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కాఫీ రైతులకు గొడుగులు పంపిణీ

డుంబ్రిగుడ రూరల్,ఆగస్టు 26(ప్రభాతవార్త)



మండలంలోని సాగర పంచాయతీ, సాగర గ్రామంలో నేచర్ బయో ఫుడ్ లి వారి ఆధ్వర్యంలో గిరి అమృత రైతు సంఘం ద్వారా 9 గ్రామాల, 300 మంది కాఫీ రైతులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేచర్ బయో ఫుడ్ లి సంస్థ సీనియర్ మేనేజర్ పవిత్ర మోహన్ నాథ్ ఆంధ్రా ఒరిస్సా ప్రాజెక్ట్ మేనేజర్ కొమ్మున శ్రీనివాస్ రావు మరియు సాగర సర్పంచ్ సీతారామ్ ఎంపిటిసి దేవదాస్ ఒరిస్సా మేనేజర్ పూర్ణ చంద్ర డిగ్రీ కాలేజ్ బోటని ప్యాకల్టీ డాక్టర్ మురళి మరియు గిరి అమృత రైతు సంఘం డైరెక్టర్ లు మరియు 300 రైతులు పాల్గొన్నారు.

## యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

- యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం
- స్టాక్ నిల్వలు పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు

చింతపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



రైతులకు నాణ్యమైన ఎరు వులు, పురుగుమందులు, యూరియా లను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్ బాబు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎరువులు, పురుగుమందులు, యూరియా దుకాణాలు, గోదాములను స్థానిక రెవిన్యూ అధికారి మొట్టడం కృష్ణమూర్తి, ఎస్సై వెంకటరమణ, వీఆర్వో వండయ్య లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆ దుకాణాలలో ఉన్న స్టాకు నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న యజమానులతో ఆయన మాట్లాడారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, యూరియా తదితర వ్యవసాయ అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే క్రమంలో ప్రతి ఏటా నాణ్యమైన ఎరువులు అందక నష్టపోతున్నారని, అటువంటి పరిస్థితులు తలెత్తకుండా వ్యాపారులు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, యూరియా లను సకాలంలో విక్రయించి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించి రైతులను నష్టపోయేలా చేస్తే చర్యలు తప్పవన్నారు. నిర్దేశించిన ధరలు కంటే అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, లైసెన్సు రద్దు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణ యజమానులు ఆలీ, రమణమూర్తి, జోగేశ్వరరావు, రాజు, ఇతర వ్యాపారులు కుమారి, నాగు తదితరులు పాల్గొన్నారు.

## మండపానికి ఊరేగింపుగా వినాయకుడు ప్రతిమ

అరకు రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త



అరకు లోయలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అరకు లోయ ప్రధాన రహదారితో పాటు పుర వీధుల్లో కూడా ఈ ఏడాది వినాయక మండపాలను కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే వినాయక వేడుకను ఆయా కమిటీలు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు దీనిలో భాగంగా స్థానిక కొండవీదులో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపం కు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు మంగళవారం సాయంత్రం గణేష్ ప్రతిమను కమిటీ ఒరేగింపుగా తీసుకువెళ్లింది. అరకులోయ ప్రధాన రహదారి మీదగా వినాయకుడి విగ్రహ ప్రతిమ ఊరేగింపు జరిగింది. కాగా వినాయక సందర్భంగా అరకులోయ ప్రధాన రహదారిలో విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు

## అధ్యాపకుల ఖాళీ పోస్టులు భర్తీకి చర్యలు

పాడేరు,ఆగస్ట్ 26,ప్రభాతవార్త

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025=2026 విద్యా సంవత్సరానికి గాను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా ఈ క్రింది సబ్జెక్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖాళీలు వివరాలు: 1. ఎకనామిక్స్, 2.బోటనీ ఖాకీలు ఉన్నాయన్నారు. విద్యార్హతలు సంబంధిత సబ్జెక్టులలో పీజీ పూర్తి చేసి ( సెకండ్ క్లాస్) ఎన్ఈటీ,ఎస్ఇటి,పీ హెచ్ డి పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి స్పష్టం చేసారు. ఈ నెల 30 వ తేదీ లోగా దరఖాస్తులు స్వీకరించ నున్నామనీ, సెప్టెంబర్ 1 వ తేదీన అర్హులైన వారు కళాశాలలో డెమో క్లాసు ఇవ్వవలసి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి పేర్కొన్నారు.

## నకిలీకుల ధ్రువీకరణ పత్రాలను వెంటనే రద్దు చేయాలి

చింతపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



మండలంలోని గొందిపాకల పంచాయతీ, గొందిపాకల గ్రామం, మరియుసమగిరి గ్రామం నుండి అక్రమంగా నకిలీకుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారని వాటిని వెంటనే రద్దు చేయాలని గిరిజన ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు బౌడు గంగరాజు అన్నారు. మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి జ్యోతిష్ణప్రియ, దుమ్ముల అనిత కుమారి, దుమ్ముల మధుబాబు, చింతపల్లి రాంబాబు అనే వారిని గతంలో చింతపల్లి పనిచేసిన తహసిల్దార్ నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారని, తక్షణమే వాటిని రద్దు చేయడంతో పాటు, వాటిని జారీ చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసిల్దార్ జి. ఆనంద్ రావుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింద న్నారు. దుమ్ముల అనే ఇంటి పేరు గిరిజన వాల్మీకి తెగలు లేవన్నారు. గిరిజనేతరులైన నలుగురు రెవెన్యూ అధికారులకు తప్పుదోవ పట్టించి అక్రమంగా గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలను పొందార న్నారు. అడ్డదారిలో కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన నలుగురు వ్యక్తులపై విచారణ జరిపి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలన్నారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం వలన నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలకు స్వస్తి పలకాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు దేపూరు శశి కుమార్, యువిగిరి, లోచలి రామకృష్ణ, గెమ్మెలి మోహన్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ రొబ్బ అశ్వంత్, అన్నవరం మాజీ ఎంపీటీసీ కంఠం నాయుడు,అశోక్ పాల్గొన్నారు.

## 29న విద్యుత్ వినియోగదారులు సమస్యలపై పరిష్కార వేదిక

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త

రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయం వద్ద 29తేదీ ఉదయం 10 గంటలకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని ఇ.ఇ గాబ్రియేలు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు మీకు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అవగాహన సదస్సు వచ్చి అక్కడ విద్యుత్ సమస్యల పరిష్కరానికి చైర్ పర్సన్ బి. సత్యనారాయణ దృష్టికి తేవచ్చునని ఇఇ అన్నారు. టెక్నికల్ మెంబర్స్, మెంబర్ అకౌంట్స్, మెంబర్ ఇండిపెండెంట్ పాల్గొంటారన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించగలరు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రంపచోడవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. గాబ్రియేలు కోరుతున్నారు.

## ఇమ్యూనైజేషన్‌పై ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలి: డా. పావని

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త



గ్రామాల్లో వేసే పెంటా, రోటా ఇమ్యూ నైజేషన్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేయాలని జడ్డంగి పి. హెచ్. సి. వైద్యాధికారిణి డా. పావని వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో మాసాంతరపు ప్రగతిపై వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డా. పావని మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీవ్రంగా కురుస్తున్న వర్షాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనను కల్పించాలన్నారు. ప్రతీ ఇంటి పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రతీ ఇంటా కాచి చల్లార్చిన నీటిని త్రాగేలా చూడాల న్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, హెచ్. వి లు బి. రమణ, నీలాద్రి లక్ష్మి, యం.పి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, ఏ. ఎన్. ఎంలు కె. లక్ష్మి, కుమారి, శేషారత్నం, నూకరత్నం, కొండమ్మ, లీలావతి, మల్లేశ్వరి, కన్నయ్యమ్మ, సుజాత పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి: ఏ.యం.సి చైర్మన్ లక్ష్మణరావు

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త



రైతులు అందరూ తప్పనిసరిగా పంటలను నమోదు చేయించుకోవాలని ఏ.యం.సి చైర్మన్ లోతా లక్ష్మణరావు అన్నారు. మంగళవారం శరభవరం గ్రామంలో సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన ఏ. ఓ చక్రధర్ ఆధ్వర్యంలో రైతు సదస్సు జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ సహాయకులు సంధ్య మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలు కావాల్సినవారు అర్జీలు ఇవ్వాల న్నారు. అన్నదాత సుఖీభవ ఇంకా లబ్ధిపొందని వారి వివరాలను వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఏ.యం.సి చైర్మన్ లక్ష్మణరావు, వి.ఏ.ఏ సంధ్య, పంచాయితీ కార్యదర్శి పైలా శివ, రైతులు పాల్గొన్నారు.

## 30న చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త

ఈనెల 30 తేదీ శనివారం రాజవొమ్మంగి పెట్రోల్ బంకు సమీపంలో జరుగనున్న" చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ " అనే కార్యక్రమానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈసమావేశానికి పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## చైర్మన్ దొన్నుదొర చొరవతో గురుకులాల్లో అదనంగా 19 మంది విద్యార్థులకు ప్రవేశం

అరకు రూరల్, ఆగస్టు 26; ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (బాలికలు) అరకులోయ (బాలికలు) తుమ్మనవలస (బాలురు) గురుకులాల్లో 2025 2026 విద్యా సంవత్సరానికి గాను అదనపు ప్రవేశానికి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకులోయ ఇంచార్జ్ సియ్యారి దొన్నుదొర చొరవ చూపడంతో 19 మంది విద్యార్థులకు అదనంగా ప్రవేశం లభించింది. గిరిజన విద్యార్థుల సంక్షేమానికి మెరుగైన విద్యా అవకాశాలు అందించడానికి ఏర్పాటు చేసిన గురుకులాల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశానికి సీట్లు భర్తీ అయ్యాయి. దీంతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ దొన్నుదొర ను ఆశ్రయించడంతో స్పందించిన ఆయన రాష్ట్ర గురుకులాల కార్యదర్శి ఎం గౌతమి తో ప్రత్యేకంగా మాట్లాడి అదనపు సీట్లు కేటాయింపుకు కృషి చేశారు. దీంతో పాడేరు, అరకులోయ, తుమ్మనవలస గురుకులాల్లో ప్రవేశానికి అదనంగా 19 సీట్లు కేటాయించారు. కాగా 5వ తరగతి లో 8 మంది, 6 వ తరగతిలో 14 మంది, 7వ తరగతిలో 5 గురు అదనపు సీట్లు కోసం దరఖాస్తు చేసుకోగా, వారి లో చైర్మన్ దొన్నుదొర చొరవ తో 19 మంది విద్యార్థుల ప్రవేశానికి అవకాశాలు లభించింది. ఈ మేరకు ఆయా గురుకులాల కు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. గురుకులాలలో అదనపు సీట్లు ప్రవేశానికి చొరవ చూపిన చైర్మన్ దొన్నుదొర కు గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ

పాడేరు, ఆగస్టు 26, ప్రభాతవార్త



పాడేరు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రతి ఇంటిలో తొలి పూజ దైవమైనటువంటి వినాయక చవితి పండగ సందర్భంగా మణికంఠ షాపింగ్ కాంప్లెక్స్ ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్లో 100 మట్టి విగ్రహాలు ప్రజలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్ట గుల్లి సుబ్బారావు చేతుల మీదగా మంగళవారం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరావతి హోటల్ యాజమాన్యం,గణేష్, బాడీ కేర్ జిమ్ యాజమాన్యం కే. రాంబాబు, వర్మ సత్తిబాబు,భూరెడ్డి కొండబాబు, వర్తక సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై విమర్శలు చేయడం సరికాదు

: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, ఆగస్టు 26, ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిపై విమర్శలు చేయడం సరి కాదనిమాజీ మంత్రి,రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఖండించారు.స్థానిక విలేకరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీ అమలు చేస్తూ మహిళకు ఉచిత ప్రయాణం రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమ చేస్తూ ప్రజలు మన్ననలు కూటమి ప్రభుత్వం పొందుతున్న దన్నారు. అలాగే రాష్ట్ర శిశువు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పై వైసీపీ నాయకులు విమర్శించడం సరికాదని, కూటమి ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి ని చూసి ఓర్వలేకె రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి పై విమర్శించడం తగదని అన్నారు. ప్రజలు రాష్ట్రలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కోరే గొప్ప ప్రభుత్వమని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామిపాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలి

- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

హుకుంపేట, ఆగస్టు 26,ప్రభాతవార్త



మండలం భూర్జ,మజ్జివలస పంచాయతీ పరిధిలలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం అనుమతులను తక్షణమే నిలిపివేయాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బాధిత ప్రజలతో కలిసి స్థానిక రెవెన్యూ తహసిల్దార్ వారికి మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి క్రిష్ణరావు మాట్లాడుతూ ఆదివాసీల ప్రత్యేక హక్కులు చట్టాలను తుంగలో తొక్కి,షెడ్యూల్ ప్రాంత భూములను ప్రభుత్వం అదానికి కట్టబెట్టాలని చూస్తోందన్నారు.అందుకు గిరిజన సంఘం చూస్తూ ఊరుకోదన్నారు బాధిత ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళనలు కార్య క్రమాలు చేపడతామన్నారు.అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ అనుమతులను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వం రేపు 28న నిర్వహించే గ్రామసభను బాధిత ప్రజలు వెతిరేకిస్తున్నారని తెలియజేశారు. గ్రామసభను అడ్డుకుంటామని హెచ్చరించారు.అనంతరం పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గావెలి మెమొరాండం అందజేసారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ హరిబాబు, సర్పంచ్ పంగి మొత్తి వైస్ ప్రెసిడెంట్ సాంబే లక్ష్మీ కృష్ణంరాజు సురేష్ పరశురామ్ గిరిజన సంఘం నాయకులు కృష్ణమూర్తి మరియు బాధిత ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు .

## బదిలీపై వెళ్లిన సహోపాధ్యాయులకు ఘన సన్మానం

చింతపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



మండలంలోని చౌడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యా ప్రగతికి పూర్వ ఉపాధ్యాయుల కృషి ఎంతో అభినందనీయమని స్థానిక గ్రేడ్ 2 ప్రధాన ఉపాధ్యాయులు నమ్మి సూర్యనారాయణ అన్నారు. మంగళవారం పాఠశాల నుంచి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన సీనియర్ ఉపాధ్యాయులకు, సీనియర్ ఉపాధ్యాయుడు ఏ .రాజ్ కుమార్ అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తొలిత బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సహోపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలను ఎంపీ యూపీ స్థాయి నుంచి ఉన్నత పాఠశాల స్థాయి వరకు పెంచడానికి పూర్వ ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవ, కృషి ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషించారు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమే అయినప్పటికీ, ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నడూ మర్చిపోలేరు అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే మొదటగా సంతోషించేది ఉపాధ్యాయులేనని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బోధనలను శ్రద్ధగా విని నేర్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన సీనియర్ ఉపాధ్యాయులు కుడుముల కాంతారావు, కిముడు దామోదర్, గుడివాడ శ్రీనివాస్, రొబ్బ వెంకట రమణమ్మ, ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ఎం సరమండ బాలగంగాధర తిలక్, పాఠశాల చైర్మన్ కొర్ర మధు, వైస్ చైర్మన్ కూడా హిమజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూరియాపై పి.ఓ తనిఖీలు..

- ఎరువులు అధికదరలకు విక్రయిస్తే లైసెన్సు రద్దు..

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త



యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు" అంటూ వార్తలో వచ్చిన ప్రత్యేక వార్తకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే జిల్లాస్థాయిలో అధికారులతో సమీక్ష లను నిర్వహించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల గ్రోమోర్ ఎరువులు షాపును రంపచోడవరం ఐ.టి.డిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం ఆకస్మికంగా తనిఖీలను చేశారు. యూరియా స్థాకుపై గ్రోమోర్ స్టోర్ మేనేజర్ చంద్రశేఖర్ అడగటం జరిగింది. యూరియా నిల్వ ఉండేలా చూసుకోవాలని పి. ఓ సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే షాపు లైసెన్సు రద్దు చేస్తామని పి ఓ హెచ్చరించారు. వాస్తవానికి జిల్లా విభజనలో భాగంగా అల్లూరిజిల్లాకు ఎరువులు కేటాయింపులో తగ్గింపు జరుగుతుందని తెలిసింది. యూరియా, ఎరువులు తగ్గింపుపై జిల్లాకలెక్టర్ దినేష్ కుమార్ కమీషనర్ తో మాట్లాడినట్లు సమాచారం. జిల్లా విభజనతో అల్లూరిజిల్లాలో ప్రవేటు ఎరువులు డీలర్లకు యూరియా ఇవ్వలేదు. ఒక్క రాజవొమ్మంగి మండలంలో 6,300 ఎకరాల్లో వరి నాట్లకు 2,500 ఎకరాల్లో మాత్రమే జరిగింది. వర్షాలు వరినాట్లకు అనుకూలంగా పడుతున్నాయి. సాగుకు ముందు దమ్ములో యూరియా 4, 000 ఎకరాలకు అవసరం. ఇప్పటికే మండలంలో రాజవొమ్మంగి, జడ్డంగి, కొమరాపురం రైతు భరోసా కేంద్రాలకు 60 టన్నులు యూరియా కావాలని 15 రోజులు క్రితం ప్రతిపాదనను పంపామని ఏ. ఓ చక్రధర్ అన్నారు. యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈకార్యక్రమంలో పి. ఓ కట్టా సింహాచలం, తహసీల్దార్ ఏ. సత్యనారాయణ, ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, ఏ. ఓ చక్రధర్, సి. ఐ గౌరీశంకర్, ఎస్. ఐ నరసింహామూర్తి, వీఆర్వో సూర్యాకాంతం పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను పి. ఓ తనిఖీ

రాజవొమ్మంగి, ఆగస్టు 26, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలను మంగళవారం మధ్యాహ్నం రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్టు ఆఫీసర్ కట్టా సింహాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిరిజన విద్యార్థినుల ఆరోగ్యం, భోజన సౌకర్యం, నిద్రించడా నికి మంచం, నేలపైనా అని అడిగి తెలుసుకొన్నారు. ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజు పక్కాగా మెనూ అమలు చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ప్రతి నెల నిత్యావసర సరుకులు, కోడి మాంసం, గుడ్లు, పాలు, కూరగాయలను వెండర్లు ఏ విధముగా సరఫరాపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో పి. ఓ సింహాచలం, ప్రిన్సిపాల్ సత్యవేణి, తహసీల్దార్ ఏ. సత్యనారాయణ, ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు, సి. ఐ గౌరీశంకర్, ఎస్. ఐ నరసింహామూర్తి, ఉపాధ్యాయులు అడపా వీరబాబు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు బయో స్టాడ్ సంస్థ ఆర్థిక చేయూత



గరివిడి ఆగస్టు,26 ప్రభాతవార్త

మండలంలోని కోనూరు ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పదవ తరగతికి చెందిన పది మంది ప్రతిభ గల విద్యార్థులకు బయో స్టాడ్ ఇండియా లిమిటెడ్ సంస్థ యాజ మాన్యం 25 వేల రూపాయలు ఆర్థిక చేయూత నందించింది. ఒక్కో విద్యార్థికి 2500 రూపాయలు అందించి సంస్థ తమ దాతృత్వాన్ని చాటుకుంది. పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూర్తి నిర్వహించిన సమావేశంలో సంస్థ మెనేజర్ రెడ్డి రాంబాబు ప్రతిభ గల విద్యార్థులను ఈ ప్రోత్సాహాన్ని అందించి విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కాంక్షించారు.ప్రతిభ గల విద్యార్థుల ను ప్రోత్సహించేందుకు తమ సంస్థ ప్రతీ ఏటా కొంత మంది విద్యార్థుల కు ఆర్థిక చేయూత నిస్తుందని ఆయన అన్నారు. గ్రామీణ విద్యార్థుల కు ఇటువంటి సాయం అందివ్వడం పట్ల గ్రామస్తులు సంస్థ ప్రతినిధులకు అభినందించారు. కార్యక్రమంలో కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు రమణ మూర్తి,హెచ్ ఎం.మూర్తి,సంస్థ ప్రతినిధులు శ్యామ్,మీసాల రాము, లక్ష్మీ నారాయణ, వై.రమణ,ఆర్.రమణ,సన్యాసప్పడు పాల్గొన్నారు.

## అధికార పార్టీ గగ్గోలు పెడుతున్న అధికారులకు పట్టదా?..చీపురుపల్లిలో ఇష్టారాజ్యంగా సిండికేట్ దందా

చీపురుపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



బెల్టు షాపులను నియంత్రిస్తాం.. నాణ్యమైన బ్రాండ్లను అందిస్తాం. అంటూ ఎన్నికలకు ముందు ఒక దంపుడు ఉపన్యాసాలు చేసిన పాలకులారా చీపురుపల్లి ల జరుగుతున్న సిండికేట్ దందా పైన ఎందుకు నోరు మెదపడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కూటమి పాలకులలో భాగమైన జనసేన పార్టీ నాయకులు చీపురుపల్లిలో జరుగుతున్న సిండికేట్ మద్యం వ్యాపారం దందా పైన జిల్లా అధికారులకు సైతం ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ కనీస స్పందన లేకపోవడం హాస్యస్ పదమంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా బెల్టు షాపులకు గ్రామాల వారీగా మందును సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మద్యం సిండికేట్ వ్యాపారుల పైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరును దుయ్యబడుతున్నారు. మద్యం సిండికేట్ వ్యాపారుల ప్రత్యేక ముద్రతో చీప్ లిక్కర్ను యధావిధిగా సరఫరా చేస్తూ లక్ష రూపాయలు దోచుకుంటున్న సిండికేట్ వ్యాపారులు పనితీరుని పలువురు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గం పాలకులారా ఇప్పటికైనా చీపురుపల్లి జరుగుతున్న సిండికేట్ దందా పైన దృష్టి సారించి అక్రమ సిండికేట్ వ్యాపార దందా పైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎరువుల కోసం రైతుల నిరీక్షణ



మెరకముడిదాం,ఆగస్టు 26 ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లి, కొండలావేరు ఆర్.బి.కె.ల్లో యూరి యా కోసం రైతులు పడిగాపులు కాసారు. కొండలావేరు గ్రామ పంచాయతీలో ఒక్క కొండలావేరు గ్రామానికి మాత్రమే యూరి యా సరి పడడంతో బాడాం, భగీరథపురం గ్రామస్థులు పడిగాపులు కాసి వెనుదిరిగారు. గరుగుబిల్లిలో ఎరువుల కోసం తోపులాట జరిగింది. ఒక్క ఈ గ్రామాల్లోనే కాకుండా మండలంలో ప్రతీ ఆర్.బి.కె.లోనూ ఇదే పరిస్థితి. ఎరువులు అరకొరగా రావడంతో వ్యవసాయశాఖ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. రేపో, మాపో వస్తాయి అని రైతులను సర్ది చెప్పి పంపించడం జరుగుతుంది. యికనైన తక్షణమే యూరియా అందించాల్సిందిగా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

గరివిడి ఆగస్టు,26 ప్రభాతవార్త



స్థానిక పెట్రోల్ బంకుకి సమీపంలో దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 400 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షుడు వాండ్రంగి వెంకటేష్,కార్యదర్శి నాగమణి నేతృత్వంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్లు పాల్గొని వినాయక ప్రతిమలు భక్తులకు పంపిణీ చేశారు. మట్టి వినాయకుని పూజించి పర్యా వరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా బలరాం అన్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తూట శ్రీను, దుక్క రామకృష్ణ,జి సత్తిరాజు,శీరపు శ్రీను, కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్,ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్,శిష్ట కరణ సంఘ నాయకులు ప్రభాత్ కుమార్, కొట్టు రామకృష్ణ, జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లపై రోజు రోజుకీ పెరుగుతున్న పని భారం



లక్కవరపుకోటఆగస్టు,26 ప్రభాతవార్త

రాష్ట్రములోప్రభుత్వ సచివాలయాలలో వెల్ఫేర్ అసిస్టెంట్లు గా పని చేస్తున్న వారికి రోజు రోజు కీ పని భారం పెరిగి పోతుంది అని ఎ పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టినా దాని పర్యవేక్షణ భారం ప్రజలకు చేరవేసే బాధ్యత పూర్తి గా వెల్ఫేర్ ల పై ప్రభుత్వం జిల్లా అధికారులు అప్పగిస్తూ అన్నిటికి తామే బాద్యులము అన్నట్టు మా పరిస్థితి ఉందని పెన్షన్ పంచె బాధ్యత పథకాల సర్వే బాధ్యత లే కాకుండా కొన్ని చోట్ల భి ఎల్ వో ల బాధ్యత ఇలా చెప్పు కుంటూ పోతే సచివాలయంలో ఇంకెవరు లేరు తామొక్కరమే వున్నాము అనేలా అన్ని పనులు తమకే అప్పగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కూడా తమకే అప్పగిస్తూ అన్ని పనులు చేయిస్తు ఒత్తిడికీ గురి చేస్తున్నారని ఎ డిపార్ట్మెంట్ పని అయినా పథకం అయినా డేటా అయినా అన్నీ తమనే అడుగుతూ అన్నీ తమ చేత చేయిస్తున్నారని ఇలా ఎందుకు మాకే అన్ని పనులు అని సంబందించిన అధికారులని అడిగినా ఇది జిల్లా అధికారుల ఆర్డర్ అని తప్పదు చెయ్యాలి అని మండల స్థాయి అధికారులు అంటున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## అసత్య ఆరోపణలపై మంత్రి సంధ్యారాణి ఆగ్రహం

సాలూరు ఆగస్ట్ 26 ప్రభాతవార్త

రాజకీయపరంగా నాగురించి మాట్లాడండి కానీ నాకుటుంబం గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదని రాష్ట్ర గిరిజనశాఖ మంత్రి సంధ్యారాణి ఫైరయ్యారు. మంగళవారం ఉదయం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈమధ్య తనపై పనిగట్టుకొని ఆరోపణలు చేస్తూ పలు చానళ్లలో చూపెట్టిన అసత్య ఆరోపణలు అలాగే పేపర్లో రాతలు గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడు తనకుమార్తె పుట్టినరోజు విజయవాడలో సరదాగా జరుపుకుంటే తిరుపతి కొండపై కాటేజీలో చిందులు వేసినట్లు తప్పుడు కథనాలు ప్రసారం చేశారని క్లారిటీ ఇచ్చారు. నేను దానిపై పోలీస్ కేసుపెడితే నాకాళ్ళ దగ్గరకు వచ్చి తప్పైపోయింది క్షమించండి అని పేపర్ లో ఖండన రాశారన్నారు. ఇప్పుడు తనకుమార్తె పైన అలాగే తన శాఖలో ఉన్న అవినీతి అధికారి ఏసీబీకి దొరికితే తనపై సైతో జగన్ అనుబంధ ఛానల్ ప్రసారం చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాబట్టి ఏ ఛానల్ ఏ పేపర్లో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారో వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిపై ఖచ్చితంగా పరువునష్టం దావా వేస్తానని ఇంకా జాతీయ ఎస్టీ,ఎస్సీ కమీషన్ దృష్టికి తీసుకెళ్ళి కంప్లైంట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు.

## ఈప్రయాణం ప్రమాదకరం

### అయినా చదువు కోసం వెళ్ళాల్సిందే గిరిజన బిడ్డల పాట్లు...

శృంగవరపుకోట,ఆగస్టు26,ప్రభాతవార్త



మేము కొండ ప్రాంతాల్లో ఉన్న గిరిజన బిడ్డలం.చదువుల కోసం కొండలు, వాగులు,రాళ్ళు ,రొంకలు ఎలాంటి కష్టాలు ఎదురైనా వాటిని ఎదుర్కోక తప్పదు, వెళ్ళక తప్పదు.అలాంటి కష్టాన్నే అప్పుడు ఇప్పుడు కూడా గిరిజన బిడ్డలు ఎదుర్కొంటున్నారు.మండలంలోని మూల బొడ్డవర గిరిజన పంచాయతీ కొండ ప్రాంతంలో ఉన్న గాదెల్లోవ గిరిజన గ్రామం నుండి పలువురు గిరిజన బిడ్డలు చదువు కోసం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న మెట్టపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రోజూ వెళ్ళాల్సి ఉంది.రోడ్డుపై తేలియాడుతున్న పెద్ద పెద్ద రాళ్ళపై నడుస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటూ గిరిజన బిడ్డలు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది.ఇక వర్షాకాలంలో అయితే వెలుతున్న రోడ్డు మార్గ మధ్యలో పెద్ద గెడ్డ వాగు ప్రవహిస్తూ ఉంటుంది.దీంతో గెడ్డ వాగును దాటుకుని గిరిజన బిడ్డలు పాఠశాలకు వెళ్ళాల్సి ఉంది.గెడ్డ వాగుపై ఇటు అటు పెద్ద ఇనుప స్తంభాలను ఏర్పాటు చేసి గిరిజన బిడ్డలు తమ తమ కుటుంబ సభ్యులు వాగును దాటిస్తూ పాఠశాలకు వర్షాలు పడిన సమయంలో ఇలానే పంపిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్రయాణం ప్రమాదకరమైనా చదువు కోసం తప్పడం లేదంటే మరి.ఇది గిరిజన ప్రాంతాల గిరిజన కుటుంబాల దుస్థితి.పక్కగా రోడ్డు నిర్మాణం జరిగితే గాని అంతవరకు గిరిజన ప్రాంతాల ప్రజలకు ఈనరకం తప్పదు.

## పిల్లలకు సృజనాత్మక పోటీలు



నెల్లిమర్ల,ఆగస్టు 26, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం సృజనాత్మక పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలచే మట్టివినాయకుని ప్రతిమలను తయారు చేయించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక తెలివి తేటలను,వారిలో సమైక్యతా భావం పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యం అని ప్రధానోపాధ్యాయిని కామేశ్వరి అన్నారు. ఈ పోటీల్లో తరగతుల వారిగా విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులకు గణిత ఉపాధ్యాయుడు శివకు బంగారయ్య ఆర్థిక సహకారం అందించారు.

## లాత్విక ను అభినందించిన సరస్వతీ విద్యానికేతన్...

కురుపాం, ఆగస్టు26 ప్రభాతవార్త



కురుపాంకి చెందిన కాదా లాత్విక మొదటి ప్రయత్నంలో నీట్ లోతిత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ మెడికల్ సీటు గుంటూరు కాటూరి మెడికల్ కాలేజీలో పొందారు. మంగళవారం ఈ సందర్భంగా తమ పాఠశాల పూర్వ విద్యార్థిని కాదా. లాత్విక ను సరస్వతి విద్యానికేతన్ యాజమాన్యం దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. విద్యార్థులు చిన్న తనం నుంచి ఉత్తమ లక్ష్యం నిర్దేశించుకొని ప్రయోజకులు కావాలని, లాత్విక ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులు కు సూచించారు. తమ పాఠశాల లో చదివిన ఉత్తమ పూర్వ విద్యార్థులు గురించి విద్యార్థులు కు తెలిపారు.కరస్పాండెంట్ ఎన్.శ్రీనివాస్ ,వి.శ్రీనివాస్ ,ప్రిన్సిపాల్ కె.శ్రీ రామ మూర్తి నాయుడు ,ఉపాధ్యాయులు, జర్నలిస్ట్ చంద్ర మౌళి పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను వినియోగించండి పర్యావర్ణన్ని కాపాడండి

### రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు



బొబ్బిలి, ఆగస్టు,26 ప్రభాతవార్త

వినాయక చవితి పండుగ రోజున మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి నీరుకాలుష్యం కాకుండా తోడ్పాటునందించాలని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు వి శ్రీ హరి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రామభద్రపురం నందు సాలూరు వెళ్లే బస్సులు ఆగు కూడలిలో 250 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. జె సి రాజు మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన, రంగులను అద్దిన విగ్రహాలు ,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం వల్ల నీటి కాలుష్యం, పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటున్నదని అన్నారు. తద్వారా జల చరరాశులు చనిపోతున్నాయనిఅన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయ్యే విగ్రహాలు నీటిలో కరగక పోవటం,రసాయనాలు నీటిలో కలవటం, నీరు కలుషితం కావటం ఆ నీటిని తాగిన పశువులు, మనుషులు అనారోగ్యంతోతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు.వీటిని దృష్టిలో పెట్టుకొని రోటరీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు వినియోగించాల్సినదిగా కోరుతూ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం రోటరీ సంస్థ 5 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేసిందన్నారు.రంగు రంగుల విగ్రహాలు పర్యావరణానికి హాని చేస్తాయని వాటి జోలికి వెళ్లకుండా మట్టి ప్రతిమలను వాడుకోవాలని కోరారు.అనంతరం ఉచితంగా ప్రజలకు విగ్రహాలను పంపిణీ చేశారు ప్రజలు పాల్గొన్నారు.

## పి.4ల గురించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి ఎమ్. కిరణ్ కుమార్



రామభద్రపురం, ఆగస్టు,26 ప్రభాతవార్త

డిడిఓ, డిఎల్పిఓ దుప్పలపూడి బూసాయి వలస రామభద్రపురం 3 సచివాలయం లును విజిట్ చేయుట జరిగింది. సచివాలయంలో జరుగు సర్వేలు.. వర్క్ ఫ్రొం హెూమ్.. పి.4..లు గురించి.... సర్వీస్లు గురించి సిబ్బంది సమయపాలన..గురించి రివ్యూ చేసియున్నారు. స్వామిత్వ సర్వే.. (ఇంటి యజమానులుకు.. హక్కు పత్రాలు.. యిచ్చుట గురించి)గ్రౌండ్ ట్రూథింగ్ వేక్టోరీజషన్ పనులు.. దుప్పలపూడి.. నరసాపురం.. ముచ్చర్లవలస. చింతల వలస గ్రామం లో స్పీడప్ చేయుట గురించి సర్వే టీం లుకు ఆదేశాలు జారీ చేసియున్నారు. వర్షాలు.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. శానిటేషన్, త్రాగు నీరు నిర్వహణ పనులు రెగ్యులర్ గా నిర్వహించ వలసినదిగా పంచాయతీ కార్యదర్శులకి ఆదేశాలు జారీ చేసియున్నారు.

## మట్టి గణపతిని పూజించండి : సీఐ జి.ఏ.వి రమణ

గజపతినగరం, ఆగస్టు 26, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ వినాయక చవితి పర్వ దినాన మట్టి గణపతిని పూజించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన మట్టి గణపతి ప్రతిమలను సీఐ రమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారుచేసిన గణపతి ప్రతిమల వల్ల పర్యావరణనికి ముప్పు వాటిల్లుతుందన్నారు. నిమజ్జన సమయంలో చెరువులు, నదులు కలుషితం అవుతాయి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్పై కే.కిరణ్ కుమార్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## టీడీపీ విధివిధానాలు ప్రపంచంలో ఏపార్టీకి లేవు-ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట,ఆగస్టు26, ప్రభాతవార్త

టీడీపీ పార్టీకి ఉన్న క్రమశిక్షణ విధివిధానాలు ప్రపంచంలో ఏపార్టీకి లేవని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం విశాఖలోని టీడీపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విశాఖపట్నం పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని ప్రసంగించారు.పార్టీ అధిష్ఠానం ఆదేశాలు మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి,శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కురుపూడి సత్తిబాబులు(త్రిసభ్య కమిటీ సభ్యులు) పాల్గొని విశాఖ పార్లమెం టరీ అధ్యక్షుడు ఎంపికపై చర్చించినట్లు తెలుస్తుంది.ఈసందర్భంగా అధ్యక్షుడు ఎంపికపై పార్టీ నాయకుల అభిప్రాయాలను త్రిసభ్య కమిటీ సభ్యులు సేకరించినట్లు తెలుస్తుంది. ఈమేరకు ఎమ్మెల్యే కోళ్ల నుంచి కూడా అధ్యక్షుడు ఎంపికపై అభిప్రాయం సేకరించినట్లు సమాచారం. టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్,విశాఖ ఎంపీ ఎం.శ్రీ భరత్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన గణేష్ మండపం ప్రారంభోత్సవం : మాజీ డిసీం

సాలూరు ఆగస్ట్ 26 ప్రభాతవార్త



సాలూరు బంగారమ్మ కాలనీలో కొత్తగా నిర్మించిన వినాయక మండపం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక. రాజన్నదొర పాల్గొన్నారు. మంగళవారం ఉదయం అక్కడకు చేరుకున్న మాజీ డిప్యూటీ సీఎంకు స్థానికులు సాదరంగా ఆహ్వానంపలికారు. ఈ సందర్భంగా ఆ మండపంలో వినాయకపూజ నిర్వహించగా రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కాలనీ వాసులు మాజీ డిప్యూటీ సీఎంను దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు.గణేష్ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అలాగే వినాయక చవితి ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని రాజన్నదొర కోరారు.వైసిపి టౌన్ ప్రెసిడెంట్ అప్పల నాయుడు,గిరిరఘు, రాపాక.మాధవరావు,బాలి. వెకటేష్,రాంబాయి ఇంకా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దు



భోగాపురం, ఆగస్ట్ 26 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఎంపీడీవో గాయత్రి సూచించారు. మంగళవారం మండలంలోని ముక్కాం సముద్రతీర ప్రాంతంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండడం వలన తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో మత్స్యకారులు ఒక జాగ్రత్త తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి :పశువైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, ఆగస్టు26, ప్రభాతవార్త



అల్ప పీడనం ప్రభావంతో మండలంలో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు రైతులంతా వారి పశువుల సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి కోరారు. పశువుల కోసం ఎత్తైన ప్రదేశాలలో సురక్షితమైన షెల్టర్లను ఏర్పాటు చేసి, మేత, నీరు అందుబాటులో ఉంచుకోవాలి. వరదలు వచ్చినప్పుడు, పశువులను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలి. అలాగే మేత కోసం మేకలు, గొర్రెలను వరద ప్రభావిత ప్రాంతాలైన వాగులు, నదీ తీరప్రాంతాలకు తీసుకుని వెళ్లకూడదని సూచించారు. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు పశువులను చెట్ల క్రింద కాకుండా సురక్షితమైన షెడ్లలో ఉంచాలని కోరారు.పశువులతో పాటు రైతులు, కూలీలు, ఉరుములు, మెరుపులు వచ్చేటప్పుడు చెట్ల క్రింద ఆశ్రయం పొందకూడదన్నారు. రైతులు, గొర్రెల, మేకల కాపరుల దగ్గర ఉన్న మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి వాటిని దూరంగా ఉంచాలి. విద్యుత్ స్తంభాలు, తీగలకు ,నీటి వనరులకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశువులను గుంపులుగా కాకుండా విడివిడిగా ఉంచడం మంచిదని, అనుకోని పరిస్థితుల్లో పిడుగుపాటుకు గురైనట్లయితే వెంటనే పశు వైద్యుని సహాయం తీసుకోవాలని ఆమె సూచించారు.

## పాములవలసలో స్మార్ట్ కార్డుల పంపిణీ



తెర్లాం, ఆగస్టు 26, ప్రభాతవార్త

మండలంలో అన్ని గ్రామాలను స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం పాముల వలస గ్రామంలో తెలుగుదేశం రాష్ట్ర యువత కార్యనిర్వాహక కార్యదర్శి అమరపు సురేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డుల పంపిణీ విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సచివాలయ ఉద్యోగిని మణికుమారి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. మొత్తం 2 70 కార్డులు గాను స్మార్ట్ కార్డులను ఆయా లబ్ధిదారులకు అందించి వారికి వాటి ప్రయోజనాలు పైన సవివరంగా అందించారు. అదేవిధంగా మాదం పట్ల వలస గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తేజస్విని పంపిణీ చేసి లబ్ధిదారులకు పలు రకాల సూచనలు అందించారు. ఒక ప్రక్క వర్షం పడుతున్నప్పటికీ సంబంధిత ఉద్యోగిని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం విశేషం. అదే విధంగా మండలంలో అన్ని గ్రామాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ జయప్రదం చేసేందు కు సచివాలయం ఉద్యోగులు ముమ్మరంగా కసరత్తు ప్రారంభించారు.

## నాసిరకం విద్యుత్తు పనులు. ప్రాణాలు పోతే బాధ్యులెవరు

చీపురుపల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త



ప్రభుత్వము నిర్దేశించిన వస్తువులు వేరు.. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వాడుతున్న వేరొక వస్తువులు.. నాశరకం వస్తువులు వాడడం కారణంగా వసతి గృహంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోతే దానికి బాధ్యులు ఎవరంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.. చీపురుపల్లి పట్టణంలోని విజయ కాలనీ వద్ద సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహానికి సంబంధించి విద్యుత్ మరమ్మత్తుల పనులను టెండర్ ప్రక్రియ ద్వారా నిర్వాహకులకు అప్పచెప్పారు. ఈ క్రమంలో టెండర్లో పేర్కొన్న విద్యుత్ పరికరాలకి బదులు నాసిరకం పరికరాలను విద్యుత్ వైరింగ్ కోసం ఉపయోగించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైరింగ్ లను కన్సీల్డ్ వైరింగ్ ద్వారా గోడ లోపల పట్ల ఏర్పాటు చేయవలసింది పోయి సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా గోడల బయటకి వైరింగ్ చేస్తూ విద్యుత్ పనులను నామక వాస్తేగా ముగిస్తున్నారు. గోడల బయట విద్యుత్ వైరింగ్ చేయడం వలన భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరిగి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిస్తే బాధ్యులు ఎవరంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. నాశరకం విద్యుత్ పరికరాలు వాడకం కారణంగా భవిష్యత్తులో తమ వసతి గృహ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం వాటిల్లితే ఎవరూ బాధ్యత వహిస్తారు అంటూ వసతి గృహ నిర్వాహకులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులకు వివరణ కోరుటకు ప్రయత్నించగా అందుబాటులో లేరు

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## అరుకు పార్లమెంట్ను రెండు జిల్లాలుగా విభజించండి

కొమరాడ,ఆగస్టు 26 ప్రభాతవార్త

భౌగోళికంగా అరుకు పార్లమెంట్ విస్తరణం ఎక్కువగా ఉన్న కారణంగా పార్వతీపురం మన్యం జిల్లా కు ఒక అధ్యక్ష పదవి అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఒక అధ్యక్షత పదవిని ఏర్పాటు చేయాలని కొమరాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ ఉదయ శేఖర్ పాత్రుడు కోరారు ఈ మేరకు విశాఖపట్నంలో సోమవారం జరిగిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్నిక కు హాజరైన పార్టీ పరిశీలకులు విజయనగరం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు 7 నియోజకవర్గాలు ఉన్న అరకు పార్లమెంటులో పార్వతీపురం మన్యం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయని కావున పార్వతీపురం మన్యం జిల్లాకు ఒక అధ్యక్ష పదవిని పార్టీ కేటాయించేలా చూడాలని కోరారు ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిజెపి జనసేన సిపిఐ సిపిఎం పార్టీలు పార్వతీపురం జిల్లా కు జిల్లా అధ్యక్షులు నియామకాలు చేశారని పార్టీ పెద్దలు ఆలోచించి పార్వతీపురం మన్యం జిల్లాకు పార్టీ అధ్యక్ష స్థానాన్ని కేటాయించాలని కోరినట్లు ఆయన తెలిపారు అలాగే అల్లూరి సీతారామరాజు ఏ ఎస్ ఆర్ జిల్లా కు ఒక అధ్యక్ష పదవిని కేటాయిస్తే పార్టీ కార్యకర్తలకు జిల్లా అధ్యక్షులు అందుబాటులో ఉండి వారి సమస్యలను పార్టీ అధ్యక్షునితో చెప్పుకునేందుకు వీలు ఉంటుందని అన్నారు.

## ఎరువులు దుకాణాలను తనిఖీ చేసిన మండల అధికారుల బృందం

గరివిడి ఆగస్టు,26 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల పలు ఎరువుల దుకాణాలను మండల అధికారుల బృందం మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారి,పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎన్.దామోదర రావు, తహసీల్దార్ చింత బంగార్రాజు, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారు పక్కి ప్రసాద రావు,ఎస్ ఐ. బి.లోకేశ్వర రావు లు తనిఖీ చేసి,ఎరువులు అధిక ధరలకు అమ్మకూడదని సూచించారు. అలాగే కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువుల కొరత ఏర్పడిందన్న పరిస్థితుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు అధికారులు బృందం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాగా ఎరువుల దుకాణాల్లో ఎటువంటి నిల్వలు లేవని అధికారులు పరిశీలనలో వెల్లడైంది.

## టిడిపి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ



గజపతినగరం, ఆగస్టు 26 (ప్రభాతవార్త)

స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి చేతుల మీదగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో మట్టి వినాయక విగ్రహాలను అన్ని మండలాల్లో పంపిణీ చేస్తున్నాం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలను వాడాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైకుంఠం ప్రదీప్ కుమార్, గొర్లె బంగారు నాయుడు, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు. హర్షవర్ధన హైస్కూల్లో అలాగే స్థానిక హర్షవర్ధన హైస్కూల్లో స్కూల్ యాజమాన్యం విద్యార్థులందరికీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ వి. వి. ప్రదీప్ కుమార్, డైరెక్టర్ మైథిలి ప్రియాంక, ఉపాధ్యాయులు పాల్గున్నారు.

## చినగుడిపాలలో స్మార్ట్ కార్డుల పంపిణీ

వేపాడ, ఆగస్టు26 ప్రభాతవార్త



మండలంలోని చినగుడిపాల గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బోజంకి రామనాయుడు మాట్లాడుతూ గ్రామస్తులంతా ఈ స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు సులభంగా పొందవచ్చని, వీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు మాజీ సర్పంచ్ ఎస్ బి జనాదేవ్, పాల సంఘం అధ్యక్షులు కోట అప్పలనాయుడు,మాజీ పాల సంఘం అధ్యక్షులు వి రామకృష్ణ, వి నాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో వ్యాధులను గుర్తించాలి

### వ్యాధి నిర్ధారణ పక్కాగా ఉండాలి: ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్

కొమరాడ,ఆగస్టు26, ప్రభాతవార్త

వ్యాధులను సకాలంలో నిర్ధారణ చేయాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. కొమరాడ మండలంలో కోటిపాం, గంగరేగువలస గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. కోటిపాంలో నిర్వహించిన సంచార చికిత్సా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. రోగులకు చేపట్టిన ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు రికార్డులో పరిశీలించారు.రోగులు తెలిపిన ప్రతీ సమస్యనూ స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జ్వర వివరాలపై ఆరా తీసి నిర్ధారణ పరీక్షల కిట్లు,స్లైడ్స్ పరిశీలించారు.క్షేత్ర స్థాయిలో జ్వర నిర్ధారణ తక్షణమే జరగాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాదుల (ఎన్.సి.డి) సర్వేలో గుర్తించిన మరియు ఇదివరకు నుండే ఉన్న బిపి,షుగరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల వివరాలపై అడిగి తెలుసుకుని ఆన్లైన్ నమోదు తనిఖీ చేశారు. ప్రతీ నెలా వీరి పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలన్నారు. సికిల్ సెల్ వ్యాధితో ఉన్న బాలుని ఆరోగ్య స్తితి అక్కడ శిబిరంలో పరిశీలించారు.వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఎన్సీడి4.0 సర్వే లో బాగంగా కేన్సర్ స్క్రీనింగ్ పై వైద్యారోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.104 వాహనంలో ఇసిజి పరికరం పని తీరు పరిశీలించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గంగరేగువలస లో చేపట్టిన ఎన్సీడి3.0 సర్వేపై వైద్య సిబ్బందిని ఆరా తీసి సర్వేలో గుర్తించిన బిపి,షుగరు,క్యాన్సర్ వివరాలపై పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకన్నారు. అసంక్రమిత వ్యాదులపై అవగాహన కల్పించే కరపత్రాలను గ్రామాల్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం. శిరీష, సూపర్వైజర్ విజయ నిర్మల,వైద్య సిబ్బంది జయంతి,కృష్ణ వేణి,భవాని, 104సిబ్బంది, ఆశా కార్యకర్తలు,సిహెచ్.డబ్ల్యు లు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజిద్దాం చవితి వేడుకలు చేసుకుందాం...



శృంగవరపుకోట, ఆగస్టు26,ప్రభాతవార్త

మట్టి విగ్రహాలనే పూజిద్దాం చవితి వేడుకలను ఘనంగా జరుపుకుందామని డీవీఎల్ స్కూల్ అధినేత,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్,ప్రముఖ వైద్యులు డాక్టర్ వరలక్ష్మీ తెలిపారు.మంగళవారం ఎస్.కోటలో స్థానిక రెడ్ క్రాష్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.పాదరసం రంగులతో కూడిన విగ్రహాలు వలన కాలుష్యం ఏర్పడుతుందని అందువలన మట్టి విగ్రహాలతో ప్రధమ పూజ్యుడు గణపతి చవితి వేడుకలను జరుపుకుందామని డాక్టర్ వరలక్ష్మీ సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎంసీ మెంబర్ డి.సూర్యారావు,సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ ఎ.మల్లేశ్వరరావు,లైఫ్ మెంబర్లు గణేష్,గోవింద,ఆచారి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.


## వరి పొలాలను సందర్శించిన కెవికె శాస్త్రవేత్తలు

కురుపాం ఆగస్టు 26 ప్రభాతవార్త



కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బృందం డాక్టర్ ఎం అనంత విహారి డాక్టర్ ఎస్ స్రవంతి మండలంలో గల కొండలేవిడి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరి పంట వేసిన తర్వాత పొట్ట దశలో పురుగు చేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. తెగుళ్ళు బారిన పంట పడినట్లయితే వాడే మందులపై రైతులకు అవగాహన కల్పించారు.

## ఆర్ జి ఎల్ వరి నారుమడులకు అగ్గి తెగులు



పాచిపెంట, ఆగస్టు 26 ప్రభాతవార్త

చిరుజల్లులు మబ్బులు వాతావరణం ఎక్కువగా ఉన్నప్పుడు మరియు అధిక యూరియా వేసినప్పుడు అగ్గి తెగులు ఆశిస్తుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు . మండలంలోపి కొనవలస గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి నారుమళ్లను పరిశీలించారు ఆర్జిఎల్ వరి రకంలో అగ్గి తెగులు ఆశించిందని అలాగే కాండం తొలిచూపు కూడా ఆశించిందని తెలిపారు. తెగుళ్ళకు వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు యూరియా ఎక్కువగా వేయకూడదని తెలిపారు అగ్గి తెగులు ఆకులపై కన్ను ఆకారపు మచ్చలను ఏర్పరుస్తుందని నివారణకు సాఫ్ లేదా ట్రై సైకలాజోల్ లేదా అజాక్సిస్ట్రోబిన్ ఒక లీటర్ అన్నిటికి ఒక మిల్లీమీటర్ ముందును కలిపి మందులలో ఒకదానిని పిచికారి చేసుకోవాలని లేదా సూడోమోనాస్ మందును చేను బాగా తడిచేటట్టు పిచికారి చేసుకోవడం ద్వారా అగ్గి తెగులును నివారించుకోవచ్చు అని తెలిపారు. కాండం తులుచు పురుగు నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరానికి 7 కిలోలు లేదా పౌడర్ లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వరి పొట్ట దశలో నానో యూరియా : రైతులు రెండవ దఫా ఎరువును చిరు పొట్ట దశలోపు వేసుకుంటారని నానో యూరియా పిచికారి ద్వారా నత్రజని పంటకు సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసిఎన్ఎఫ్ సిఆర్పి విజయ్ వి ఏ ఏ లావణ్య పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు భారీగా కోత!

## త్వరలో కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు భారీగా కోత పడనుంది. దీనికి సంబంధించి మార్గదర్శకాలను మరింత కఠిన తరం చేయనున్న సంక్షేమ శాఖలు సిద్ధమయ్యాయి. రాష్ట్రం మొత్తం మీద ప్రతీ ఏటా 12.51 లక్షల మంది ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్త వారు ఉండగా, అన్ని కోర్సులకు కలిపి సంవత్సరానికి 2,350 కోట్ల రూపాయలు చొప్పున ప్రభుత్వానికి ఖర్చవుతోంది. ఇప్పటి వరకూ సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యార్థులకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. వెనుకబడిన తరగతులకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్‌లో మొత్తం చెల్లిస్తు, ఆపై ర్యాంకులకు 35 వేల రూపాయలను మాత్రమే ఇస్తున్నారు. మరోపక్క రాష్ట్ర వ్యాప్తంగా ఫీ రీయింబర్స్‌మెంట్ భారం భారీగా పెరిగి వాటి నిమిత్తం బకాయిలు ఇప్పటికే దాదాపు 8.10 కోట్ల రూపాయల మేరకు పెరుగు పోయాయి. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హతల్లో మార్పులు చేసేందుకు సర్కార్ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

కొత్త మార్గదర్శకాల ప్రకారం దాదాపు 35 శాతం మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత కోల్పోయే అవకాశం ఉన్నట్లు అంచనా. ప్రధానంగా డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర సాధారణ, సాంకేతిక కోర్సులకు గాను ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత విషయంలో కొత్తగా మార్గదర్శకాలను రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యంగా ఒక సంవత్సరంలో 50 శాతం సబ్జెక్టులు పాస్ కావడంతో పాటు, 75 శాతం హాజరు ఉండాలనే నిబంధనలను కొత్తగా అమలు చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా వివిధ సబ్జెక్టుల్లో నిర్దిష్ట మార్కులను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. డిగ్రీ కోర్సుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ లోపం ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఆటువంటి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా అనర్హులుగా చేసే ఆలోచన చేస్తున్నారు. సాంకేతిక కోర్సులకు సంబంధించిన ప్రధాన సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు తెచ్చుకున్న వారికే ఈ పథకాని వర్తింప చేయనున్నారు.

## ఈర్లపల్లి తండా రవినాయక్ మృతిపై విచారణ జరిపి నివేదికను ఇవ్వాలి

### మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా ఈర్లపల్లి తండాకు చెందిన రవినాయక్ మృతిపై విచారణకు ఆదేశించారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా. రవి నాయక్‌కి సకాలంలో చికిత్స అందకపోవడం వల్లనే మరణించారని పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో మంత్రి విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, విచారణ జరిపించాలని అధికారులను మంత్రి మంగళవారం ఆదేశించారు. మృతికి కారణాలు ఏమిటో తేల్చి, ఎవరిదైనా నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్లు.. డాక్టర్ రాజారావు, డాక్టర్ నాగేందర్‌లతో కమిటీ ఏర్పాటు చేస్తూ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్రకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్లక్ష్యం జరిగి ఉంటే వైద్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



ఆచార్య రాంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్య సంజీవ్ సోనావాణే, ఆచార్య వర్సిటీ విసి ఘంటా చక్రపాణి తదితరులు.

## విశ్వవిద్యాలయాల్లో డిజిటల్ ఆవిష్కరణలదే భవిష్యత్తు

### ఘనంగా అంబేద్కర్ వర్సిటీ 44వ వ్యవస్థాపక వేడుకలు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అగస్టు 26, ప్రభాతవార్త:** మారుతున్న ఆధునిక సవాళ్లను అధిగమిస్తూ సరికొత్త డిజిటల్ ఆవిష్కరణలతో దూరవిద్యావిధానం అభివృద్ధిలో పయనిస్తుందని యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య సంజీవ్ సోనావాణే అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక వేడుకలను మంగళ వారం విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 'సార్వత్రిక దూర విద్యలో కృత్రిమ మేధ ఆధారిత పరివర్తన పేరుతో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక దూరవిద్య విధానం ఒక కొత్త యుగంలోకి ప్రవేశించిందని, దీనిలో ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ ఎంతో ఆవశ్యకత సంతరించుకొందన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఇంటికి దూరవిద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో డిజిటల్ రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ మైక్రో క్రెడెన్షియల్ కోర్సులను ప్రారంభించారు. జాతీయ సెమినార్ పరిశోధన పత్రాలను ఆవిష్కరించారు. ఘంటా చక్రపాణి సేకరించిన 1,100ల పుస్తకాలను వర్సిటీ లైబ్రరీకి అందించారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేసే అనువాదిని సంస్థతో జరిగిన అవగాహన ఒప్పందం మేరకు ఆయా ఒప్పందపత్రాలను సంస్థ సిఇఒ చంద్రశేఖర్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి మార్చుకున్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, డీన్లు, బోధన, బోధ నేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఆచార్య జి.రాంరెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## రాష్ట్రంలో పాలన పక్కకుపెట్టి ఢిల్లీ టూర్లు, విదేశాలకు వెళ్లిన ఘనత రేవంత్‌రెడ్డిదే

### బిజెపి అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి ఎన్.వి.సుభాష్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 20 నెలల పాలనలో ప్రజాసమస్యలను పట్టించుకోకుండా 50సార్లు ఢిల్లీతోపాటు బీహార్, కలకత్తా, విదేశాల టూర్లకు వెళ్లిన ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని బిజెపి అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1978–83 మధ్య ఐదు సంవత్సరాల్లో నలుగురు ముఖ్యమంత్రులు మారినా, ఒక ముఖ్యమంత్రి మాత్రమే 75 సార్లు ఢిల్లీకి వెళ్లాడు. కానీ రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల్లోనే దాదాపు ఆ రికార్డుకు దగ్గరయ్యారన్నారు. ప్రజలు అడుగుతున్నారు... మేము ఎన్నుకున్న ముఖ్యమంత్రి ఎక్కడ? ఎప్పుడూ ఢిల్లీలోనా, బీహార్‌లోనా, లేదంటే విదేశాల్లోనా? అంటూ ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఎప్పుడైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవాలనుకుంటే - వారు హైదరాబాద్‌లో ఉండరు, సెక్రటేరియట్‌కి రావడం లేదు, ప్రజలకు అసలు అందుబాటులో ఉండడం లేదు,

ఎప్పుడూ ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి తిరుగుతూనే ఉన్నారు అన్నారు. అందుకే ఆయనకు సరిపోయే బిరుదు ఒకటే -ది బెస్ట్ హాపింగ్ చీఫ్ మినిస్టర్ ఆఫ్ ది కంట్రీ, ఇటీవల సోనియా గాంధీ రేవంత్ రెడ్డికి బాస్కర్ అవార్డు ఇచ్చినట్లే, ఇకపై ఈ హాపింగ్ చీఫ్ మినిస్టర్ అవార్డు కూడా ఆయనకే దక్కుతుందన్నారు. గ్యారెంటీలు అని చెప్పి, హామీలు అని చెప్పి, కొత్త కొత్త స్కీమ్స్ తెస్తామని పదే పదే చెబుతూ ప్రజలను మోసం చేశారన్నారు. ఇటీవల మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వివిధ జిల్లాల పర్యటనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయన వద్దకు వచ్చి పిటిషన్లు, మెమోరాండాలు ఇచ్చారని, ముఖ్యమంత్రికి కనీసం ఒకసారి చెప్పండి.. మా సమస్యలు విని పరిష్కరించేలా హితవు పలకండి అని ప్రజలు వేడుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా, గత 20 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అనేక ఘోరాలు జరిగాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు పెరిగాయని, మహిళలపై అత్యాచారాలు భయంకరంగా పెరిగాయన్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఈ రోజుకి మరింత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. పక్క రాష్ట్రాలతో పోటీపడే స్థాయిలో నిలిచేది. కానీ ఆ అవకాశాన్ని వినియోగించుకోలేక, ప్రజలను మోసం చేశారన్నారు.

## 29 నుంచి ఎడ్‌సెట్ సెకండ్‌ఫేజ్ కౌన్సెలింగ్

### సెప్టెంబరు 11న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్–2025 కౌన్సెలింగ్‌లో భాగంగా సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ఈ నెల 29 నుంచి ప్రారంభించనున్నారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల లిస్టును సెప్టెంబర్ 4న ప్రకటించనున్నారు. అర్హులైన వారు సెప్టెంబర్ 5, 6 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 7న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు.

వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 11న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు సెప్టెంబర్ 12 నుంచి 16 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని కన్వీనర్ సూచించారు. రాష్ట్రంలో 14,295 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటి కోసం మొదటి విడతలో 17,151 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9955 మందికి సీట్ల కేటాయింపు చేశారు.


## పెండింగ్‌లోని ఎస్టీ ప్రత్యేక నిధుల వినియోగానికి చర్యలు

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం హయాం నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖలో మంగళవారం జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ ఎస్టీల సంక్షేమం కోసం ఆయా సంవత్సరాలలోనే ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయని చెప్పారు. వాటిని అదే యేడాది సకాలంలో ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామ న్నారు. అలాగే ఎస్టీ ఉద్యోగులకు ఉద్యోగాలలో ప్రమోషన్లు సకాలంలో వచ్చేలా రోస్టర్ విధానాన్ని పటిష్టం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ ఆశించిన విధంగా జరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల డైట్,కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కార్పొరేషన్లకొంత నిర్వీర్యమైనాయని, ఈ విషయంలో ప్రభుత్వ సహకారం ఆయా కార్పొరేషన్లకు అవసరమన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించిఇప్పటికే కొన్ని విధాన పరమైన నిర్ణయాలను తీసుకోగలి గామన్నారు. ఇక మీదట ఎస్సీ ఎస్టీ కమీషన్ ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, శంకర్, రేణికుంట్ల ప్రవీణ్‌తో పాటు, గిరిజన సంక్షేమ కార్యదర్శి వర్షిణి, అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్టీ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాలి

### ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతులు ఎటు వంటి ఆందోళన చెందవద్దని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. యూరియా విక్రయించే పి. ఏ.సి.ఎస్., ప్రైవేట్ ఎరువుల డీలర్ షాపుల వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలు అప్ప గించాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎం.ఎల్.సి.లు, ఎమ్మెల్యేలు,కలెక్టర్ లు,ఎస్.పి.లు,వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా,దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి ఎరువుల డీలర్ లపై,నకిలీ విత్తనాలు విక్రయించిన, అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లను ఆయన ఆదేశించారు. యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నా యని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్రంతో,కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ల దామోదర్ రెడ్డి,శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణ, కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి,తూడి మేఘా రెడ్డి,డి.సి.సి. బి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## సాంకేతిక సమస్యల్లో రామగుండం ఎరువుల ప్లాంట్

### యూరియా ఉత్పత్తికి బ్రేక్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రానికి అత్యధికంగా యూరియాను సరఫరా చేసే రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) ప్లాంట్ సాంకేతిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. తరచూ ప్లాంట్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడి యూరియా ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి, దీని ఫలితంగా రాష్ట్రానికి సకాలంలో, వాటా ప్రకారం రావాల్సిన యూరియా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ ప్లాంట్ 2021 మార్చి 22న యూరియా ఉత్పత్తిని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 20 సార్లు సాంకేతిక సమస్యలు ఏర్పడి నిలిచిపోయింది. ప్రస్తుత 2025–26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు సార్లు ప్లాంట్ షట్డౌన్ కాగా, తాజాగా హెచ్టీఆర్ మెషినరీలో సాంకేతిక లోపం కారణంగా ఉత్పత్తి మళ్లీ నిలిచిపోయింది. దీని ప్రభావం యూరియా ఉత్పత్తిపై చూపుతోంది. రామగుండం యూరియా ప్లాంట్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన సందర్భంలో పైప్లైన్లలో అమోనియా లీక్ అవుతోంది. దీంతో ప్లాంట్ మొత్తాన్ని రోజుల తరబడి షట్ డౌన్ చేయాల్సి వస్తోంది. మే 8న ప్లాంట్లో ఏర్పడిన లీకేజీ సమస్య కారణంగా జూన్ 15 వరకు 39 రోజులు ప్లాంట్ను షట్డౌన్ చేశారు. మళ్లీ జులై 16న సమస్య ఏర్పడడంతో ఆ రోజు నుంచి ఆగస్ట్ 4 వరకు 20 రోజులు ప్లాంట్ షట్డౌన్ అయింది. అలాగే హీట్ ట్రాన్స్ఫర్మింగ్ రీఫార్మర్ (హెచ్టీఆర్)లో ఈ నెల 14న టెక్నికల్ ఇష్యూతో లీకేజీ ఏర్పడడంతో ప్లాంట్ మరోసారి షట్ డౌన్ అయింది. ఈ మెషీన్లో సాంకేతిక లోపం ఏర్పడితే దానికదే ఆటోమేటిక్గా ట్రిప్ అవుతుంది. ఈ సమస్య ప్లాంట్‌లో నిత్యకృత్యంగా మారింది. ప్రస్తుత 2025–26 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 4 లక్షల టన్నుల యూరియా ఉత్ప త్తిని లక్ష్యంగా పెట్టుకోగా, 2.71 లక్షల టన్నుల ఉ త్పత్తి మాత్రమే చేయగలిగారు. ఈ నెలలో 65 వేల టన్నుల యూరియా ఉత్పత్తిచేసి రవాణా చే యాలని నిర్ణయించుకున్నా, కేవలం 24వేల టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసింది.

## జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని జీర్ణించుకోలేని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సెప్టెంబర్‌లో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలో భాగంగా ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉండడం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జీర్ణించుకోలేకపోతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. అమిత్ షా గుజరాత్ రాష్ట్ర హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు సొరబ్ ఎన్‌కౌంటర్‌కి సంబంధించి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పుతో .. అమిత్‌షా రెండు సంవత్సరాల పాటు గుజరాత్ రాష్ట్రం వెలుపల ఉండవలసి వచ్చిందని గుర్తు చేశారు. అప్పటి తీర్పుపై అమిత్‌షా ఇప్పుడు తన అక్కసు వెళ్లగక్కుతున్నాడని చాడా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉండి న్యాయ వ్యవస్థ మీద మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలిస్తే మావోయిస్టులు 20 సంవత్సరాలు ముందుకెళ్తారని అమిత్ షా అనడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ, అమిత్‌షా మావోయిస్టుల అవ శేషాలు లేకుండా చేయాలని చూస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య మూల సూ త్రాలకు విరుద్ధమన్నారు. దేశంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కుతు న్నారని, 100 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాపై నిందారోపణలు చేసి 9 సంవత్సరాలు జైలులో పెట్టడంతో చనిపోయారని, చివరికి సుప్రీంకోర్టు కూడా సాయిబాబా నిర్దోషి అని తీర్పు ఇవ్వడం పట్ల అమిత్‌షాకు చెంపపెట్టు లాంటిన్నారు చాడ వెంకట్‌రెడ్డి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వం పట్ల దేశంలోని జడ్జీలు స్పందిస్తున్నారని.. ఎన్డీఎ కూటంలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆలోచించి మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య రక్షణ వైపు ఉండాలని చాడ వెంకట్‌రెడ్డి సూచించారు.

## రూ.2 వేల కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన బహిరంగ వేలంలో తెలంగాణ రాష్ట్ర సర్కారు రూ.2 వేల కోట్లు రుణం సేకరించింది. అందుకు గాను ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను మంగళవారం ఈ వేలం వేయడం ద్వారా సమీకరించింది. ఈ రూ.2 వేల కోట్ల మొత్తానికి గాను మూడు భాగాలుగా సెక్యూరిటీ బాండ్లను సమర్పించింది. ఇందులో 26 ఏండ్ల కాలానికి రూ.500 కోట్లు, 28 ఏండ్ల కాలానికి రూ.1,000 కోట్లు, 30 ఏండ్ల కాలపరిమితితో మరో రూ.500 కోట్లు చొప్పున రుణాన్ని సమీకరించింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.54,009 కోట్లు సమీకరించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం 2025–26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రూ. 33,900 కోట్లు మేర రుణం తీసుకుంది. దీంతో వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రతి పాదించిన రుణ సమీకరణలో 60 శాతం దాటింది.

## యూరియా కొరతపై బిజెపి తప్పుడు ప్రచారం తగదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్,ఆగస్టు 26, ప్రభాతవార్త:** యూరియా కొరతపై బిజెపి తప్పుడు ప్రచారం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ, రైతు లకు కావాల్సిన యూరియాను అందించడంలో కేంద్రప్రభుత్వం నిరక్ష్యధోరణితో వ్యవహరిస్తుందన్నారు. రైతులు యూరియా కొరకు నెల రోజులుగా రోడ్లపైకి వస్తున్నప్పటికీ బిజెపి నాయకులు కుంటి సాకులు చెబుతూ "కృత్రిమ కొరత" సృష్టించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఈ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్రం నుండి రాష్ట్రానికి కావాల్సి నంత యూరియాను తెప్పించడానికి రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నులు యూరియా కావాల్సి ఉండగా.. 1.5 లక్షల టన్నులను కేంద్రం తగ్గించిందన్నారు. ఇవ్వాల్సిన కోటాను కూడా ఇంత వరకు సకాలంలో సరఫరా చేయకపోవడంతో యూరియా కొరత ఏర్పడిందన్నారు. రైతులంతా సహకార సంఘాలు, షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారని..ప్రభుత్వ కార్యాలయాల ముందు, రహదారుల మీద నిరసనలు తెలియజేస్తున్నారని చెప్పారు. నిరసనలు జరుగుతున్న చాలా చోట్ల తొక్కిసలాటలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండైనా రాష్ట్ర అవసరాలకు యూరియాను సరఫరా చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు కోరినప్పటికీ.. ఉద్దేశ్యపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చడానికి, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించడానికి ప్రభుత్వ సంస్థలైన హాకా, సహకార సంఘాల ద్వారా సరిపడా ఎరువులను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రానికి అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వం నుండి తెప్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పెన్షనర్లను మోసం చేసిన ముఖ్యమంత్రి

### ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాలి

### 9న హైదరాబాద్‌లో పెన్షన్‌దారుల మహాగర్జన

### ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మంగళవారం జడ్చర్లలో నియోజకవర్గ సన్నాహక సదస్సు మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్‌దారుల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నియోజకవర్గ సన్నాహక సదస్సు నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ నెల ఓటు వేయండి,వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులం దర్నీ ఘోరంగా మోసం చేశాడని విమర్శించాడు. రేవంత్‌రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్‌దారు లకు అన్యాయం చేస్తున్నాయన్నారు. 50లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి పోరాటం చేస్తుందన్నారు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ సెప్టెంబర్ 9న పెరేడ్‌గ్రౌండ్‌లో లక్ష లాది మందితో మహాగర్జన నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమం లో వికలాంగ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ప్రధాన కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డ్యూయల్ డిగ్రీ కోర్సులకు కౌన్సెలింగ్

**హైదరాబాద్ (అత్తాపూర్), ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బి.ఎస్‌సీ. (ఆనర్స్) అగ్రికల్చర్, బిఎస్‌సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్, బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ), బి.టెక్( అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ. సీహెచ్ విద్యాసాగర్ ప్రకటించారు. అదేరోజు అనగా 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బి.ఎస్‌సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగ నుందని రిజిస్ట్రార్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సిలింగ్‌లు నిర్వహించనున్నట్లు వివ రించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్‌లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు.



రిజిస్ట్రార్ డా.విద్యాసాగర్


## మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### ఎస్ఎలుగా పదోన్నతులు కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఆర్‌యుపిపి రాష్ట్ర కార్యవర్గం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్‌గా పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలం గాణ (ఆర్‌యుపిపి టిజి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. భాషా పండితులకు ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) లాంగ్వేజెస్‌గా పదోన్నతులు కల్పించిన ప్రజాప్రభుత్వానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తమ సంఘం చేసిన ప్రాతినిధ్యం మేరకు అనతి కాలం లోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగు, హిందీ, ఉర్దూ తదితర భాషాపండితులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు కల్పించి నందుకు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్నతీకరించవలసిన 1000 భాషా పండితుల పోస్టులను కూడా ఉన్నతీకరించి.. పదోన్నతులు లభించని భాషాపండితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ముఖ్య మంత్రిని కోరుతున్నామన్నారు. పదోన్నతుల ప్రక్రియలో సహాయసహకారాలు అందించిన రాష్ట్ర విద్యాశాఖ అధికారులందరికీ పండిత పరిషత్ పక్షాన ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు పొందిన

వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భాషల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్స్ గా అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించగా.. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లోనూ భాషా పండితులకు 500 మందికిపైగా పదో న్నతులు లభించినట్టు వారు తెలిపారు.


# "శరణు శరణు గణాధిపతి"



శ్రావణ భాద్రపద మాసాలు కురిపించిన వర్షంతో పుడమి తల్లి పలకరించి పురుడు పోసుకుంటుంది. అనేక వృక్ష జాతులు, పచ్చని ఆకులు పచ్చని చీర కట్టి ప్రకృతికి ప్రత్యేక సౌందర్యాన్ని సమకూర్చి అనేక లక్షల జీవరాశికి ఆహారం చేకూర్చే ఆహ్లాద కాలం భాద్రపధం. ఔషధాలు అందించే చక్కని సమయం. వెధకాలం మొదలుకొని, ఆధునిక సమకాలీన సాహితీవేత్త వరకు భూగోళం మొదలు, ఖగోళం వరకు విస్తరించిన నిత్య స్ఫూర్తి మూర్తి వినాయకుడు. చంద్రమాన భాద్రపధం నిజానికి సృష్టికి భాద్రపధం.

**తొండమునేక దంతమును**
**తోరపు బొజ్జయు, వామహస్థమూన్**
**మెండుగ మ్రోయు గజ్జలను మెల్లని**
**చూపులు మంద**
**హాసమున్**
**కొండొక గుజ్జు**
**రూపమున**
**కోరిన విద్యల**
**కెల్లా ఒజ్జయై**
**యుండెడి పార్వతీ తన!**
**ఓయి గణాదిపా!నీకు మ్రొక్కెదన్!**

ఇదంత తెలుగులో వినాయకుని సుగుణో పాసన. వినాయకుని కథ తెలియని వారు చాలా వరకు లేరనే చెప్పవచ్చు. కానీ కావలసింది కథ మాత్రమే కాకుండా అందులోని అంతరార్థం కూడా తెలిసి ఉండాలి. బ్రతుకంటే మంచి, చెడులు, కష్ట సుఖాలు,ఆనంద విచారాలు అన్నింటిని స్థిత ప్రజ్ఞతతో జీర్ణించుకొని ప్రతీకాత్మకంగా జీవించడమే సరైన జీవితం. వినాయకుని పుట్టుక చాలా చిత్రమైనది అనుకుంటే ఆకృతి అంతకన్నా విచిత్రమైంది. అయితేనేం ఎవరిని పూజించాలన్న ,ఈ కార్యం చేయాలన్న అగ్ర పూజ ఆయనదే. తల్లిదండ్రులను మించిన దైవం లేదని నిరూపించి విఘ్నాదిపత్యాన్ని చేజిక్కించుకున్న సూక్ష్మగ్రాహి గణేశ్వరుడు. తండ్రి లాగే ఈయన కూడా ఆయన ఆకారాన్ని కల్పించడం, పూజించడం ప్రసన్న చేసుకోవడం ఎంతో సులువు .దోసెడు మట్టి లేదా చిటికెడు పసుపు ఉంటే చాలు ప్రశాంతంగా పూజించుకొని నిండుగా నైవేద్యం పెట్టేయవచ్చు. సర్వ విఘ్నాలను ఉపశమింపజేసి వరాల వర్షం కురిపించే మహా ఉదార స్వభావం ఆ గణనాధుడిది. విగ్నేశ్వరుని ఓంకార స్వరూపుడని పిలుస్తారు.ఓంకారుడు ప్రణవ స్వరూపి,మానస పుత్రుడు, లంబోధరుడు.ప్రణ్నవ అనగా ఓంకారం,ఇది పుట్టిన పిదపే ప్రపంచం జీవరాశులు ఉద్భవించాయి. అందుకే సృష్టికి శ్రీకారం ఓంకారం.అతని గజముఖము వక్రతుండము ప్రణవాన్ని స్మరింపజేస్తుంది. విగ్నేశ్వరుడు ,విజ్ఞానానికి ప్రతినిధి.వివేకానికి ప్రతీక. విగ్నేశ్వరునికి పెద్ద చెవులు,గొడ్డలి,చిన్ననోరు, అభయ హస్తం,నాలుగు చేతులు ,పెద్ద ఉదరం,పెద్ద తల,చిన్న కళ్ళు,సర్పంతో కూడి న యజ్ఞోపవీతం కలవు.మనిషి ఏ ఏ స్వభావాలు కలిగి ఎలా ఉండాలి,అన్న విషయమును విగ్నేశ్వరుని లో ఒక్కొక్క అంగము స్పష్టంగా తెలియ జేస్తుంది. విగ్నేశ్వరుడు,విజ్ఞానానికి ప్రతినిధి. వివేకానికి ప్రతీక.విగ్నేశ్వరునికి పెద్ద చెవులు,గొడ్డలి,చిన్ననోరు,



అభయ హస్తం,నాలుగు చేతులు ,పెద్ద ఉదరం,పెద్ద తల,చిన్న కళ్ళు,సర్పంతో కూడిన యజ్ఞో పవీతం కలవు.మనిషి ఏ ఏ స్వభావాలు కలిగి ఎలా ఉండాలి, అన్న విషయమును విగ్నేశ్వరుని లో ఒక్కొక్క అంగము స్పష్టంగా తెలియజేస్తుంది. నాలుగు చేతులు,పై రెండు చేతులతో పాశం, అంకుశం కింద ఎడమ చేతిలో ఉండ్రాళ్ల పాత్ర,కుడి చేతిలో అభయ ముద్ర ఉంటాయి. చెవులు అంత పెద్దగా ఉండడానికి కారణం వ్యాస భారతాన్ని చెవులతో ఆలకించి తనదంతము పీకి చకచకా వ్రాసిన ఘనత వినాయకుడికి దక్కినది.అందుకే ఏ విషయమైనా చెవులతో పెద్దగా వినాలని పెద్దలు పిల్లలకు చెబుతారు.వినాయకుడి పెద్ద బొజ్జ ప్రపంచంలో మనిషి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వానిని స్వీకరించి, జీర్ణించుకోవాలని అన్నదానికి తార్కాణం. వినాయ కుని తొండం నేలమీద చిన్న సుధీని సైతం అందుకోగలదు. అలాగే మహా వృక్షాన్ని కూడా పెకిలించగలదు.అందుచేత మనిషిలోని సామర్థ్యాన్ని పెంపొం దించుకోవాలని సూచిస్తుంది వినాయకుని తొండం. మనిషి తనలోని ఇష్టాఇష్టాలను సర్దుకొని పోయి సంతోషంగా ఉండాలని తెలియజేస్తుంది వినాయకుని దంతం. ఎలుక పై విహారం అనేది అజ్ఞానం పై విజయ విహారం చేయడం అని అర్థం.ఈ విధంగా మనం

వినాయకుని స్వరూపాన్ని అనేక రకాలుగా చెప్పుకోవచ్చు. గణపతి ఆవిర్భావం, రూపురేఖ విలాసాల గురించి అనేక పురాణేతిహాసాలు అనేక విధాలుగా వర్ణించినప్పటికి సకల శాస్త్రాలు ఆయనని పరబ్రహ్మ స్వరూపుడిగా భవిష్యత్తు బ్రహ్మగాను పేర్కొన్నాయి. సామాన్యులకు మాత్రం గణపతి విఘ్నసంహారకుడు. ఆయనను స్తుతిస్తే సర్వ విఘ్నాలు ఉపశమిస్తాయి. అంతేకాదు ఆయన భక్త సులభుడు కూడా బంక మట్టిని తెచ్చి దానికి గణపతి రూపకల్పించి ప్రాణప్రతిష్ట చేసిన అనంతరం గరికతోటి రకరకాల ఆకులతో పూజించి, ఉండ్రాళ్ళను పండ్లను పానకం, వడపప్పు, కుడుములు నివేదించి అపరాధ క్షమాపణగా ఐదు గుంజిల్లు తీస్తే చాలు మన కోర్కెల న్నింటిని తీర్చే మహామూర్తి ఆ గణపతి. ఎవరు ఏ దేవతను ఆరాధించిన ముందుగా కొలిచెది మాత్రం గణపతినే. అందుకే ఆయనను తొలి దైవం అన్నారు. గణపతిని విఘ్నాలు తొలగి పోయేందుకు ఆరాధించడం వేధకాలం నుండి వస్తున్న సంప్రదాయం. సమస్త కార్యాలకు ప్రారంభంలో వినాయక పూజ చేసినట్లయితే ఫలం చేకూరుతుందని మన విశ్వాసం."విగతోనాయకః వినాయక", అంటే నాయకుడు లేని సర్వ స్వతంత్రుడు, ప్రథమ ఘనాలకే కాదు మానవ శరీరంలో ములాధార స్థానానికి అధిపతి గణపతే. 21 సంఖ్య గణపతికి ఇష్టమైన సంఖ్య. "ఏకవింశతి" పాత్రములతో అనగా 21 పత్రములన్ని ఆయుర్వేద ఔషద గుణాలు కలిగి ఉండటం విశేషం. ఆ 21 పత్రాలు తులసీ పత్రం,విష్ణుక్రాంత పత్రం, దేవదారు పత్రం,బిల్వ పత్రం, దుర్వారాయుగ్మమ్,శమి పత్రం ,అశ్వత్త పత్రం, అర్జున(మద్ది) పత్రం,అర్కా పత్రం, సింధువార పత్రం,మరువక పత్రం,బృహతి పత్రం, అపామార్గ పత్రం,కర వీర పత్రం,చుర పత్రం,బదరి పత్రం, దాడిమి పత్రం,జాజి పత్రం,గండంకి పత్రం,మాచి పత్రం,దుత్తురా (ఉమ్మెత్త) పత్రం. ఈ విధంగా పృద్వి నుండి వచ్చిన అనేక ఔషధాలతో ఆరాధించి సకల రోగాలను నయం చెలుకోవ డానికే. ఈ విధంగా సంపూర్ణమైన జాగ్రతకు సంకేతం పాత్రులు. మేధాసంపత్తి కి చిహ్నం గజాణనుడు.నిశిత పరిశీలకుడు గణపతి. ఇలా అనేక రకాలుగా చెప్పుకోవచ్చు.వినాయక చతుర్థి రోజున చేరువునుండి తెచ్చిన మట్టితో వినాయకుని ప్రతిమను చేసి తిరిగి అక్కడే నిమజ్జనం చేయడం విశేషం. వీలైనంత వరకు మట్టితో చేసిన చిన్న విగ్రహాన్ని పూజించాలి. దేవుడిని మనసారా కొలవాలి, అంతేగాని ఆడంబరంగా కాదు.మట్టి విగ్రహాన్ని ఇంట్లోనే ఓ బకెట్ నీళ్లలో నిమజ్జనం చేసి కరిగాక చెట్టుకి పోయాలి కళా హృదయం ఉన్న వాళ్ళైతే చేతులతోనే చేసేస్తుంటారు. మనస్సు ఉంటూ ఉండాలేగాని ,ఇలా ఎన్నో మార్గాలు ఉంటాయి. పద్ధతి ఏదైనా పండగను పర్యవరణానికి హాని లేకుండా జరువుకోవడమే ముఖ్యం.ఎన్నో ఆధునిక సంప్రదాయ విశేషాలు కల్గిన ఈ భాద్రపద శుద్ధ చతుర్థి రోజున ఆ మహాగణపతిని ప్రతీ వారు తమకు నచ్చిన విధంగా బుద్ధి కుశలతతో, శ్రద్ధ,భక్తులను, విద్యా, వివేకాలను ప్రసాదిం చాల్సి ందిగా వి నాయకుని వేడుకుంటే అన్ని శుభాలే ప్రసాదిస్తాడు ఆ భక్త సులభుడు.ఈ వినాయక చవితి రోజున ఆ భక్త సులబుని స్మరించు కుంటు...ఆ లంబోధరుని ఆశీస్సు లు పొందుదాం.



**- టి.సంయుక్తాకృష్ణమూర్తి**

## పెంకులూ ప్రయోజనమే!

ఆరోగ్యమని కోడిగుడ్లను తింటాం... వాటి పెంకుల్ని మాత్రం వ్యర్థాలుగా భావించి పారేస్తాం.. కానీ, వీటితో బోలెడు ఉపయోగాలున్నాయి. అవేంటంటారా? కోడిగుడ్డు పెంకుల్ని మట్టిలో కలిపితే.. దానికి తగిన కాల్షియం చేకూరి సారవంతమవుతుంది. అలానే ఈ గుల్లల్ని నారు పోయడానికి ఉప యోగించొచ్చు. మొలక దాన్ని నేరుగా మట్టిలో పెట్టేస్తే అందులో అక్కడ కలిసి పోతుంది. మొక్క ఆరోగ్యం గానూ ఎదుగుతుంది.



అంతేకాదు, ఈ పెంకుల్ని మెత్తగా నూరి మట్టిలో వేస్తే నత్తలు, ఆకుతొలుచు పురుగులను నివారించ వచ్చు. గుడ్డు పెంకులను... పొడి చేసి సబ్బు లేదా బేకింగ్ సోడాతో కలిపి లోహపు పాత్రలు, మట్టి కుండల్ని రుద్దితే గీతలు పడకుండా త్వరగా శుభ్రపడతాయి. ఈ మిశ్రమం తో బాత్రూమ్ టైల్స్‌ని కూడా సులువుగా క్లీన్ చేయొచ్చు. అంతేకాదు. అప్పుడప్పుడూ సింక్ గొట్టాలు మూసుకుపోతుంటాయి. ఇలాంటప్పుడు వీటిని పొడిచేసి వేస్తే నీళ్లు సాఫీగా వెళ్తాయి. చేతులకు దుస్తులు మరకలు అంటినప్పుడు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు సబ్బులో కాస్త గుడ్డు పెంకుల పొడిని కలిపి రుద్దితే సరి... వదిలిపోతాయి. ▯

# ఆధునిక బోధనలో అభ్యాస దీపికలు

జీవశాస్త్రంలో ఏ పాఠ్యాంశాన్నైనా విద్యార్థుల కళ్లకు కట్టినట్టుగా వివరించడంలో ఆమె దిట్ట. అలాగే విద్యార్థుల్లో ఆసక్తి కలుగచేయడంలో ఆమెకు ఆమెయే సాటి. వారితో ప్రయోగాలు చేయిస్తారు. ఇందుకోసం సాంకేతికతను వినియోగిస్తారు. విద్యారుల్లో ఆసక్తి కలిగి పాఠ్యాంశాలలో లీనమయ్యేలా చేస్తారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా మారం పవిత్ర అనుసరిస్తున్న బోధనా పద్ధతులు విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చాయి. జాతీయ స్థాయిలో ఏటా ప్రతిష్ఠాత్మకంగా అందించే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి మారం పవిత్రను ఎంపిక చేసింది. దేశవ్యాప్తంగా **44** మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఈ అవార్డు కోసం ఎంపిక చేశారు. శ్రీదేవి విశాఖ జిల్లా భీమిలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. సెప్టెంబరు**5**న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ఈ అవార్డు స్వీకరిస్తారు.





నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారంగ పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. కాగా చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీచర్ నాతాల మన్మథరెడ్డతో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బిఇడి, డిఇడి పూర్తిచేసి 2008 డిఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపిఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జెడ్పిహెచ్‌లో, ఆ తర్వాత గడ్డిపల్లి జెడ్పిహెచ్‌ఎస్‌లో ప్రస్తుతం పెన్‌పహాడ్‌లో పనిచేస్తున్నారు. విద్యార్థులను శాస్త్రజులుగా చేయాలన్న ఆకాంక్షలే ఆమెలో సజీవ పాఠ్యబోధనా శక్తిని పెంపొందించాయి .తన ఉద్యోగ జీవితంలో కనీసం ఒకరిద్దరు విద్యార్థుల నైనా శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు సిద్ధాంత పరంగా నేర్చుకున్న విషయాలు ప్రయోగపూర్వకంగా నిర్ధారణ చేసుకునే అవకాశం, పరిస్థితులను ఉపాధ్యా యులు కల్పించాలి. సైన్స్ అభ్యసనంలో ప్రయోగాత్మక అంశాలకు అధిక ప్రాధాన్యమిస్తే విద్యార్థులకు నేర్చుకోవడం సులువు అవుతుంది. జాతీయ స్థాయిలో సిఐఇటి, ఎన్‌ఐసిఆర్‌టి, యూట్యూబ్ చానల్ ద్వారా 2020-21లో ఉపాధ్యాయు లకు ఉపయోగపడే ఐసిటి టూల్స్‌పై పవిత్ర అవగాహన తరగతులు అందించారు. 2019లో విద్యా విధానంపై జాతీయ స్థాయి సెమినార్‌లో 'సైన్స్ టీచింగ్ త్రూ హ్యాండ్స్' అనే అంశంపై ప్రసంగించారు. 2017 నుంచి ఇప్పటివరకు స్టేట్ ఇని డిగ్రీ ఆఫ్ టెక్నాలజీ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (ఎస్‌ఐఇటీ) ద్వారా జీవశాస్త్రంలో 14 డిజిటల్ పాఠాలను బోధించారు. తెలంగాణ పాఠ్యపుస్తకాల్లో 6, 7 తరగతులు, సామాన్య శాస్త్రం 8, 9, 10 తరగతుల జీవశాస్త్రం పాఠ్య పుస్తకాలలోని క్యూ ఆర్ కోడ్‌లలో కంటెంట్ తయారీకి ఎస్‌సిఇఆర్‌టి దీక్ష ఆధ్వర్యంలో 60 వీడియోలు, 16 క్వశ్చన్ సెట్‌లను తయారు చేశారు. వాటిని ఎస్‌సిఇఆర్‌టి క్యూ ఆర్ కోడ్ పబ్లిష్ చేశారు. ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థుల వర్క్ షీట్ల తయారీ, పదోతరగతి విద్యార్థుల పరీక్షలపై ఒత్తిడి తగ్గించడానికి ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన జీవశాస్త్ర అభ్యసన దీపికల్లో పాల్గొన్నారు. జీవశాస్త్ర శిక్షణ, అభ్యసన, ఫలితాలకు సంబంధించి 2016-19, 2020-21 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి సెమినార్లలో పాల్గొన్నారు. కోవిడ్ సమయంలో యూట్యూబ్ ఛానల్ ద్వారా 50 వీడియోలను రూపొందించి వాట్సాప్ ద్వారా విద్యార్థులకు అందించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ యూట్యూబ్ ఛానల్ ద్వారా పదో తరగతి విద్యార్థుల కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ, హోమ్ సైన్స్ పాఠాలు బోధించారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ టీచర్ అవార్డు, 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు, టెక్ మహీం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్ ఫార్మింగ్ అవార్డు, 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీచర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కాశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ నుండి అందుకున్నారు. 2023'24లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందారు. 2025 జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు.

### తెలుసుకోండి : జాతి సేవలో తరించండి'! -జాతీయ ఉపాధ్యాయినిగా

శ్రీదేవి విశాఖ జిల్లా భీమిలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. 24 సంవత్సరాలుగా బోధనా వృత్తిలో ఉన్న ఆమె నాలుగేళ్లుగా ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. 'కం టు లెర్న్ అండ్ గో టు సర్విస్ నేషన్' అనే విధానంతో ఆమె విద్యార్థుల పాఠ్యాంశా లను బోధిస్తున్నారు. ఆధునిక బోధన విధానంలో డిజిటల్ బోర్డు విని యోగంతోపాటు ఆయా పాఠ్యాంశా లను ప్రాక్టికల్‌గా వివరిస్తూ, వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులతో పలు అంశాలకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల పాఠ్యాంశాలు బాగా అర్థమై విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. 2015లో 8వ తరగతి విద్యార్థుల వర్షం నీటితో భూగర్భ జలాలను ఎలా పెంచాలనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో ఐదో స్థానం లభించింది. అలాగే గూగుల్ ఫర్ విద్యాకేషన్‌లో ప్రత్యేక గుర్తింపు లభించింది. వినూత్న బోధన: ఫలితాల విశ్లేషణపై గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెను గత ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేసింది. ఆమె బోధనా నేపథ్యమే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికకు దారితీసింది . ఈ అవార్డును సెప్టెంబరు 5వ తేదీ ఢిల్లీలో రాష్ట్రపతి ప్రదానం చేయనున్నారు. మారుతున్న విద్యావిధానాలు, సాంకేతిక పద్ధతులకు అనుగుణంగా విద్యార్థులకు బోధించడం, తద్వారా వారిలో మంచి ఆలోచనను రేకెత్తించడం వలన వారిలో ద్విగుణీకృతమైన సశాస్త్రీయ ప్రతిబను బయటకు తీయవచ్చు. ఇదే ప్రతి విద్యార్థిమంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందుతారని ఆమె నమ్మకం, ఆ నమ్మకంతోనే విద్యాబోధన చేస్తుండడంతో ఆమె ఉత్తమ ఉపాధ్యాయిని కాగలిగింది. ▯

# నిమిషంలో మండపం అలంకరణ..







చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం.. అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈ సారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్డ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.











# వినాయక ప్రసాదాలు



### తీపి ఉండ్రాళ్లు...

**కావలిసినవి :** బియ్యప్పిండి: 1 కప్పు, నెయ్యి: కొద్దిగా ఉప్పు, చిటికెడు నీళ్లు : 1 కప్పు.

ఉండ్రాళ్లలో నింపడానికి... పచ్చికొబ్బరి కోరు: 1 కప్పు కొబ్బరి పొడి: 1/2 కప్పు, వేయించిన గసాలు, కొద్దిగా యాలకుల పొడి: 1/2 స్పూను.

**తయారు చేసే విధానం :** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చేయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి. ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. కప్పు నెయ్యివేసి మరిగిన తరవాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బాల్‌లాగా తయారుచేసి అందులో కొబ్బరి పాకాన్నికొద్దిగా ఉంచి మూసివేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి. వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

### కుడుములు



**కావలసిన పదార్థాలు :** నానబెట్టిన మినపప్పు:1 కప్పు ఇడ్లీరవ్వ: 2 కప్పులు, తగినంత పనస అకులు : కొన్ని

**తయారు చేసే విధానం** : మినపప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులనుపై పిండిని కొద్ది వేసి ఆకులతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస ఆకులతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.

### తాలికలు :



**కావలసినవి :** గోధుమపిండి : 1/4 కప్పు, నీళ్లు: సరిపడినన్ని, యాలకులపొడి: చిటికెడు, బియ్యపిండి : ఒక కప్పు.

**తయారు చేసే విధానం :** గోధుమ పిండి, చపాతీ పిండిలా కలుపుకొని సేమియాలా సన్నగా పాలికలు తయారు చేసుకొని వెడల్పాటి పళ్లెంలో వేసుకొని ఆరనివ్వాలి. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు పోసి తాలికలు ఉడికించాలి. తరువాత పొడిగా చేసిన బెల్లం వేసి మరికొంతసేపు ఉడికించి, తర్వాత బియ్యప్పిండి నీళ్లల్లో కలిపి మరిగే నీళ్లల్లో ఉండలు కట్టకుండా వేసుకోవాలి. కొద్దిగా ఉడికిన తరువాత యాలకుల పొడి వేయాలి. ఇష్టమైనవారు ఇందులో పాలు కూడా పోసుకోవచ్చు. ▯

# ఆరోగ్యకరమైన హద్దులు పెట్టుకోండి

నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేక పోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అం మయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగు తారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు.▯





26.8-TERA PAGE 8.qxd:26.8-TERA PAGE 8.qxd 1/1/02 6:35 AM Page 1



# ఈ సినిమా చేసినందుకు గర్వపడుతున్నాను



అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ సూపర్ హిట్ 'పరదా'. సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇచ్చారు. దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆగస్ట్ 22న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. ఇందులో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు సినిమాలో పరదా ఒక డేరింగ్ స్టెప్. ఇలాంటి కథని బిలీవ్ చేసి ప్రొడ్యూస్ చేసిన మా నిర్మాత విజయ్‌కి ముందుగా ధన్యవాదాలు. ఇలాంటి సినిమాని చేసినందుకు గర్వపడుతున్నాను. పరదా నా కెరీర్‌లో మోస్ట్‌ఫేవరెట్ ఫిలిం. కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చానని రివ్యూస్ రావడం చాలా ఆనందంగా ఉంది. నేషనల్ మీడియా సినిమా గురించి చాలా అద్భుతంగా రాస్తున్నారు. ఈ సినిమా విషయంలో నేను ఎప్పటికీ గర్వపడుతూనే ఉంటాను. మంచి సినిమాని ప్రోత్సహించాలి అనుకునే వారు తప్పకుండా పరదా సినిమా చూడండి.

డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి నేషనల్ వైడ్‌గా చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. సినిమాకి సపోర్ట్ చేసిన రివ్యూ రైటర్స్ అందరికీ థాంక్యూ. ఇందులో కొన్ని తప్పులు గురించి కూడా రాశారు. వాటిని కూడా నేను యాక్సెప్ట్ చేస్తున్నాను. అయితే ఇందులో చాలా అద్భుతమైన కంటెంట్ ఉంది. సినిమా చూసిన వాళ్ళు చాలామంది అప్రిషియేట్ చేశారు. తప్పకుండా ఈ సినిమాకి తనకి నేషనల్ అవార్డు వస్తుందని నమ్మకంగా ఉన్నాను. తన కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

నిర్మాత విజయ్ మాట్లాడుతూ, ఈ సినిమా మొదలైనప్పుడు ఎలాగున్నామో, ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత కూడా అంతే హ్యాపీగా ఉన్నాం. అది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియన్స్ ఈ సినిమా చూసి వాళ్ళు ఇచ్చిన రివ్యూస్ చాలా జెన్యూన్‌గా అనిపించాయి. ఈ సందర్భంగా ఆడియన్స్‌కి అందరికీ థాంక్యూ. ఈ సినిమా చాలా మంది అమ్మాయిల్ని అమ్మాయిల జీవితాన్ని గుర్తు చేసిందని ఒక పెద్దావిడ చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమాకి చాలా మంచి అప్రిషియేషన్స్ వచ్చాయి. ఈ సినిమా గురించి అందరూ హానెస్ట్ గా రాయడం చాలా ఆనందంగా ఉంది. అందరూ ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. అందరు కూడా ఈ సినిమాతో కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది. ఎడిటర్ ధర్మేంద్ర మాట్లాడుతూ, ఇలాంటి సినిమా చేయాలంటే నిర్మాతకి చాలా ధైర్యం కావాలి. అందుకు ముందుగా నిర్మాత విజయ్‌ని అభినందిస్తున్నాను. అనుపమ, సంగీత, దర్శన ఈ ప్రాజెక్టులో చేరడం వల్ల ఈ సినిమాకి చాలా ప్లస్ అయింది. రాయ్ మయూర్ సపోర్ట్‌కి కృతజ్ఞతలు. ప్రవీణ్ ఏ సినిమా చేసిన ఒక మంచి విజన్ తో చేస్తాడు. ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమాకి ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు.

థాంక్‌యూ మీట్ లో పరదా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

**హీరో నారా రోహిత్** మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



నారా రోహిత్

**సుందరకాండ భైరవం కంటే ముందే స్టార్ట్ అయిందా?**

నిజానికి కం బ్యాక్ సుందరకాండతోనే చేయాలి.

## చూస్తున్నంతసేపు ఆడియన్స్ నవ్వుతూ ఉంటారు

2022 లోనే ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాము. ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆడియన్స్ ఫేస్ లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వెన్ లో చాలా లైవ్లీగా మంచి ఫన్ తో ఉంటుంది.

**సీరియస్ పాత్రలు చేశారు..మళ్లీ నవ్వించే క్యారెక్టర్ చేస్తున్నారు ఎలా అనిపిస్తోంది?**

ఈ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. సుందరకాండ చాలా క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్మెంట్ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యేసినిమా.

**ఇది ఏజ్ గ్యాప్ లవ్ స్టోరీ నా?**

ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. **డైరెక్టర్ వెంకటేష్ గురించి ?** వెంకటేష్ ఏ కథ అనుకున్నాడో ఆ కథని అద్భుతంగా స్క్రీన్ మీద ట్రాన్స్లేట్ చేశాడు. తను చాలా సెన్సిబుల్ డైరెక్టర్.

**నరేష్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

ఆయన చాలా అనుభవంఉన్ననటుడు. ఏ పాత్రనైనా చాలా అద్భుతంగాచేయగలరు.

# 'బ్రహ్మాండ' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్...

**మొట్ట మొదటిసారిగా** ఒగ్గు కళాకారుల నేపథ్యం లో తెరకెక్కిన సినిమా ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆధ్యాత్మిక కథలకు కూడా మంచి ఆదరణ లభిస్తుంది. ఒకవైపు పెద్ద సినిమాలు ఎలా అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తున్నాయో, మరోవైపు చిన్న సినిమాలు చాలామంది హృదయాలను తాకుతున్నాయి. ఇక ప్రస్తుతం రాబోతున్న సినిమాలలో బ్రహ్మాండ సినిమా ఒకటి. ఈ సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సినిమాలో నటి ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.




నటి ఆమని మాట్లాడుతూ, బ్రహ్మాండ మూవీ తెలుగు ప్రేక్షకులకి ఓ కొత్త అనుభూతి అనుభూతిని ఇస్తుంది అని తెలిపారు. అలానే ఈ సినిమా గురించి మరిన్ని విషయాలను చెప్పారు నటి ఆమని. ఇంత మంచి సినిమా సినిమా డైరెక్ట్ చేసిన రాంబాబు మన మధ్య లేకపోవడం బాధకారం.

హీరో బన్నీ రాజు మాట్లాడుతూ, ఈ సినిమాలో నాది అద్భుతమైన పాత్ర. సినిమా నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఈ సినిమాను శుక్రవారం రిలీజ్ చేయబోతున్నాం. అందరూ చూసి ఆదరించండి. ముఖ్యంగా క్లైమాక్స్ ని మిస్ చేయకండి. అందమైన అనుభూతిని పొందుతారు. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ, స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించా చిత్రీకరించాం. మా డైరెక్టర్ ఇప్పుడు మా మధ్య లేకపోవడం బాధకరం. ముఖ్యంగా ఆమనిబలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు. నటీనటులు : ఆమని బలగం జయరాం కొమరక్క బన్నీ రాజు, కనీకావాధ్వ చత్రపతి శేఖర్ అమిత్, దిల్ రమేష్ ప్రసన్నకుమార్ దేవిశ్రీ కర్తానందం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు నిర్మాత : దాసరి సురేష్ సహ నిర్మాత: దాసరి మమత , కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం :రాంబాబు, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : కాసుల కార్తీక్ ఎడిటింగ్ : ఎమ్మార్ వర్మ ,సంగీతం : వరికుప్పల .

# 'మిరాయ్' ట్రైలర్ ఆగస్టు 28న విడుదల

సూపర్ హీరో తేజ సజ్జా, మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్' ట్రైలర్ ఆగస్టు 28న రిలీజ్ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్. సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు.



ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, బిటిఎస్ వీడియో వైబ్ ఉంది సాంగ్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ట్రైలర్ ఆగస్టు 28న లాంచ్ చేయనున్నారు. హీరో, విలన్ పవర్ ఫుల్ గా కనిపించిన ట్రైలర్ పోస్టర్ అదిరిపోయింది. తేజ సూపర్ యోధాగా ఎనర్జీతో మెరుస్తున్న మ్యాజికల్ స్టిక్ తో కనిపించగా, మనోజ్ ఫెరోషియస్ బ్లాక్ స్వోర్డ్‌గా, భారీ ఖడ్గాన్ని పట్టుకుని ఎదురు నిలబడ్డాడు. ఈ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళాయి. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీయా శరణ్, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు.

ట్రైలర్ పోస్టర్ ద్వారా మేకర్స్ సినిమాను సెప్టెంబర్ 12న ఎనిమిది భాషల్లో 2డి, 3డి ఫార్మాట్లలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు.

# బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్ 'కన్యా కుమారి'



ఇంత మంచి సినిమాకి ఖచ్చితంగా సపోర్ట్ చేయాలనిపించింది. ఆడియన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు: నిర్మాత బన్నీవాసు ప్రముఖ నటి మధుశాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ 'కనా కుమారి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. డైరెక్టర్ సృజన్ ఈ సినిమా చూడమని చాలా రోజులుగా అడిగారు.

తర్వాత మధు శాలిని ఈ సినిమా గురించి చెప్పారు. మధు శాలిని సినిమాలో సంపాదించి మళ్ళీ సినిమాల్లోనే ఇన్వెస్ట్ చేయడం అనేది చాలా గొప్ప విషయం. కచ్చితంగా ఇలాంటి ఒక మంచి టీం కి సపోర్ట్ చేయాలని అనిపించింది. ఈ సినిమా చూశాను. చాలా హానెస్ట్ సినిమా. మంచి స్క్రీన్ ప్లే తో లైటర్ వెయిన్ ట్రీట్మెంట్ తో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పంట పొలాలతో ఒక ప్రేమ కథని ముడి పెడుతూ చెప్పడం అనేది నాకు చాలా నచ్చింది. సినిమా స్క్రీన్ ప్లే చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. గీత్ సైని చాలా అద్భుతంగా నటించింది. తన క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. గీత్ సైని, శ్రీచరణ్ చాలా క్యూట్ గా కనిపించారు.

ఈ మధ్యకాలంలో నేను చూసిన బెస్ట్ పెయిర్ ఇది. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి థియేటర్లో రిలీజ్ చేస్తానని చెప్పడానికి మెయిన్ రీజన్ ఈ సినిమా నాకు చాలా నచ్చింది. చాలా హార్డ్ వర్క్ తో చేసిన సినిమా. సృజన్ ఈ సినిమా కోసం చాలా ఇన్వెస్ట్ చేశారు. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేస్తున్న మధుకి ధన్యవాదములు. చాలా ఈ సినిమా నాకు నచ్చింది. ఇంత మంచి సినిమాకి హెల్ప్ చేయాలని సపోర్ట్ చేయాలని ముందుకు వచ్చాను. గత నాలుగు రోజులుగా ఈ సినిమాకి ఈ సినిమాని చూసి నాకు చాలా మంది ఫిలిం మేకర్స్ చాలా బాగుందని చెప్తున్నారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ, ఈ సినిమా మొదలైనప్పుడే బన్నీ వాసు కి చూపిస్తే బాగుంటుందని అనుకున్నాను. కచ్చితంగా కథలోని కొత్తదనానికి ఆయన ప్రోత్సహిస్తారు అని నమ్మకం ఉండింది చాలాసార్లు ప్రయత్నించాను కానీ కుదరలేదు. లక్కీగా ఆ ప్రాసెస్ లో మధు వచ్చారు. మధు ద్వారా ఈ సినిమాని బన్నీ వాసుకి చూపించగలిగాము. ఆగస్టు 27న రిలీజ్ అవుతుంది అంటే కారణం బన్నీ వాస్ . ఆయన సపోర్ట్ వల్లే మేము రిలీజ్ చేయగలుగుతున్నాము. కంటెంట్ నమ్మి సినిమా తీశాము. బన్నీ వాసుకి ఈ సినిమా నచ్చడం ఆయన రిలీజ్ చేయడం మా మొదటి సక్సెస్ గా భావిస్తున్నాం. ఫ్రెష్ కంటెంట్ ఉంటుంది. ఆడియన్స్ అందరికి కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాం. మూవీ ప్రజెంటర్ మధుశాలిని మాట్లాడుతూ, ఈ సినిమా మీద నాకు చాలా నమ్మకం ఉంది. ఈ సినిమా చూసినప్పుడే నాకు కచ్చితంగా ఈ సినిమాని ప్రమోట్ చేయాలనిపించింది. డైరెక్టర్ ప్యాషన్ డెడికేషన్ ఆ జర్నీ అంత విన్న తర్వాత నేను ఈ మాత్రమైనా చేయకపోతే ఇండస్ట్రీలో ఉండి వృధా అనిపించింది. ఇంత మంచి సినిమాతో అసోసియేట్ కావడం, బన్నీ వాసు మాకు సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది.

# ఘనంగా 'మిస్టర్ రాము' మూవీ ఆడియో విడుదల



**బొంత రాము** హీరోగా నటిస్తున్న సినిమా "మిస్టర్ రాము". ఈ చిత్రంలో అజయ్ ఘోష్ విలన్ గా నటిస్తున్నారు. జబర్దస్త్ అప్పారావు మరో కీ రోల్ పోషించారు. ఈ చిత్రాన్ని రేణుక దేవి ఫిలింస్ బ్యానర్ పై బొంత రాము నిర్మించారు. అజయ్ కౌండిన్య దర్శకత్వం వహించారు. త్వరలో 'మిస్టర్ రాము' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనటుడు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ, మిస్టర్ రాము సినిమా ఆడియో ఫంక్షన్ కు వచ్చిన మీ అందరికీ థాంక్స్. ఆడియో రిలీజ్ ఈవెంట్ కి ఇంతమంది వచ్చారంటే మీరంతా సినిమాను తప్పకుండా సక్సెస్ చేస్తారని తెలుస్తోంది. డైరెక్టర్ అజయ్ కౌండిన్య నాకు బాగా పరిచయం. ఈ చిత్రంలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చారు. మిస్టర్ రాము చిత్రంలో అజయ్ ఘోష్ ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో నటించారు. ఈ సినిమాకు హృదయ్ ముగ్దల్ సూపర్ హిట్ మ్యూజిక్ అందించారు. చరణ్ కెమెరా పనితనం కూడా హైలైట్ అవుతుంది. మిస్టర్ రాము చిత్రాన్ని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రొడ్యూసర్, హీరో బొంత రాము మాట్లాడుతూ, నాకు హీరోగా నటించాలని కల ఉండేది. దర్శకుడు అజయ్ కౌండిన్య నాకు ఈ సబ్జెక్ట్ చెప్పినప్పుడు కథ నచ్చి తప్పకుండా చేద్దామని ముందుకు వచ్చాను. ఈ చిత్రంలో ఆటో డ్రైవర్ రోల్ లో నటించాను. మిస్టర్ రాము తో పాటు నేను, డైరెక్టర్ అజయ్ కౌండిన్య కాంబినేషన్ లో మరో 9 చిత్రాలు చేయబోతున్నాం. మొత్తం మా కాంబినేషన్ లో 10 సినిమాలు రాబోతున్నాయి. మిస్టర్ రాము సినిమా రిలీజైన వెంటనే మా కొత్త సినిమాను ప్రకటిస్తాం..దర్శకుడు అజయ్ కౌండిన్య మాట్లాడుతూ, మిస్టర్ రాము సినిమాను మెసేజ్, ఎంటర్ టైన్ మెంట్ అంశాలు కలిపి రూపొందించాం. మా ప్రొడ్యూసర్ రాము ఈ చిత్రంలో హీరోగానూ నటించారు. ఆటో డ్రైవర్ క్యారెక్టర్ లో ఆయన నటన ఆకట్టుకుంటుంది. పుష్ప సినిమా విలన్ అజయ్ ఘోష్ మా మీద అభిమానంతో ఈ చిత్రంలో విలన్‌గా నటించారు. అలాగే జబర్దస్త్ అప్పారావు అడిగిన వెంటనే నటించేందుకు ఒప్పుకున్నారు. ఆస్పత్రిలో చిన్నపిల్లల కిడ్నాప్స్ నేపథ్యంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. ఈ సినిమా రూపకల్పన సమయంలో హీరో, ప్రొడ్యూసర్ రాము దగ్గర నుంచి ఎంతో సపోర్ట్ లభించింది.

# ప్రెసిడెంట్ వీరశంకర్ మీదుగా ఘనంగా 1990'ఎస్ మూవీ ట్రైలర్



..డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ చేతుల మీదుగా ఘనంగా 1990'ఎస్ మూవీ ట్రైలర్, సాంగ్స్ లాంఛ్, సెప్టెంబర్‌లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా.. అరుణ్ రాయదుర్గం, రాణివరదా హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "1990'ఎస్". ఈ చిత్రాన్ని మనసు మల్లిగే బ్యానర్ పై చంద్రశేఖర్.బి.ఎస్. నిర్మిస్తున్నారు. నందకుమార్. సి.ఎం. దర్శకత్వం వహిస్తున్నారు. 11990'ఎస్ సినిమా త్వరలో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్, సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ ను డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సినీ జర్నలిస్ట్ వినాయకరావు మాట్లాడుతూ 1990'ఎస్ సినిమా ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నూతన దర్శకుడైనా మూవీని బాగా రూపొందించాడు. కన్నడ నుంచి తెలుగులోకి వస్తున్న ఈ చిత్రానికి మన తెలుగు ఆడియెన్స్ ఆదరణ తప్పకుండా దక్కాలని కోరుకుంటున్నా. 1990'ఎస్ చిత్ర యూనిట్ కు నా బెస్ట్ విశెస్ చెబుతున్నా. అన్నారు.

ఈ మూవీ టీమ్ అందరికీ ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు. డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ఈ రోజు నా బర్త్ డే అని తెలుసుకుని కేక్ కట్ చేయించి బర్త్ డే సెలబ్రేషన్స్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమా మాత్రం మాస్ గా చేస్తూ చివరలో పొయెటిక్ టచ్ ఇవ్వడం ట్రైలర్‌లో ఆకట్టుకుంది. 1990'ఎస్ టీమ్ డైరెక్టర్ నందు, హీరో వరుణ్, హీరోయిన్ రాణి వరదా, ప్రొడ్యూసర్ చంద్రశేఖర్, అందరికీ నా ఆల్ ది బెస్ట్ చెబుతున్నానని అన్నారు. పొడ్యూసర్ చంద్రశేఖర్ బి.ఎస్. మాట్లాడుతూ, సినిమా అంటే లెక్కలు వేసుకుని చేస్తారు. కానీ మేము 1990'ఎస్ చిత్రాన్ని లెక్కలు వేసుకుని చేయలేదు. ఒక ప్యాషన్ తో చేశాం. ప్యాషనేట్ టీమ్ ఈ సినిమాకు పనిచేసింది. నేను తెలుగువాడినే. కంటెంట్ ఉన్న మూవీస్ కు ఆదరణ దక్కుతున్న ట్రెండ్ చూస్తున్నాం. మేమూ 1990'ఎస్ చిత్రంలో అలాంటి మంచి కంటెంట్ తో వస్తున్నాం. మీ అందరి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నామని అన్నారు. డైరెక్టర్ నందకుమార్ సి.ఎం. మాట్లాడుతూ మా మూవీ ట్రైలర్, సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలు అందరికీ ధన్యవాదములు.

సినిమా బాగుంటే తప్పకుండా తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తారనే నమ్మకంతోనే 1990'ఎస్ చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. మీరు సపోర్ట్ చేస్తేనే కొత్త వాళ్లమైన మేము ఇండస్ట్రీలో నిలబడగలం. మా మూవీ ట్రైలర్, సాంగ్స్ మిమ్మల్ని ఆకట్టుకున్నాయని ఆశిస్తున్నామని అన్నారు. హీరో అరుణ్ రాయదుర్గం మాట్లాడుతూ, మా మూవీని సపోర్ట్ చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. 1990'ఎస్ సినిమా మిగతా వెర్షన్స్ కంటే తెలుగు బాగా వస్తుందని మా నమ్మకం. తెలుగులో మా మూవీ మిగతా అన్ని భాషల కంటే బాగా రీచ్ అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు. హీరోయిన్ రాణి వరదా మాట్లాడుతూ , 1990'ఎస్ సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. తెలుగు ఆడియెన్స్ మా టీమ్ ను సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం.


# యాక్షన్ సీక్వెన్స్ తీయబోతున్న హాలీవుడ్ కొరియోగ్రాఫర్ జె.జె. పెర్రీ..



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్' : ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అందుకే 'టాక్సిక్' టీం ఈ చిత్రంలోని యాక్షన్ సీక్వెన్స్ కోసం జాన్ విక్, ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, షిఫ్ట్ వంటి హాలీవుడ్ చిత్రాలకు వర్క్ చేసిన టాప్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌నుజె.జె. పెర్రీని రంగంలోకి దించారు. హాలీవుడ్ టీంతో ఇప్పటి వరకు 'టాక్సిక్' లో అబ్బుర పరిచే యాక్షన్ సీక్వెన్స్‌లను జె.జె. పెర్రీ చిత్రీకరించారు. ఇప్పుడు జె.జె. పెర్రీ ఇండియన్ స్టంట్ టీంని తీసుకుని ముంబైలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ షెడ్యూల్‌ని ప్లాన్ చేశారు. 45 రోజుల పాటు సాగే ఈ సుదీర్ఘమైన షెడ్యూల్‌లో కేవలం ఇండియన్ స్టంట్ టీం మాత్రమే పని చేయనుంది. ఇండియన్ స్టంట్ టీం టాలెంట్ చూసి అబ్బురపడిన జె.జె. పెర్రీ తన టీంను పక్కన పెట్టారట. ఇంత వరకు హాలీవుడ్ టీంతోనే జె.జె. పెర్రీ పని చేయగా.. ఇప్పుడు 'టాక్సిక్' కోసం ఇండియన్ స్టంట్ టీంను తీసుకున్నారు. ఈ మేరకు జె.జె. పెర్రీ మాట్లాడుతూ, ఈ ఇండియన్ స్టంట్ టీం వర్డల్ క్లాస్‌గా ఉంది. అందుకే నేను వారితో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాను. మేము ప్రస్తుతం ఒక కీలక సన్నివేశాన్ని చిత్రీకరించబోతోన్నాం. ఈ షెడ్యూల్ కోసం నేను చాలా ఉత్సాహంగా ఎదురుచూశాను. ఇది ఒక సవాల్‌లాంటిది. నాకు ఇలాంటి ఛాలెంజ్‌లు అంటే చాలా ఇష్టం. ఈ టీంతో కలిసి షెడ్యూల్‌ను పూర్తి చేయనున్నాను.

# 'మాస్ జాతర' చిత్రం వాయిదా

**కాస్త ఆలస్యమైనా** అసలుసిసలైన మాస్ పండుగను థియేటర్లలో తీసుకొస్తామని నిర్మాతలు హామీ



మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జాతర' చిత్రం ఆగస్టు 27వ తేదీన థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు, కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జాతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

27-08pg10fBV.qxd:27-08pg10fBV.qxd 1/1/02 7:58 AM Page 1






# టీ20 క్రికెట్ కెరీర్‌లో నో సెంచరీ

## పరుగుల్లో మాత్రం హీరోస్.. టాప్ 5లో ధోనీ, గంభీర్

**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ 2003 లో ప్రారంభమై తక్కువ సమయంలోనే ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం, ఈ లీగ్‌లు ప్రపంచవ్యాప్తంగా ఆడుతున్నారు. ఒక ఆటగాడు అనేక లీగ్‌లలో ఆడవచ్చు. అందుకే వారికి పరుగులు సాధించడానికి మరియు వికెట్లు తీయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ, టీ20 లో చాలా మంది గొప్ప ఆటగాళ్ళు తమ మొత్తం కెరీర్‌లో సెంచరీ మాత్రం సాధించలేకపోయారు. అలాంటి టాప్ 5 మంది గొప్ప ఆటగాళ్లలో భారత్ నుండి ఎంఎస్ ధోనీ, గౌతమ్ గంభీర్ ఉన్నారు. పాకిస్తాన్ స్టార్ ఆల్ రౌండర్ షోయబ్ మాలిక్ టీ20 క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లలో ఒకరిగా పరిగణించబడ్డాడు. అతను 557 మ్యాచ్‌ల్లో దాదాపు 36 సగటుతో 13571 పరుగులు చేశాడు. ఇందులో 83 అర్ధ సెంచరీలు ఉన్నాయి కానీ అతను ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. అతని అతిపెద్ద ఇన్నింగ్స్ 95 పరుగులు. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ విధ్వంసక బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. వన్డే మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును అతను కలిగి ఉన్నాడు. అయినప్పటికీ, మోర్గాన్ టీ20లో సెంచరీ చేయలేకపోయాడు. అతను 371 మ్యాచ్‌ల్లో 7780 పరుగులు చేశాడు. ఇక భారత జట్టు మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ మహేంద్ర సింగ్ ధోని కూడా టీ20లో సెంచరీ చేయలేకపోయాడు. 405 మ్యాచ్‌లు ఆడిన ధోని దాదాపు 38 సగటుతో 7628 పరుగులు చేశాడు. ధోని అతిపెద్ద ఇన్నింగ్స్ 84 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. శ్రీలంక దిగ్గజ బ్యాట్స్‌మన్ కుమార్ సంగక్కర కూడా టీ20 క్రికెట్‌లో సెంచరీ చేయలేకపోయాడు. 2004 మరియు 2020 మధ్య ఈ ఫార్మాట్‌లో అతను 267 మ్యాచ్‌లు ఆడాడు. 43 అర్ధ సెంచరీలతో 6937 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోరు 94 పరుగులు. చివరిగా ప్రస్తుత టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన కెరీర్‌లో ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. అతను తన టీ20 కెరీర్‌లో 251 మ్యాచ్‌లు ఆడి 6402 పరుగులు చేశాడు. అతను 53 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్‌లు చేశాడు కానీ ఒక్క మూడంకెల స్కోరు కూడా చేరుకోలేకపోయాడు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.